

కర్నాటక ప్రభుత్వం

సమాజ విజ్ఞానం
Social Science

భాగం – 2

తెలుగు మాధ్యమం

@KTBS NOT TO BE REPUBLISHED



ఏడవ తరగతి
Seventh Standard

కర్నాటక పాఠ్య పుస్తక సంఘం (రి.)
6వ క్రాస్, మల్లేశ్వరం, బెంగళూరు – 560 003.

విషయ సూచిక

Q3G2X4

అధ్యాయం సంఖ్య	అధ్యాయాలు	పుట సంఖ్య
	చరిత్ర	
15.	సాంఘిక మరియు మత సంస్కరణలు	1
16.	భారత మొదటి స్వాతంత్ర్య సంగ్రామం (సా.శ. 1857–58)	13
17.	స్వాతంత్రోద్యమం (సా.శ. 1885–1919)	21
18.	కర్నాటక ఏకీకరణ మరియు సరిహద్దు వివాదాలు	60
19.	కర్నాటక యొక్క సామాజిక ఉద్యమాలు	70
20.	కర్నాటక – ఆర్థిక మరియు సామాజిక పరివర్తనలు	81
21.	వివిధ రంగాలలో పురోగతి	88
	పౌరనీతి శాస్త్రం	
22.	న్యాయ వ్యవస్థ	98
23.	రక్షణా దళాలు	104
24.	భారతదేశం మరియు పొరుగు దేశాలు	113
25.	ప్రపంచ సంస్థ	124
	భూగోళ శాస్త్రం	
26.	ఆస్ట్రేలియా	133
27.	అంటార్కిటికా	150

© KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం–15	సాంఘిక మరియు మత సంస్కరణలు	L9I1Q5

పాఠం పరిచయం:

పాశ్చాత్య విద్యా పద్ధతి అమలు కొత్త మేల్కొలుపులను తెచ్చింది. భారతీయులు తమ సమాజంలో మార్పులు తేవడానికి చాలా మార్గాలను వెతకడం మొదలుపెట్టారు. 19వ శతాబ్దంలో భారతీయ సాంఘిక సంస్కరణలు తేవడానికి ఎన్నో సంస్థలు, సంఘాలను రూపొందించిన అనేక సామాజిక, ధార్మిక నాయకుల కార్యాల గురించి ఈ పాఠంలో తెలుసుకుందాం.

సామర్థ్యాలు:

1] 19వ శతాబ్దంలో భారతీయ సమాజం యొక్కనికి, జాగృతికి కారణమైన అంశాలు మరియు ఆలోచనాకారుల ప్రయత్నాల గురించి తెలుసుకోవడం.


2] సంఘ సంస్కరణలో సహకరించిన సంఘ సంస్కర్తలను, వారి సేవలను స్మరించుకోవడం.

3] సాంఘిక సంస్కరణోద్యమం యొక్క ప్రభావాలను అర్థం చేసుకోవడం.

© KSEBS NOT TO BE REPUBLISHED

ఆధునిక పాశ్చాత్య తత్త్వశాస్త్రం పరిచయం ఫలితంగా భారతదేశంలో కొన్ని కొత్త మార్పులు వచ్చాయి. పాశ్చాత్య సంస్కృతి, దుస్తులు, ప్రవర్తన, సమాజం, మతపరమైన ఆలోచనలు,నమ్మకాలు మరియు బ్రిటిష్ సామాజిక ఆదర్శాలు భారతీయులపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. భారతీయు ముఖ్యంగా పాశ్చాత్య శాస్త్రీయ ఆలోచన, మానవతావాదులు మరియు హేతువాదం ద్వారా ప్రభావితమయ్యారు. ఇవన్నీ బ్రిటిష్ వలస రాజ్యాల సమయంలో భారతీయ పునరుజ్జీవనానికి కారణమయ్యాయి. పునరుజ్జీవనం అంటే సమానత్వ ఆదర్శాల అవగాహన. ఈ కాలాన్ని 'సామాజిక సంస్కరణ' లేదా 'సాంఘిక సంస్కరణ' అని కూడా అంటారు. ఈ ఉద్యమం దళితులు మరియు మహిళల సాధికారతకు అధిక ప్రాధాన్యత నిచ్చాయి. అది భారతీయుల విముక్తికి ఆంగ్ల విద్య ఒక్కటే మార్గమని బ్రిటిష్ వారు భారతీయులపై వలస సిద్ధాంతాన్ని మోపుతూ వెళ్ళారనే చర్చలున్నాయి.

బ్రహ్మ సమాజం (సా.శ. 1828)



రాజా రామ మోహన్ రాయ్

ఆధునిక కాలంలో భారతీయులకు సామాజిక అవగాహన కల్పించిన వారిలో రాజా రామ మోహన్ రాయ్ అగ్రగామి. ఆయనను రవీంద్రనాథ్ ఠాగూర్ సరిగ్గా 'భారత పునరుజ్జీవనోద్యమ పితామహుడు. అని పిలిచారు.

క్షీణించిన భారతీయ సమాజాన్ని పునరుద్ధరించాలనే ఉద్దేశ్యంతో రాజారామ మోహన రాయ్, సా.శ. 1814లో 'ఆత్మీయ సభ' అనే సంస్థను స్థాపించారు. అది సా.శ. అది సా.శ. 1819నాటికి నశించింది. తరువాత సా.శ. 1828లో ''బ్రహ్మసభా''ను స్థాపించారు. ఈ సంస్థకుమరుసటి సంవత్సరం 'బ్రహ్మసమాజంగా నామకరణం చెందింది రాజారామ మోహన్ రావ్ తూర్పు మరియు పశ్చిమాల చింతనల సమన్వయపు ప్రతినిధి అయ్యింది. సతీ సహగమనం, కుల వ్యవస్థ, విగ్రహారాధన, బహు భారత్వం, బాల్య వివాహాలు మరియు అన్ని రకాల మూఢ నమ్మకాలను తీవ్రంగా వ్యతిరేకించాడు. రాజా రామ మోహన రాయ్ మరియు అతని అనుచరులు బ్రిటిష్ ప్రభుత్వానికి, శాసనం ద్వారా సతీ సహగమనాన్ని నిర్మూలించాలని విజ్ఞప్తి చేశారు కావున గవర్నర్ జనరల్ విలియం బెంటింక్ సతీసహగమన ఆచారం చట్ట విరుద్ధమని ప్రకటించారు. సా.శ. 1829 పాశ్చాత్య విద్య ద్వారా అన్ని అమానవీయ పద్ధతులను నిర్మూలించవచ్చని రాజారామ మోహన రాయ్ దృఢంగా విశ్వసించారు. అతను వితంతు వివాహాన్ని, ఏకదేవతారాధనను సమర్థించాడు. అతను 'సంవాద కౌముది' అనే వార్తా పత్రికను ప్రారంభించడం ద్వారా తన సంఘ సంస్కరోద్యమాన్ని ప్రారంభించాడు.

రాజారామ మోహన రాయ్ హేతువాదం ద్వారా హిందూ మతాన్ని పవిత్రం చేయడానికి ప్రయత్నించారు. తన వైఖరిని సమర్థించుకోవడానికి, అతను సంస్కృతం నుండి ఐదు ఉపనిషత్తులను బెంగాలీ భాషలోనికి అనువదించాడు.

ఆంగ్ల విద్యను సమర్థించిన తొలి ఆలోచనాపరులలో రామమోహన రాయ్ ఒకరు తన స్వంత నిధులలో ఆంగ్ల పాఠశాలను నడిపాడు. వేద కళాశాలను కూడా స్థాపించాడు. జర్నలిజం రంగంలోనూ అగ్రగామిగా నిలిచారు. అనేక పత్రికలన ు ప్రచురించాడు. మొత్తానికి, అతను తన జీవితమంతా సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడటానికి అంకితం చేశాడు. అతని, తరువాత, దేవేంద్రనాథ్ ఠాగూర్ మరియు కేశవ్ చంద్రసేన్ కొనసాగించారు.

NOT TO BE PUBLISHED @KSRS

తెలుసుకుందాం

- సా.శ. 1829లో మొఘల్ చక్రవర్తి రామ మోహన రాయ్‌కి 'రాజా' అనే బిరుదునిచ్చాడు.


ప్రార్థనా సమాజం (సా.శ. 1867)



మహదేవ గోవింద రానాడె

ఆత్మరామ్ పాండురంగ ప్రార్థన సమాజాన్ని ప్రారంభించాడు బ్రహ్మ సమాజం తర్వాత బలంగా భివృద్ధి చెందిన ఉద్యమం ఇది. ఇది బొంబాయిలో స్థాపించబడిన అత్యంత ప్రముఖమైన సంఘ సంస్కరణవాద సంస్థ. బాలే వాగ్లే, ఎన్.జి. చందావర్కర్, ఎం.జి. రానడె మరియు ఇతరులు దాని ప్రధాన నాయకులు. సామాజిక సంస్కరణ వారి ప్రాథమిక ఆందోళన. వితంతు వివాహాలు, కులాంతర వివాహం, మహిళల అభ్యున్నతి, అణగారిన వర్గాల అభివృద్ధిపై దృష్టి సారించారు. వారు అనాథలు మరియు దరిద్రుల కోసం ఆశ్రమాలను కూడా ప్రారంభించారు. వితంతువుల సంక్షేమం కోసం విద్యా సంస్థలను ప్రారంభించారు.

సత్య శోధక సమాజం (సా.శ. 1873)



మహాత్మా జ్యోతిబా ఫూలే

మహాత్మా జ్యోతిబా ఫూలే(సా.శ. 1827–1890) బ్రాహ్మణేతర ఉద్యమం ప్రారంభించారు. మహారాష్ట్రలోని అట్టడుగు వర్గాలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఆయన సత్యశోధక సమాజాన్ని స్థాపించారు. అతను అంటరానివారు, అనాథలు మరియు వితంతువుల కోసం పాఠశాలను ప్రారంభించాడు. అతను బ్రాహ్మణ పూజారి వర్గాన్ని ఖండించాడు మరియు తన 'గులామగిరి' (బానిసత్వం) పుస్తకంలో తన తత్వాన్ని వివరించాడు. తన భార్య సావిత్రీభాయి ఫూలేతో కలిసి పూణేలో బాలికల కోసం పాఠశాలను ప్రారంభించాడు. సా.శ. 1863లో, బాల వితంతువుల కోసం పునరావాస కేంద్రాలను ప్రారంభించడం

© KTBS NOT TO BE REPUBLISHED

ద్వారా స్త్రీ శిశుహత్యల సంఘటనలను అంతం చేయడానికి ప్రయత్నించాడు. వితంతు వివాహాలను ప్రోత్సాహించాడు. బి.ఆర్. అంబేడ్కర్, మహాత్మా జ్యోతీభా ఫూలేను తన ఆధ్యాత్మిక గురువుగా భావించారు.

యువ బెంగాలీ ఉద్యమం: రాజారామ మోహన రాయ్ యొక్క సంస్కరణవాద ఆందోళనలు బెంగాల్‌లోని చాలా మంది యువ మేధావులను ప్రేరేపించాయి. ఇది 'యువ బెంగాలి ఉద్యమానికి మార్గం సుగమం చేసింది. ఆంగ్లో ఇండియన్ యువకుడు, హెన్రీ వివియన్ డిరోజియో ఈ ఉద్యమానికి నాయకుడు. యువత స్వతంత్రంగా విజ్ఞతతో ఆలోచించాలని వారు కోరారు, అయితే అతని పిలుపుకు భారతీయులు సరైన రీతిలో స్పందించలేదు.

ఆర్య సమాజం (సా.శ. 1875)

స్వామి దయానంద సరస్వతి (సా.శ. 1824–1883). ఆర్య సమాజాన్ని స్థాపించారు. అతని మొదటి పేరు మూల శంకర్. భారత దేశంలో వేదకాలంలో ఉన్న ఆదర్శ సమాజం ప్రస్తుత కాలంలో కూడా పునరుద్ధరణ జరగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంలో అతను 'వేదాలకు తిరిగి వెళ్ళు' అని పిలుపునిచ్చాడు. ఆయన విగ్రహారాధన, అంటరానితనం, బాల్యవివాహాలు మరియు కులవ్యవస్థను ఖండించారు. కులాంతర వివాహాలను,వితంతు వివాహాలను ప్రోత్సాహించాడు. అతను ఏకదేవతారాధనను ప్రతిపాదించాడు.




స్వామి దయానంద సరస్వతి

దయానంద సరస్వతి తన ప్రసిద్ధ రచన 'సత్యార్థ ప్రకాశ'లో తన ఆలోచనలను వ్యక్తంచేశారు. ఆర్య సమాజం భారతదేశంలో విద్యాభివృద్ధికి కృషి చేయడమే కాకుండా జాతీయ స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపునిచ్చింది. ఆర్య సమాజ నాయకుడైన లాలా హంసరాజ్ లాహోర్‌లో 'దయానంద ఆంగ్లో-వేద పాఠశాలను' స్థాపించారు (D.A.V-886). తిలక్, లాలా లజపతిరాయ్, మరియు ఇతర జాతీయ నాయకులు ఆర్య సమాజం యొక్క తత్వశాస్త్రం మరియు బోధనలచే తీవ్రంగా ప్రభావితమయ్యారు. దయానంద సరస్వతి శిష్యుడు, శ్రద్ధానందుడు ఇతరమతాలలోకి మారిన వారందరినీ తిరిగి, హిందూ మతంలోనికి తీసుకురావడానికి 'శుద్ధి ఉద్యమం' ప్రారంభించారు.

NOT TO BE REPUBLISHED @KSRPS

స్వామి దయానంద సరస్వతి బ్రాహ్మణులు వారి పుట్టుక ఆధారంగా మాత్రమే అధికారాన్ని పొందడాన్ని వ్యతిరేకించారు. మహిళలతో సహా ప్రతి ఒక్కరికీ వేదాలను అధ్యయనం చేసే హక్కు ఉందని ఆయన ప్రకటించారు. ఆవులను పూజించడాన్ని ఆయన సమర్థించారు. మొత్తానికి, ఆర్య సమాజం అనేది స్వరాజ్యం మరియు స్వదేశీ భావలను ప్రేరేపించిన ఉద్యమం.



సామాజిక మత సంస్కరణోద్యమాల కేంద్రాలు


రామకృష్ణ మిషన్ (సా.శ. 1897)

''లేవండి! మేల్కొనండి! మీ లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగకండి'' ఇది స్వామి వివేకానందుడు భారతీయ యువతకు ఇచ్చిన పిలుపు. అతని మొదటి పేరు నరేంద్రనాథ్‌దత్తా. అతను సా.శ. 1863, జనవరి 12న కోల్కత్తాలో జన్మించాడు. అతను రామకృష్ణపరమహంస శిష్యుడు. తరువాత సన్యాసి అయ్యాడు. రామకృష్ణ పరమహంసమరణానంతరం ఆయన శిష్యులందరినీ ఒక చోట చేర్చి వారికి మార్గదర్శనం వహించే బాధ్యత నరేంద్రనాథ్ భుజస్కంధాలపై పడింది. సా.శ. 1892లో, ఖేత్రి రాజు సూచన మేరకు నరేంద్రనాథ్ దత్త తన పేరును. 'స్వామి వివేకానంద'గా మార్చుకున్నాడు. అతను హిందూ మతానికి ప్రాతినిధ్యం వహించడం ద్వారా చికాగోలో జరిగిన మొదటి ప్రపంచ మతాల సదస్సు(సా.శ. 1893)లో పాల్గొన్నాడు. వేదాంతాన్ని గురించి ఆయన అక్కడ చేసిన ప్రసంగం ఆయనను తక్షణమే ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందేలా చేసింది. అతన పాశ్చాత్య సంస్కృతి యొక్క కొన్ని సాధనలు మహిళా సమానత్వ ఆశయాలు వారిని అవంతప్తిపి నిచ్చాయి. స్త్రీలకు ఇచ్చిన సమానత్వం పట్ల ఆకర్షితుడుయ్యాడు. ఆ సమయంలో భారతీయ సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ఆయన అసంతృప్తి పడ్డారు.

@KTRS NOT TO BE REPUBLISHED



రామకృష్ణ పరమహంస



స్వామి వివేకానందుడు

వివేకానందుడు కాలినడకన భారతదేశమంతా పర్యటించారు మరియు దేశంలోని ప్రజల కష్టాలను చూసి చలించారు. లోకంలో ఆకలి చావులు, పేదరికం, అజ్ఞానం ఉన్నంత కాలం తాను మళ్ళీ మళ్ళీ పుట్టి ఆ సమస్యలన్నింటినీ పారద్రోలేందుకు కృషి చేస్తానని చెప్పేవారు.

పండిట్ ఈశ్వరచంద్ర విద్యా సాగర్ బ్రాహ్మణేతర విద్యార్థుల కోసం సంస్కృత కళాశాలను ప్రారంభించారు. సా.శ. 1856లో మొదటి సారిగా అతని నాయకత్వంలో కోల్కత్తాలో ఉన్నత కుటుంబంలో వితంతు వివాహం జరిగింది.

వివేకానందుడు తన మానవతా సేవ మరియు సామాజిక సేవను కొనసాగించడానికి రామకృష్ణ మిషన్ను స్థాపించారు. స్త్రీల పట్ల ఆయనకు చాలా గౌరవం మరియు శ్రద్ధ ఉండేది. ''మహిళల ఉద్ధరణే దేశ ఉద్ధరణ'' అని ఆయన ఉద్ఘాటించారు. ప్రతి ఒక్కరూ పేదలను ఆదుకోవాలని ఆయన కోరారు. మొత్తానికి, అతను భారతదేశం యొక్క గొప్పతనం గురించి కలలు కన్నాడు.

బాల గంగాధర తిలక్, స్వామి వివేకానందుడిని ''జాతీయ సమగ్రతకు నిజమైన తండ్రి''గా అభివర్ణించారు. స్వామి వివేకానందుడి రచనల్లో సుభాష్ చంద్రబోస్తో సహా అనేకమంది జాతీయ నాయకులు ప్రభావితులయ్యారు.

ప్రపంచ మతాల సమ్మేళనానికి వెళ్ళే ముందు స్వామి వివేకానందుడు మైసూర్ సంస్థానాన్ని సందర్శించారు వివేకానందుడిని తన రాజభవనానికి ఆహ్వానించిన చామరాజ ఒడెయర్ 10 వ సమ్మేలనానికి హాజరు కావడానికి ఆర్థిక సహాయం అందించారు. వివేకానందుని సలహా మేరకు రాజు దళితుల కోసం మూడు ప్రత్యేక పాఠశాలలను ప్రారంభించాడు.

కార్యాచరణం: చికాగోలో జరిగిన ప్రపంచ సమ్మేళనంలో వివేకానందదుడు చేసిన ప్రసంగం గురించి వివరాలు సేకరించండి.

థియోసాఫికల్ సొసైటి (సా.శ. 1875)

థియోసాఫికల్ సొసైటిని (బ్రహ్మ విద్యా సమాజం) న్యూయార్క్లో రష్యన్ మహిళ మేడమ్ హెచ్ పి బ్లావట్స్కి మరియు అమెరికన్ కర్నల్ హెచ్ ఎస్ ఆల్కాట్ స్థాపించారు. వారు భారత దేశానికి వచ్చి చెన్నై సమీపంలోని అడయార్లో థియాసాఫికల్ సొసైటి కేంద్ర కార్యాలయాన్ని స్థాపించారు. తరువాత డాక్టర్ అనిబెసెంట్ దీనికి అధ్యక్షులయ్యారు. ఆమె భారతీయ సంస్కృతికి ప్రభావితమై భగవద్గీతను ఆంగ్లంలోనికి అనువదించింది. ఆమె ''న్యూ ఇండియా''మరియు ''కామన్ వెల్త్'' అను వార్తా పత్రికలను ప్రచురించింది. ఆమె థియోసాఫికల్ ఉద్యమంలో శక్తివంతమైన శక్తిగా మారింది.


© KSEEB NOT TO BE REPUBLISHED

థియోసాఫికల్ సొసైటి లక్ష్యాలు:

1. భేదభావాలు వదిలిపెట్టి ప్రపంచ సౌభ్రాతృత్వాన్ని నెలకొల్పడం.
2. తులనాత్మక మతం, తత్త్వశాస్త్రం, మరియు విజ్ఞాన అధ్యయనాన్ని ప్రోత్సహించడం.
3. ప్రకృతి యొక్కవివరించలేని నియమాలు మరియు మనిషిలో దాని ఉన్న శక్తులను పరిశోధించడం.

అనిబె సెంట్ బనారస్‌లో సెంట్రల్ హిందూ కాలేజిని స్థాపించారు. ఈ సంస్థ తరువాత ''బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంగా (B.H.U.) పేరు పొందింది. అనిబెసెంట్ ''హోం రూల్'' ఉద్యమాన్ని కూడా ప్రారంభించింది. ఆమె భారతీయ జాతీయకు కాంగ్రెస్ మొదటి మహిళా అధ్యక్షురాలు అయ్యారు (సా.శ. 1917).

అలీఘర్ ఉద్యమం మరియు సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్:



సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్


మెజారిటీశ ముస్లింలు పాశ్చాత్య విద్యను అవమానంగా భావించారు. మరియు అది తమ మత ప్రయోజనాల భాషాలకు విరుద్ధమని విశ్వసించారు. ప్రారంభంలో సా.శ. 1863లో నవాబ్ అబ్దుల్ లథీఫ్ ''మహమ్మదీయ సాహిత్య సంఘం''ని స్థాపించారు. అతను ఈ సంస్థ ద్వారాఆంగ్ల విద్యను వ్యాప్తి చేయడానికి ప్రయత్నించాడు. దీనికి తోడు హిందువులు, ముస్లింల మధ్య సామరస్యాన్ని పెంపొందించేందుకు ప్రయత్నించారు. నవాబ్ లథీఫ్ చేసిన ఈ ప్రయత్నాలకు ఉద్యమ స్వభావాన్ని అందించినవ్యక్తి సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్. సా.శ. 1817లో ఢిల్లీలో జన్మించిన ఆయన బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీలో న్యాయ అధికారిగా నియమితులయ్యారు. ఆంగ్ల విద్య లేకపోవడం వల్ల తన జాతివారు ఆర్థిక మరియు సామాజిక అవకాశాలను కోల్పోయిందని అతను భాషించాడు. అందువల్ల అతను పాశ్చాత్య విద్య ద్వారా తన సమాజం ప్రభుత్వంలో తగిన ప్రాతినిధ్యం పొందాలని కోరుకున్నాడు.

NOT TO BE REPUBLISHED @KSEBS

సామాజిక సంస్కర్తగా, సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ పరదా వ్యవస్థను, బహు భార్యత్వాన్ని మరియు తలాక్ విధానాన్ని వ్యతిరేకించారు. అతను ఆంగ్ల శాస్త్రీయ మరియు సాహిత్య రచనలను ఉర్దూలోకి అనువదించడానికి ''అనువాద సంఘం'' ప్రారంభించాడు. తరువాత సంఘం ''సైంటిఫిక్ సొసైటి''గా పేరు మార్చబడింది. ముస్లింలలో శాస్త్రీయ ఆలోచనను వ్యాప్తి చేయడానికి ''సర్ సయ్యద్'' అలిఘర్ ఇన్‌స్టిట్యూట్ గెజెట్'' పత్రికను ప్రారంభించారు. ఈ పత్రిక ఆంగ్లం మరియు ఉర్దూ రెండింటిలోనూ ప్రచురించబడింది.

సా.శ. 1875లో సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ ''మహమ్మదీయ ఆంగ్లో – ఓరియంటల్ కళాశాల''ని స్థాపించారు. ఈ సంస్థ సా.శ. 1920లో అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెందింది.

శ్రీ నారాయణ గురు:



శ్రీ నారాయణ గురు

శ్రీ నారాయణ గురు సాధువుగా సంఘ సంస్కర్తగా సుప్రసిద్ధుడు. అతను సా.శ. 1854 లో తిరువాంకూర్‌లోని 'ఇళవ' జాతిలో జన్మించాడు. సా.శ. 1903లో శ్రీ నారాయణ ''ధర్మ పరిపాలన యోగం'' అనే సంస్థను స్థాపించారు. ఆ సంస్థ ద్వారా అతను కేరళలోని ఇళవ సమాజం యొక్క సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పురోగతిని సాధించడానికి కృషి చేశాడు. అతను కుల వ్యవస్థ, మరియు జంతుబలిని వ్యతిరేకించాడు. అతను సంస్కృత పాఠశాలలను ప్రారంభించాడు మరియు ప్రతి ఒక్కరికి ఉపాధికుల, మతాలకు అతీతంగా ప్రవేశం కల్పించాండు. అతనుదాదాపు 30 దేవాలయాంలను సందర్శించాడు. అంటరాని వారితో సహా కేరళలోని ప్రజలందరూ ఈ దేవాలయాలలోకి ప్రవేశించడానికి అనుమతించబడ్డారు. అతను అన్నిమతాల పవిత్ర గ్రంథాలను ఉంచే లైబ్రరీగా ఒక 'ఉత్తమ గ్రంథాలయం' ప్రతి దేవాలయంలో కావాలని కోరుకున్నాడు. ''ఒకే దేవుడు, ఒకే మతం, ఒకే కులం' (One God, One Religion and One Caste) అనే ఈ ప్రకటనలో శ్రీనారాయణ గురు దృక్పథం స్పష్టంగా గోచరిస్తుంది. కర్నాటక కూడా ఆయన ప్రభావంలోనికి వచ్చింది. శ్రీ నారాయణ గురు సా.శ. 1928లో మరణించారు.

కార్యాచరణం: శ్రీ నారాయణ గురు, శ్రీ పెరియార్ గార్ల గురించి మరింత వివరాలు సేకరించండి.

NOT TO BE REPUBLISHED

మహిళా సంఘ సంస్కర్తలు

మేడం హెచ్.పి. బ్లావట్స్కి, అనిబెసెంట్, సావిత్రిబాయి ఫులె, తారాబాయి షిండే, పండిట్ రమాబాయి మొదలగువారు భారతదేశ ప్రముఖ సంఘసంస్కర్తలు.

సావిత్రిబాయి ఫులె:


సావిత్రిబాయి ఫులె

సావిత్రిబాయి ఫులె ప్రసిద్ధ భారతీయ సంఘసంస్కర్త, విద్యాసంస్కర్త మరియు కవయిత్రి. తమ భర్త జ్యోతిబా ఫులెతో కలసి పూణెలో బాలికల పాఠశాలను ప్రారంభించడమేకాక తానే ఉపాధ్యాయురాలిగా పనిచేశారు. బాల వితంతువుల కోసం పునర్వసతి కేంద్రాలు ప్రారంభించడం ద్వారా శిశుహత్య ప్రకరణలను అంతమొందించడానికి ప్రయత్నించారు కులపద్ధతి మరియు లింగ అసమానతలకు వ్యతిరేకంగా పోరాడారు. దాని కొరకు ఆమె సమాజపు వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వచ్చింది.

తమ భర్త జ్యోతిభా ఫులెగారి సామాజిక పోరాటాలలో భుజాలకు భుజాన్ని తట్టి పనిచేసింది. అతని మరణానంతం 'సత్యశోధక సమాజాన్ని' కొనసాగించారు. ప్లేగ్ మహ్మామారి రోగానికి లోనైనవారికి తమ కుమారునితో కలిసి సేవ చేసేటప్పుడే ప్లేగ్ రోగానికిలోనైనారు. వీరి పోరాటాలన్నింటికీ ఆమె స్నేహితురాలైన ఫాతిమాషేక్ జతలో ఉన్నారు.

తారాబాయి షిండే:



తారాబాయి షిండే

తారాబాయి షిండే మహరాష్ట్రకు చెందిన మొదటి మహిళా పోరాటకారిణి. జ్యోరిబాఫులెగారి సత్యశోధక సమాజం యొక్క క్రియాశీలక సభ్యురాలై సామాజిక ఉద్యమాలలో తనకు తానుగా పాల్గొనింది. బాలవితంతువులు రక్షణ మరియు వితంతు పునర్వి వివాహాలకు మద్దతు ఇచ్చింది. తమ గ్రంథం 'స్త్రీ-పురుషుల పోలిక' (తులనం)లో మహిళల శోషణను తీవ్రంగా ఉద్యమించింది.

@KTBS NOT TO BE REPUBLISHED

పండిట్ రమాబాయి:

పండిట్ రమాబాయిగారు భారతదేశ ప్రసిద్ధ క్రైస్తవ సమాజ సంస్కర్త. అనంతశాస్త్రి డోంగ్రె మరియు లక్ష్మీబాయి దంపతుల కుమార్తెగా పశ్చిమ కనుమలలోని గంగామూల అనే చోట జన్మించింది. అప్పటి సామాజిక పరిస్థితికి వ్యతిరేకంగా విద్య పొందారు. ఇంగ్లాండ్‌లో చదివేటప్పుడు క్రైస్తవ మతంలోనికి మారారు. భారతీయ మహిళా ఉన్నతికొరకు తన జీవితాన్నే అడ్డుపెట్టి సా.శ. 1889లో 'ముక్తిమిషన్' సంస్థను స్థాపించారు. ఈ సంస్థ వితంతువులు, అనాథలు మరియు త్రాగుబోతులకు జీవనోపాధి కల్పిస్తూ ఇప్పటికీ పనిచేస్తున్నది.



పండిట్ రమాబాయి

అభ్యాసాలు

I. కింది ఖాళీలను సరైన పదంతో పూరించండి.

1. సంవాద కౌముది పత్రికను స్థాపించినవారు _____
2. బానిసత్వం అను గ్రాంథాన్ని రాసినవారు _____
3. లాహోర్‌లో, దయానంద ఆంగ్లోవేదిక్' పాఠశాలను స్థాపించిన వారు _____ .
4. మహిళల ఉన్నతి కొరకు 'ముక్తిమిషన్ సంస్థను' స్థాపించినవారు _____.

II. క్రింది ప్రశ్నలను ఒక వాక్యంలో సమాధానాలు రాయండి.

5. భారత పునరుజ్జీవన పితామహుడు. అని ఎవరికి పేరు?
6. మహాదేవ గోవింద రానడే ఎవరు?
7. సత్యశోధక సమాజాన్ని ఎవరు స్థాపించారు?
8. 'లేవండి! మేల్కొనండి! మీ లక్ష్యం చేరేవరకు ఆగకండి' అని చెప్పింది ఎవరు?
9. డా. అనిబెసెంట్ ఎవరు?
10. అలిఘర్ ఉద్యమం నాయకుడు ఎవరు?
11. శ్రీనారాయణ గురు స్థాపించిన సంస్థ ఏది?
12. స్త్రీ పురుషుల పోలిక (తులనా) గ్రంథకర్త ఎవరు?
13. భారతదేశ ప్రసిద్ధ క్రైస్తవ సమాజ సంస్కర్త ఎవరు?

© KTES NOT TO BE REPUBLISHED

III. క్రింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి సమాధానాలు రాయండి.

14. రాజారామ మోహన్ రాయ్ గారి సామాజిక మరియు ధార్మిక సంస్కరణా పద్ధతులను తెల్పండి.
15. సంఘ సంస్కరణలలో జ్యోతిబా ఫులెగారి పాత్ర ఏమిటి?
16. థియోసాఫికల్ సొసైటి యొక్క ఉద్దేశాలు ఏమిటి?
17. ముస్లిం మతాన్ని సంస్కరించడంలో సయ్యద్ అహమ్మద్‌గారి పాత్ర ఏమిటి?
18. వెనుకబడిన వర్గాల వారిని సంస్కరించడంలో శ్రీనారాయణగురు చేపట్టిన చర్యలు ఏమిటి?
19. మహిళా సంస్కరణలలో పండిట్‌రమాబాయి గారి పాత్ర ఏమిటి?

IV. కింది 'ఎ' పట్టికకు సంబంధించిన 'బి' పట్టికలోని విషయాలను జతపరచి రాయండి.

'ఎ'	'బి'
1. స్వామి వివేకానందుడు	(అ) అలిఘర్ ఉద్యమం
2. స్వామి దయానంద సరస్వతి	(ఆ) సత్యశోధక సమాజం
3. సర్ సయ్యద్ ఆహ్మద్ ఖాన్	(ఇ) థియోసాఫికల్ సొసైటి
4. జ్యోతిబా ఫులె	(ఈ) రామకృష్ణ మిషన్
5. అని బెసెంట్	(ఉ) ఆర్య సమాజం

V. చర్చించండి.

''మహిళా అభ్యున్నతి దేశ అభ్యున్నతి'' స్వామి వివేకానందుని ఈ నినాదం ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో సరిపోతుందా?'' – చర్చించండి.

@KTPS NOT TO BE PUBLISHED



కార్యాచరణం:

- ఎం.జి. రానడె, జ్యోతిబాఫులె, రాజా రామమోహన్‌రాయ్, స్వామి వివేకానందుడు, సర్ సయ్యద్ అహమ్మద్‌ఖాన్ మరియు శ్రీనారాయణగురు గార్ల జీవిత చరిత్రలు చదవండి.

అధ్యాయం-16	భారత మొదటి స్వాతంత్ర్య సంగ్రామం (సా.శ. 1857-58)

P8N8W4

పాఠం పరిచయం:

ఆధునిక భారతదేశ చరిత్రలో సా.శ. 1857 ఒక మైలురాయి. ఈ చరిత్రాత్మక సంఘటనను కొంతమంద సిపాయిల తిరుగుబాటుగా మాత్రమే పరిగణించగా, దేశభక్తిగల భారతీయులు, ఇది భారతదేశ మొదటి స్వాతంత్ర్య సంగ్రామం అని ప్రకటించారు. ఇది ప్రాథమికంగా బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటం వలస పాలకునుదేశం నుండి తిరిమి కొట్టాలని సైనికులు మరియు పౌరులు కోరుకున్నారు. ప్రస్తుత పాఠంలో, ఈ సంఘటన యొక్క కారణాలు, స్వభావం మరియు ప్రభావాలు వివరించ బడ్డాయి.

సామర్థ్యాలు:

1] భారత దేశ మొదటి స్వాతంత్ర్య సంగ్రామానికి కారణమైన అంశాలను విద్యార్థులు అవగాహనను పొందుతారు.

2] స్వాతంత్ర్య సమర యోధుల పోరాట విశేషాలను ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకుంటారు.

3] విద్యార్థులు మొదటి స్వాతంత్ర్య సంగ్రామం యొక్క ప్రభావాలను అవగాహన చేసుకుంటారు.

NOT TO BE REPUBLISHED @KTBS

సా.శ. 1857 తిరుగుబాటు యొక్క స్వభావం:

బ్రిటిష్ చరిత్రకారులు సా.శ. 1857 నాటి భారత పోరాటాన్ని సిపాయిల తిరుగుబాటుగా మాత్రమే పరిగణించారు. అయినప్పటికే, భారతీయ పండితులు ఇది ప్రజల యొక్క తిరుగుబాటు అని ప్రకటించారు దీనిని ''భారత స్వాతంత్ర్య మొదటి యుద్ధం'' అని వీరు పిలిచారు.

వినాయక దామోదర్ సావర్కర్ ఈ పోరాటాన్ని మొదటి భారతీయ స్వాతంత్ర్య సంగ్రామంగా ప్రస్తావించారు. పట్టాభి సీతా రామయ్య గారుసమరం అని అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ దీనిని కేవలం అతి చిన్న సైనికుల తిరుగుబాటు అతి తక్కువ సమయంలో అతి పెద్ద ప్రజల తిరుగుబాటుగా మారిందని అభిప్రాయ పడ్డారు. ఇది దేశం లోని అత్యధిక జనాభా కలిసి చేసిన పోరాటం.

సా.శ. 1857 సిపాయి తిరుగుబాటు, భారతీయుల్లో కొత్త రాజకీయ అవగాహనను మీల్కొల్పింది. ఫలితంగా భారత రాజకీయాల్లో జాతీయతా భావం అభివృద్ధి చెందింది. ఈ పోరాటంలో అశువులు బాసిన వారు అమరులయ్యారు.

సా.శ. 1857 నాటి తిరుగుబాటుకు కారణాలు: సుధీర్ఘ కాలం బ్రిటిష్ పాలన కారణంగా భారత దేశ ఆర్థిక వ్యవస్థ బలహీనపడింది. వివిధ తరగతుల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పన్నుల భారంతో రైతులు నలిగిపోయారు. కుటీర పరిశ్రమలు నాశనమయ్యాయి. మరియు సాంప్రదాయకంగా అనుసరిస్తున్న వృత్తులు వాటి ఔచిత్యాన్ని కోల్పోయాయి. ప్రజల నిరాశ్రయులయ్యారు. తిరుగుబాటుకు గల కారణాలను రాజకీయ, ఆర్థిక, సామాజిక, మత, పరిపాలన మరియు సైనిక కారణాలుగా వర్గీకరించవచ్చు. వీటిలో కొన్ని ప్రత్యక్ష కారణాలు అయితే మరికొన్ని పరోక్షంగాగల కారణాలు.

@KTBS NOT TO BE REPUBLISHED

1. **రాజకీయ కారణాలు:** బ్రిటిష్ ఆక్రమణలు మరియు ఉద్దేశ్య పూర్వక దురాక్రమణ, పాలక వర్గం మరియు సామాన్య ప్రజల మనోభావాలను తీవ్రంగా గాయపరిచాయి. లార్డ్ వెల్లెస్లీచే అమలు చేయబడిన అనుబంధ కూటమి (డాక్ట్రైన్ ఆఫ్ సబ్సిడరీ అలయన్స్) సిద్ధాంతం మరియు లార్డ్ డల్హౌసీ యొక్క ''డాక్ట్రైన్ ఆఫ్ లాప్స్'' చాలా మంది రాజులుమరియు నవాబులను నిస్సహాయంగా మార్చింది. సితారా, జైపూర్, సంబల్పూర్, ఉదయపూర్, ఝాన్సీ, ఔధ్ మరియు ఇతర ప్రాంతాలను డల్హౌసి ఆక్రమించుకున్నాడు. ఈ సమస్యాత్మక పరిస్థితి మరియు రాజకీయ ఒత్తిడి కారణంగా మొఘల్ రాజు బహదూర్ షా పేరుకు మాత్రమే రాజుగా మార్చబడ్డాడు. కొంతమంది రాజుల పెన్షన్‌ను నిలిపివేశారు. యువరాజుల బిరుదుల రద్దు చేయబడ్డాయి.



బహదూర్ షా

2. **పరిపాలనా కారణాలు:** బ్రిటిష్ వారు తమ పరిపాలనా వ్యవస్థను పునర్నిర్మించారు. అన్ని ఉన్నత పౌరతస్వమరియు సైనిక పదవులు యూరోపియన్లకు మాత్రమే కేటాయించ బడ్డాయి. సామాన్య ప్రజల అవసరాలను తీర్చడంలో వ్యవస్థ వైఫల్యాన్ని బట్ట బయలు చేసింది. పరిపాలనలోమధ్యవర్తులు కీలక పాత్ర పోషించారు. చట్ట పాలన సామాజిక సాంప్రదాయక వ్యవస్థ పతనాన్ని వేగవంతం చేసింది. పర్షియన్‌కు బదులుగా ఇంగ్లీషు, కోర్సు భాషగా మారింది. కానీ, ఇది భారతీయ పాలక వర్గానికి గానీ సాధారణ ప్రజలకు గానీ అర్థం కాలేదు.

3. **ఆర్థిక కారణాలు:** బ్రిటిష్ వారు భారతదేశ ఆర్థిక వనరులను తమ ప్రైవేట్ లాభం కోసం మాత్రమే ఉపయోగించారు. దేశ సంపదనుఉ దోచుకోవడానికి తమ రాజకీయ శక్తికి వినియోగించుకున్నారు. బ్రిటిష్ వారి వాణిజ్య ప్రయోజనాల కారణంగా కుటీర పరిశ్రమల మరి ఇతర దేశీయ పరిశ్రమలు అంతరించి పోయాయి. భూ పన్ను విధానం చాలా దోపిడీ గా మారింది. చాలా మంది తాలూకాదార్లు జమీందార్లు హోదాలు రద్దు చేయ బడ్డాయి. కావున వారి ఆదాయం కూడా రద్దు చేయ బడింది. పెద్ద మొత్తంలో దేశ సంపద ఇతర దేశాలకు వెళ్ళడం ప్రారంభమైనది. వ్యవసాయాన్ని వ్యాపారమయం చేయడం వల్ల రైతు ఆర్థికంగా చితికిపోయాడు. తీవ్రమైన కరువు వేలాది మంది ప్రాణాలను బలిగొంది. ఈ కారణాలన్నీ భారతదేశాన్ని పేద దేశంగా మార్చాయి.

4. **సామాజిక మరియు మతపరమైన కారణాలు:** తిరుగుబాటు చెలరేగడానికి అనేక సామాజిక, మరియు మతపరమైన అంశాలు కారణమయ్యాయి. బ్రిటిష్ వారి జాతి అధికృత భావనలో మదమెక్కి పోయింది. వారు 'తెల్లవారి బారం' అనే సిద్ధాంతాన్ని ప్రచారం చేశారు. వారు భారతీయులను సంస్కృతి మరియు నాగరికతలో స్పృశించని క్రూరులుగా అభివర్ణించారు. వారు భారతీయులను 'పందులు' 'నల్లులు' అని సంబోధించేవారు. భారతీయులను యూరోపియన్లు నిర్వహించే హోటల్‌లు లేదా క్లబ్‌లలోనికి ప్రవేశించనిచ్చే వారు కాదు. ''కుక్కలు మరియు భారతీయులు ఇక్కడ ప్రవేశానికి నిషిద్ధం'' అని ఒక సందేశంతో కూడిన బోర్డులను వేలాడదీసేవారు. అంతే కాకుండా, భారతీయులే సతీ సహగమనం మరియు బాల్య వివాహాలను నిషేధించడం, వితంతు వివాహాలను ప్రోత్సాహించడం భారతీయుల సామాజిక వ్యవస్థలో కల్పించు కోవడంగా భాదించారు. బ్రిటిష్ వారి రైల్వేలు మరియు టెలిగ్రాఫ్ నిర్మాణాలు భారతీయుల బ్రిటిష్‌వారిని అనుమానంతో చూసేలా చేసింది.

© SCERT NOT TO BE REPUBLISHED

'శ్వేత జాతీయుల భారం' అనే పదబంధానికి అర్థం ''భారతీయులు నాగరికత లేని వారు మరియు బ్రిటిష్ వారు భారతీయులను నాగరీకరించుటకు వచ్చినట్టు'' అని అర్థం. ఇది బ్రిటిష్ వారి గురుతర బాధ్యత. తెల్లవారి భారం అనాగరికులను నాగరికంగా మార్చడం. ఇది బ్రిటిష్ సామ్రాజ్య పాలకుల కుటిల తంత్రం. ఈ సిద్ధాంతం ప్రచారం చేసిన వ్యక్తి రుడ్యార్డ్ కిప్లింగ్.


5. **సైనిక కారణాలు:** భారత సైన్యంలో అసంతృప్తి నెలకొంది. సైనికులు మత చిహ్నాలు మరియు శిరస్త్రాణాలు ధరించడం నిషేధించబడినది. భారతీయ సైనికులకు స్వల్ప మొత్తాలను చెల్లించేవారు మరియు ప్రమోషన్ కోసం అవకాశాలు నిరాకరించబడ్డాయి. బ్రిటిష్ సైనికులకు అధిక జీతం మరియు ఇతర సౌకర్యాలు కల్పించబడ్డాయి. భారత సైనికులకు ఎలాంటి అదనపు పారితోషికం లేకుండా సుదూర ప్రాంతాలకు పంపించేవారు. లార్డ్ క్యానింగ్ యొక్క 'కామన్ మిలిటరీ సర్వీస్ ఆక్ట్' ప్రకారం సైనికులందరూ పనికోసం బ్రిటిషు వారు ఆదేశించిన చోటికి వెళ్ళాలి.

6. **తక్షణ కారణాలు:** సా.శ. 1857 కాలంలో ప్రజల తిరుగుబాటు పరిస్థితి తారాస్థాయికి చేరుకుంది. రగులుతున్నఅంతర్ మాటను ప్రారంభించడానికి ఒక అగ్నికణం మాత్రమే అవసరం. సా.శ. 1857లోసైన్యంలోకి తీసుకు రాబడిన కొత్త రకమైన తుపాకి (ఎన్ఫీల్డ్ రైఫిల్) తిరుగుబాటుకు తక్షణ కారణం అయ్యింది. గుళికలను ఈ తుపాకుల్లోకి ఎక్కించే ముందు, వాటిని కప్పి ఉంచిన కాగితాన్ని చింపివేయవలసి ఉంటుంది. ఈ కాగితంపై పంది, ఆవు క్రొవ్వు వాడినట్లు ప్రచారం జరిగింది. ఇది సైనికుల మత మనోభావాలను దెబ్బతీసింది. సైనికులు అటువంటి క్యాట్రిడ్జ్‌లను ఉపయోగించడానికి విముఖత చూపినపుడు, వారిని బ్రిటిష్ వారి శిక్షించారు.


మంగళ్ పాండే

తిరుగుబాటు వేగం: ఈ తిరుగుబాటు మే 10, సా.శ. 1857న మీరట్‌లో ప్రారంభమైంది. తరువాత ఇది ఉత్తర భారతదేశంలోని ప్రాంతాలంతట(రాజ్యం) విస్తృతంగా వ్యాపించింది. మరియుబలాన్ని కూడగట్టుకుంది. మీరట్‌లో తిరుగుబాటు బెలరేగక ముందే బరాక్‌పూర్‌లో, మంగళ పాండే అనుభారతీయ సైనికుడు లావుగా పూసిన గుళికను ఉపయోగించడానికి నిరాకరించాడు, మరియు పట్టపగలు ఒక బ్రిటిష్ అధికారిని చంపాడా. తరువాత, ఆతను కూడా చంపబడ్డాడు. మీరట్‌లో సైనికులు తమ కంట పడిన ప్రతి యూరోపియన్‌ను చంపారు. కోపోద్రిక్తులైన ఈ గుంపు 'మారో ఫిరంగి కో' అని గట్టిగా (విదేశీయులను చంపండి) డిల్లీ వైపుకు సాగారు. డిల్లీలో, వారు పెద్దవారు మరియు చివరి వారైన మొఘల్ రాజు బహద్దూర్ షా జఫర్‌ను భారతదేశపు చక్రివర్తిగా ప్రకటించారు.

NOT TO BE REPUBLISHED © KITES



తిరుగుబాటు ప్రాంతాలు

పరంగి: పరంగి పదం పర్షియన్ మూల పదం దీనిని ఉర్దు మరియు హిందీలలో యూరోపియన్లను తక్కువగా సూచించడానికి ఉపయోగించేవారు.

తిరుగుబాటు కొద్ది కాలంలోనే ఉత్తర భారతదేశం అంతటా వ్యాపించింది. ముఖ్యమైన విప్లవ కేంద్రాలు డిల్లీ, కాన్పూర్, లక్నో, బరేలీ, ఝాన్సి మరియు బీహార్ లోని అరా. డిల్లీలో కమాండర్ భక్తఖాన్, కాన్పూర్‌లో నానా సాహెబ్ మరియు తాంతియాతోపి.



ఆంగ్లేయులకు వ్యతిరేకంగా భారతీయుల పోరాటం



ఝాన్సి రాణి లక్ష్మీ బాయి

లక్నోలో బేగం హజ్రత్ మహల్, ఝాన్సీలో లక్ష్మీబాయి మరియు బీహార్‌లో కున్వర్ సింగ్ నాయకత్వంలో ఈ పోరాటాలు జరిగాయి. ఈ పోరాటాలను బ్రిటిష్‌వారు అణచివేశారు. తిరుగుబాటు ఉత్తర భారత దేశానికి పరిమితం కాకుండా మహారాష్ట్ర, కర్నాటక, తిరుగుబాటు కొద్ది కాలంలోనే ఉత్తర భారతదేశం అంతటా వ్యాపించింది. ముఖ్యమైన విప్లవ కేంద్రాలు డిల్లీ, కాన్పూర్, లక్నో, బరేలీ, ఝాన్సి మరియు బీహార్ లోని అరా. డిల్లీలో కమాండర్ భక్తఖాన్, కాన్పూర్‌లో నానా సాహెబ్ మరియు తాంతియాతోపి. లక్నోలో బేగం హజ్రత్ మహలపై, ఝాన్సీలో లక్ష్మీబాయి మరియు బీహార్‌లో కున్వర్ సింగ్ నాయకత్వంలో ఈ పోరాటాలు జరిగాయి. ఈ పోరాటాలను బ్రిటిష్ వారు అణచివేశారు. తిరుగుబాటు ఉత్తర భారత దేశానికి పరిమితం కాకుండా మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ , తమిళనాడు, కేరళ, గోవా, మరియు పాండిచ్చేరిలకు వ్యాపించింది. కర్నాటకలో ముందరగి భీమారావు,

© KTBS NOT TO BE REPUBLISHED

హలగాలి వేటగాళ్ళు, సురపరానికి చెందిన వెంకటప్ప నాయక మరియు నార్గుండ్‌కి చెందిన బాబా సాహెబ్, ఈ తిరుగుబాటుకు ప్రముఖ నాయకులు. ఉత్తర మరియు దక్షిణ భారతదేశంలోని అన్ని ప్రాంతల్లో తిరుగుబాటు జరిగినప్పటికే, బ్రిటిష్ వారు కొద్దికాలంలోనే దానిని అణచి వేశారు.

కార్యాచరణం: బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఝాన్సీరాణి లక్ష్మీ బాయి చేసిన పోరాటం గురించి సమాచారాన్ని సేకరించండి.



కున్వర్ సింగ్



నానా సాహెబ్

© KTBS NOT TO BE REPUBLISHED

ఫలితాలు:

పోరాటం విఫలమైనప్పటికీ, ఇది దీర్ఘకాలిక ప్రభావాలను కలిగి ఉంది. ఇది భారతదేశ రాజకీయ, ఆర్థిక మరియు సాంస్కృతిక రంగాలపై తీవ్ర పరిణామాలను కలిగించింది. ఈస్ట్ ఇండియా కంపెనీ పాలన ముగిసింది. బ్రిటిష్ రాణి భారతదేశ పరిపాలనను చేపట్టింది. సా.శ. 1858లో క్వీన్ విక్టోరియా ''ప్రకటన'' జారీ చేసింది. ఈ ప్రకటన భారతీయ ప్రజల హక్కులు, అచారాలు మరియు సాంప్రదాయాలను గౌరవిస్తామని ఆమె చెప్పింది. ప్రజల వ్యక్తిగత జీవితంలో ఎలాంటి జోక్యం చేసుకోమని కూడా వాక్కు ఇచ్చింది.

సా.శ. 1857–1858 తిరుగుబాటు భారత స్వాతంత్ర్యం కోసం ఆధునిక జాతీయ ఉద్యమానికి మార్గం సుగమం చేసింది. ఇది పోరాటానికి నిరంతర ప్రేరణగా మారింది.

అభ్యాసాలు

I. కింది ఖాళీలను సరైన పదంతో పూరించండి.

1. సామాన్య సేనా సేవా చట్టం అమల్లోనికి తెచ్చినవారు _____
2. బ్యారక్‌పూర్‌లో క్రొవ్వుపూసిన తుపాకి వినియోగించడాన్ని తిరస్కరించిన భారతీయ సిపాయి _____
3. బిహార్‌లో _____ నేతృత్వంలో తిరుగుబాట్లు జరిగాయి.
4. సా.శ. 1857 వాటి పోరాటాన్ని భారతదేశ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంగా పిలిచినవారు _____

II. కింది వానికి ఒక పదం లేదా వాక్యంలో సమాధానం ఇవ్వండి.

1. సా.శ. 1857 తిరుగుబాటు యొక్క తక్షణ కారణం ఏమి?
2. సా.శ. 1857 తిరుగుబాటు యొక్క ఒక్క ప్రతిఫలాన్ని తెలుపండి?
3. సైన్య సహకార పద్ధతి వలన ఆంగ్లేయులు పాలనకు లోబడిన రాజ్యాలేమి?

III. లఘు సమాధానాలివ్వండి.

1. స్వాతంత్ర్య సంగ్రామానికి కారణాలు.
2. ఝాన్సీరాణి లక్ష్మీబాయి.
3. బహద్దూర్ షా–2.

@KVBS NOT TO BE REPUBLISHED



కార్యాచరణం:

- మంగళ పాండే, ఝాన్సీ రాణి లక్ష్మీ బాయి, తాంతీయా తోపి, నానా సాహెబ్, బేగం హజ్రత్ మహల్, కున్వర్ సింగ్, ముందర్జి భీమరావ్, మరియు ఇతరుల పోరాటకారుల జీవిత చరిత్రను చదవండి. (భారత భారతి సీరీస్ పుస్తకాల చదవండి)

అధ్యాయం-17	స్వాతంత్ర్యోద్యమం (సా.శ. 1885-1919)

N2R2G7

పాఠం పరిచయం:

19వ శతాబ్దపు చివరి భాగంలో, బ్రిటిష్ వారి దోపిడీ విధానాల ఫలితంగా భారతీయుల్లో జాతీయవాద స్ఫూర్తి అభివృద్ధి చెందింది. నవీన భారతీయ ఆంగ్ల విద్యావంతులు బ్రిటిష్ పాలన యొక్క నిజమైన కుతంత్ర లక్ష్యాలను అర్థం చేసుకోవడం ప్రారంభించారు. రైతులు, గిరిజనులు, ఇతర తరగతులు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా నిరసన తెలిపేందుకు అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ పాఠంలో భారతీయుల్లో జాతీయ వాదాన్ని మేల్కొలపడానికి కారణమైన ప్రధాన కారకాలు, అఖిల భారత జాతీయ కాంగ్రెస్ స్థాపన, మితవాదులు, అతివాదుల పాత్ర మరి ఇతర వాస్తవాల గురించి వివరించ బడ్డాయి.

మహాత్మ గాంధీజీని మనం బాపూజీ అని ఆప్యాయంగా స్మరించుకుంటాము. స్వాతంత్ర్యపోరాట కాలంలో ఆయన గొప్ప నాయకుడు. అంటరానితనం నిర్మూలనకు. బ్రిటిష్ వారి పాలన దోపిడీ నివారణకు, హిందూ ముస్లిం సామరస్యత కొరకుతననుతాను పూర్తిగా అంకితం చేసుకున్నాడు. అతని రాజకీయ, మరియు ఆర్థిక, తత్త్వం శాస్త్రం ప్రపంచ వ్యాప్తంగా గౌరవించబడింది. స్వాతంత్ర్య ఉద్యమంలో (సా.శ. 1919-1947) ఆయన నాయకత్వ కాలాన్ని ''గాంధీయుగంలో'' అని అంటారు. పాఠంలో మరియు సా.శ. 1919-1947 మధ్య జరిగిన స్వాతంత్ర్య పోరాటం గురించి వివరించ బడింది.

© KTBS NOT TO BE REPUBLISHED

సామర్థ్యాలు:

1] విద్యార్థులు 19వ శతాబ్దంలో జాతీయవాదం అభివృద్ధికి దారితీసే ముఖ్యమైన అంశాల గురించి తెలుసుకుంటారు.

2] మితవాదులు, అతివాదులు మరియు విప్లవ కారుల విధానాలు వారి సిద్ధాంతాలను అవగాహన పొందుతారు.

3] ''విభజించు మరియు పాలించు'' విధానం ద్వారా బ్రిటిషు వారు భారతదేశాన్ని ఎలా పాలించారో తెలుసుకుంటారు.

4] గాంధీజీ జీవితపు బాల్యం గురించి, దక్షిణాఫ్రికాలో ఆయన చేసిన రాజకీయ ప్రయోగాల గురించి విద్యార్థులు తెలుసుకుంటారు.

5] గాంధీజీ నాయకత్వం, లక్ష్యాలు, నిజాయితీ సరళత, మానవతా దృక్పథం, వినయాన్ని అభినందిస్తారు.

6] సుభాష్ చంద్రబోస్ మరియు డా. బి.ఆర్. అంబేడ్కర్ నైపుణ్యాలను అభినందిస్తారు.

7] స్వాతంత్ర్యోద్యమంలో మహిళలు నిర్వహించిన పాత్రను తెలుసుకుంటారు.

8] స్వాతంత్ర్యానంతరం కర్నాటక అభివృద్ధిలో మహిళల పాత్రను తెలుసుకుంటారు.

జాతీయవాదం యొక్క అభివృద్ధి:

మన భారత దేశం విభిన్న సంస్కృతుల దేశం. మనకు విస్తృత సంస్కృతి మరియు చారిత్రక పరంపర కలదు. 19వ శతాబ్దపు చివరిలో భారత జాతీయ వాద అభివృద్ధికి, సైద్ధాంతిక పునాది వేసింది. జాతీయవాదం అనేది ఒక నిర్దిష్ట భౌగోళిక ప్రాంతలో నివసించే ప్రజలందరి మనస్సుల్లో ''ప్రజలందరూ ఒక్కటే'' అనే భావన. అదనంగా తమ దేశం పట్ల గౌరవాన్ని, గమ్యాన్ని పొంది ఉండడం.

సా.శ. 1857లో జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య యుద్ధం భారదేశం అంతేకాక కొన్ని ప్రాంతల్లో మాత్రమే జరిగింది. సరైన సంస్థ లేకపోవడంలో ఈ పోరాటం విఫలమైతుంది. ఏతి ఏమైనప్పటికీ, ఇది జ్ఞానవంతులైన భారతీయు మనస్సుల్లో సంస్థ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహనను అభివృద్ధి చేసింది. తద్వారా జాతీయ పోరాటంగా అభివృద్ధి చేసింది. తద్వారా జాతీయ పోరాటంగా అభివృద్ధి చెందింది. జాతీయ వాదం అభివృద్ధికి అనేక అంశాలు దోహదపడ్డాయి అవి.

1. **పాశ్చాత్య విద్య మరియు ఆధునిక జ్ఞాన, విజ్ఞాన, పరిచయం:** ఆంగ్ల విద్యను పొందిన భారతీయులు యురోపియన్ తాత్విక రచనలను అభ్యసించిం జాతీయవాద రాజకీయ దృక్పథాన్ని అభివృద్ధి చేసుకున్నారు. ఐరోపాలో పుట్టకొట్టిన స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వం అనే భావనలు వారిని రాజకీయాల్లోకి రావడానికి ప్రేరేపించాయి. ఇది స్వాతంత్ర్యం కోరడానికి వారిని ప్రేరేపించింది.

© KSEEB NOT TO BE REPUBLISHED

2. **ఏకరూప పరిపాలనా విధానం:** బ్రిటిష్ వారు భారత దేశంలో ఏకరూప పరిపాలనా విధానాన్ని ప్రవేశపెట్టారు. ఫలితంగా అదే నియమాలు మరియు నిబంధనలకులోబడి ఉన్నభారతీయులు ''మనమంతా సమానం'' అనే భావనను పెంచుకున్నారు. అదే విధంగా, వారందరూ బ్రిటిష్ వారి అమానవీయ విధానాలకు ఇబ్బంది పడి ఏక స్వరూపంతోవ్యతిరేకించారు. ఈ అనుభవాలు భారతీయులకు జాతీయయతా భావాన్ని పెంపొందించడానికి దోహద పడ్డాయి.

3. **ఆర్థిక దోపిడీ:** బ్రిటిష్ వారి స్వార్థపూరిత ఆర్థిక విధానాల ద్వారా భారతీయ వాణిజ్యం, వ్యయసాయ మరియు పరిశ్రమల విధ్వంసానికి కారణమయ్యాయి. వారు ఈ భూమిని ఒక వస్తువుగా భావించారు. దాదాభాయి నౌరోజీ తన ''థియర్ ఆఫ్ డ్రైన్ ఆఫ్ వెల్త్'' ద్వారా బ్రిటిష్ వారు దేశాన్ని దోచుకుంటున్న తీరుపై భారతీయులకు అవగాహనను పెంపొందించారు.

4. **సాంప్రదాయం పట్ల అవగాహన:** విదేశీ పండితులు సర్ విలియం జోన్స్, హెచ్.టి. కోల్ బ్రూక్, మ్యాక్స్ ముల్లర్, కన్నింగ్‌హామ్ మరియు ఇతరులు తమ పరిశోధనల ద్వారా భారతీయులకు భారతీయ చారిత్రక సంప్రదాయాలను పరిచయం చేశారు. గ్రీకు, రోమను సంస్కృతుల మాదరిగానే భారతీయ సంస్కృతి కూడా గొప్పదని దీని ద్వారా వెల్లడైంది. ఈ ప్రేరణ జాతీయ వాద భావాన్ని మరింత లోతుగా మరియు బలంగా ఎదగడానికి వీలు కలిపించింది.

5. **సామాజిక మరియు మత పరమైన ఉద్యమాలు:** 19వ శతబ్దానికి చె ఇందిన రాజారాము మోహన రాయ్, ఈశ్వర చంద్ర విద్యాసాగర్, దయానంద సరస్వతి, వివేకానంద మొదలైన సంఘ సంస్కర్తలు భారత దేశంలోని అణగారిన మరియు దోపిడీకి గురఐన వర్గాలకు విద్య యొక్క ప్రాముఖ్యతను సూచించారు. దయానంద స్వరాజ్యం మరియు స్వదేశీ సందేశాలతో ప్రజలను ప్రేరేపించాడు. అయితే వివేకానంద నీరసమైన సమాజాన్ని మేల్కొలిపి జాగృతి పరిచే పనిని నిర్వహించారు. ఇది జాతీయ వాద వృద్ధికి కొత్త కోణాన్ని ఇచ్చింది.

NOT TO BE REPUBLISHED @KTRS

6. **మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామ స్ఫూర్తి:** ఇది భారతీయులంకరూ రాజకీయంగా మెరుగ్గా వ్యవస్థీకృతం కావడం చాలా అవసరమని నొక్కి చెప్పింది. అంతేకాకుండా మంగళ్ పాండే, లక్ష్మీ బాయి, హజ్రత్ మహలు మరి ఇతరులు ఈ యుద్ధంలో అమర వీరులయ్యారు. యువకులకు స్వేచ్ఛ కోసం మరింత తీవ్రంగా పోరాడేలా ప్రేరేపించారు.

7. **జాతి వివక్ష:** బ్రిటిష్ వారు తమను తాము అనాగరికంగా భావించిన భారతీయుల కంటే గొప్పగా భావించారు. పరిపాలనలో ఉన్నత పదవి బ్రిటిష్ వారికి రిజర్వ్ చేయబండింది. (కేటాయించ బడినది). భారతదేశంలో ''ఇల్బర్ట్ చట్టం (సా.శ. 1884)'' బ్రిటిష్ వారి వ్యతిరేకతను (భారతీయులపై) దృఢపరుస్తుంది.

ఇలా బ్రిటిషు వారి చట్టాలకింద దోపిడికి గురుతున్న భారతీయులు అందరూ సమానం అని భావించారు. క్రూరమైన నియమాలు, నియంత్రణలు వ్యతిరేకించడంలో ఒక్కటయ్యారు. దీంతో భారతీయుల ఐకమత్యం, ఒక్కటేనన్న భావన పెంపొందింది.

భారత జాతీయ కాంగ్రెస్ (సా.శ. 1885)

భారత జాతీయ కాంగ్రెస్, రిటైర్డ్ (నివృత్తి చెందిన) బ్రిటిష్ సివిల్ సర్వెంట్ అలెన్ ఆక్టేపి.న్ హ్యూమ్ స్థాపించబడింది. భారత జాతీయ కాంగ్రెస్‌కు తోలి అధ్యక్షుడు ఉమేష్ చంద్ర బెనర్జీ. కాంగ్రెస్ తాలి సెషన్‌లో 72 మంద ప్రతినిధులు పాల్గొన్నారు. వారిలో ఎక్కువ మంది న్యాయవాదులు, జర్నలిస్టులు మరియు సమాజంలోని ఉన్నత వర్గానికి చెందిన వారు. నిజానికి, భారత జాతీయ కాంగ్రెస్ స్థాపన భారత స్వాతంత్ర్య పోరాటంలో మొదటి రాజకీయ వేదిక అయినది.

NOT TO BE REPUBLISHED © SCERT BS



కాంగ్రెస్ స్థాపకుడు – ఎ.ఓ. హ్యూమ్



మొదటి అధ్యక్షుడు ఉమేష్ చంద్ర బెనర్జీ

భారత జాతీయ కాంగ్రెస్ యొక్క లక్ష్యాలు:

- దేశంలోని వివిధ ప్రాంతాలలోని రాజకీయ కార్యకర్తలందరినీ ఒక చోట చేర్చి, స్నేహం చేయడం.
- జాతీయ సామరస్యాన్ని పెంపొందించడం.
- ప్రజల డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచడం మరియు ప్రజాభిప్రాయాన్ని రూపొందించడం.
- ప్రాంతీయ వాదం స్థానంలో జాతీయవాదాన్ని అభివృద్ధి చేయడం.

మితవాదులు యుగం (సా.శ. 1885-1905)

భారతీయ జాతీయ ఉద్యమం యొక్క ప్రారంభ నాయకులును మితవాదురు అంటారు. సా.శ. 1885 మరియు సా.శ. 1905 మధ్యకాలాన్ని 'మితవాదుల యుగం' అంటారు. వారు రాజ్యాంగ సూత్రాలను విశ్వసించారు. వారు కోరుకున్నది సాధించడానికి ప్రార్థనలు, విజ్ఞప్తి మరియు నిరసనలను అనుసరించారు. అవలంగా వారు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలో సంస్కరణలను తీసుకురావడానికి బ్రిటిష్ వారిని ఒప్పించేందుకు ప్రయత్నించారు. ప్రముఖ మితవాద నాయకులు దాదాబాయ్ నౌరోజీ, సురేంద్ర నాథ్ బెనర్జీ, గోపాల కృష్ణ గోఖలే, మహదేవ గోవింద రానడే, మరి ఇతరులు.

మితవాదుల పోరాటం వల్లనే భారతీయులు చట్ట సభల్లోకి (లెజిస్టేటివ్ అసెంబ్లీ) ప్రవేశించగలిగారు. అంతేకాదు భారతదేశ పేదరికానకి బ్రిటిష్ వారే కారణమని తేలింది వారి ప్రయత్నాల వల్లే. భారతీయులు రాజకీయ మూల సూత్రాల మరియు కార్యప్రణాళికలపై శిక్షణ పొందడం, దేశా వ్యాప్తంగా బ్రిటిష్ వ్యతిరేక నిరసనలు వ్యాపించడానికి కారణమైనది.

@KTRS NOT TO BE REPUBLISHED



దాదాబాయ్ నౌరోజీ



సురేంద్రనాథ బెనర్జీ ప్రముఖ మితవాద నాయకులు



గోపాలకృష్ణ గోఖలే


మితవాదుల డిమాండులు

వాక్కు మరియు ప్రచురణల స్వేచ్ఛ, పరిపాలన నుండి న్యాయ వ్యవస్థను పేరుచేయడం, సైనిక ఖర్చుల తగ్గింపు, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, సాంకేతిక విద్య అమలు, ఆయుధ చట్టం పై నిషేధం రద్దు, బ్యాంకింగ్, నీటిపారుదల, వైద్య మరియు ఆరోగ్య సౌకర్యాలు ఏర్పాటు, ఉప్పుపై పన్ను పూర్తిగా రద్దు, ఇంగ్ల మరియు భారత దేశంలో ఐసిఎస్ పరీక్షలను ఏకకాలంలో నిర్వహించడం, సెంట్రల్ మరియు ప్రావెన్షియల్ లెజిస్లేటివ్ ప్రక్రియల్లో భారతీయులకు ప్రాతినిధ్యం కల్పించడం, ఉన్నత పదవులకు భారతీయుల నియామకం.


అతి వాదుల యుగం (సా.శ. 1905–1919)

మిత వాదుల సామాన్య ప్రజలను దూరంగా ఉన్నారు. ప్రార్థనలు మరియు అభ్యర్థనల ద్వారా సౌకర్యాలు పొందే వారి మార్గాలను అతివాదులు ధిక్కార పూర్వకంగా 'మెండికెన్స్ రాజకీయ' అని పేర్కొన్నారు. మితవాదుల పద్ధతులు యువతను ఆకట్టుకోలేక పోయారు. కాంగ్రెస్‌లో ఒక కొత్త సమూహం ఉద్భవించింది. ఇది పనులు జరిగే వరకు వేచి ఉండే మితవాద పద్ధతులను ప్రశ్నించింది. ఇది అతివాదుల యొక్క వైఖరి. లాలాలజపతిరాయ్, బాలగంగాధర తిలక్, బిపిన్ చంద్రపాల్ అతివాద నాయకులు. వీరు లాల్–బాల్–పాల్ గా ప్రసిద్ధిచెందారు. సా.శ. 1905–1919 మధ్య కాలాన్ని అతివాదుల యుగం అని అంటారు.

@KSEBS NOT TO BE REPUBLISHED



లాలా లజపతి రాయ్
(లాల్)




బాలగంగాధర తిలక్
(లాల్)



బిపిన్ చంద్రపాల్
(పాల్)

అతివాదుల అభివృద్ధికి కారణాలు

- ఉన్న స్థాయి నియామకాల్లో భారతీయులను పరిగణలోకి తీసుకోక పోవడం.
- సా.శ. 1905లో లార్డ్ కర్జన్, బెంగాల్‌ను విభజించడం ద్వారా మత తత్వాన్ని పెంపొందించడం.
- సా.శ. 1905లో చిన్న దేశం జపాన్ చేతిలో రష్యా ఓడిపోవడం, ఆసియన్లు యూరోపియన్లనుఓడించగలరనే సందేశం మరియు విశ్వాసం పెంపొందడం.
- ఐర్లెండ్, రష్యా, చైనా, టర్కి, ఈజిప్ట్ తదితర దేశాల్లో విప్లవ ఉద్యమాలు ఇచ్చిన స్ఫూర్తి.



అరవింద ఘోష్

బాలగంగాధర తిలక్ అమిత దేశ భక్తుడు. స్వాతంత్ర్య సాధించాలనే తీవ్రమైన కోరికను అతని నినాదంలో అర్థం చేసుకోవచ్చు. ''స్వరాజ్యం నా జన్మహక్కు, నేను దానిని పొందాలి'' భారతీయులను ఏకతాటి పైకి తీసుకురావడానికి తిలక్ గణేశ మరియు శివాజీ పండుగలను ప్రవేశపెట్టారు. అతను ఆంగ్లంలో 'మరాఠా' మరియు మరాఠిలో ''కేసరి' అను వార్తా పత్రికలను ప్రచురించారు. బిపిన్ చంద్రపాల్ ''న్యూ ఇండియా''ను ప్రచురించారు. అలానే అరబిందో – 'వందే మాతరం' అను వార్తా పత్రికను ప్రారంభించారు. ''లాలా లజపతిరాయ్ ''పంజాబ్ సింహం''గా ప్రసిద్ధి చెందారు. ''స్వరాజ్యాన్ని భిక్షంగా కాక హక్కుగా సాధిస్తాం'' అని ఆయన ప్రకటించారు. బిపిన్ చంద్ర పాల్ బెంగాల్‌లో ''సామూహిక నిరసన'' నిర్వహించారు. మరొక అతివాద నాయకుడు అరబింద్ ఘోష్ విదేశీ వస్తువులను బహిష్కరించాలనీ, స్వదేశీ వస్తువులను మాత్రమే ఉపయోగించాలనీ సూచించారు. అనేక జాతీయ పాఠశాలలను ప్రారంభించాడు. అతివాదులు జాతీయ పోరాటానికి తీవ్రతను తెచ్చాడు.

© TSCERT NOT TO BE REPUBLISHED

బెంగాల్ విభజన (సా.శ. 1905)

అతివాదుల జాతీయ పోరాటాన్ని ప్రేరేపించిన ముఖ్యమైన సంఘటన సా.శ. 1905లో బెంగాల్ విభజన.

బెంగాల్‌లో జాతీయ వాద భావాలు తీవ్రరూపం దాల్చడాన్ని గమనించిన బ్రిటిష్ వారు ఆందోళన చెందారు. అందువలన మూల జాతీయవాద ఆదేశాన్ని అరికట్టడానికి, లార్డ్ కర్జన్ బెంగాల్‌ను మత ప్రాతిపదికన విభజించి. హిందువులు మరియు ముస్లింలను వేరు చేయాలని నిర్ణయించు కున్నాడు. ఈ విభజనను వ్యతిరేకిస్తూ సా.శ. 1905 అక్టోబర్ 16న బెంగాల్ అంతటా 'జాతీయ సంతాప దినం పాటించారు. రవీంద్రనాథ ఠాగూర్ 'అమర్ సోనార్ బంగ్లా' అను పాటను జాతీయ గీతంగా పాడారు. అందరూ వందే మాతరం అని అరిచారు. బెంగాల్ ఐక్యతకు చిహ్నంగా హిందువులు, ముస్లింలు రాఖీలు మార్చుకున్నారు. నిరసన తీవ్రరూపం దాల్చడంతో సా.శ. 1911లో విభజన రద్దు చేయబడింది.



లార్డ్ కర్జన్



బంకిమ్ చంద్ర చటర్జీ

@KTBS NOT TO BE REPUBLISHED

ముస్లిం లీగ్ స్థాపన (సా.శ. 1906)

బ్రిటిష్ వారు 'విభజించు మరియు పాలించు' విధానాన్ని ఉపయోగించడం ద్వారాముస్లింలను జాతీయ ఉద్యమం నుండి నిరంతరం దూరం చేయడానికి ప్రయత్నించారు. భారత జాతీయ కాంగ్రెస్ ఏర్పడినపుడు, వారి స్వార్థ ప్రయోజనాలను కాపాడుకోవడానికి, వారు ముస్లింలను ప్రత్యేక సంస్థగా ఏర్పాటు చేయమని ప్రోత్సాహించారు. సా.శ. 1906లో ఒకముస్లిం కమిటి భారతదేశ వైస్రాయ్ మింట్‌ను కలుసుకుంది. ఈ సమావేశం ఫలితంగా ఢాకా (ప్రస్తుత బాంగ్లాదేశ్ రాజధాని)లో సా.శ. 1906లో సర్ అఘాఖాన్, ఢాకా నవాబ్ సల్ ముల్లాతో పాటు మరి ఇతరులతో కలిసి 'ఇండియన్ ముస్లిం లీగ్' ఏర్పడింది.

సూరత్ విభజన (సా.శ. 1907)

వివాదాస్పద బెంగాల్ విభజన నేపథ్యంలో, అతివాదులు విస్తృత నిరసనలు నిర్వహించారు మరియు స్వదేశీ వస్తువులను డిమాండ్ చేసారు. అయితే మితవాదులు నిరసనలను బెంగాల్‌కు మాత్రమే పరిమితం చేయాలని నిర్ణయించుకున్నారు. అంతే కాకుండాబ్రిటిష్ ప్రభుత్వంతో ఎలాంటి ప్రత్యక్ష వివాదాన్ని వారు కోరుకోలేదు. మితవాదులుమరియు అతివాదుల మధ్య అభిప్రాయ బేధాలు మరింత తీవ్రమయ్యాయి. మరియు కాంగ్రెస్‌లో రాజకీయ విచ్ఛిన్నానికి కారణమయ్యారు. సా.శ. 1907లో సూరత్‌లో జరిగిన సెషన్‌లో మితవాదులు మరియు అతివాదుల మధ్య భిన్నాభిప్రాయాల వల్ల భారత జాతీయ కాంగ్రెస్ తీలి పోయింది. తరువార భారత జాతీయ ఉద్యమం ప్రధానంగా అతివాదుల నాయకత్వంలో సా.శ. 1919 వరకు పురోగమించింది.

సా.శ. 1907లో కాంగ్రెస్ విచ్ఛినమైన తరువాత బ్రిటిష్ ప్రభుత్వం అతివాదులపై తీవ్రమైన శిక్షార్హమైన చర్యలు తీసుకుంది. వారిలో చాలామంది జైలుకు పంపబడ్డారు. కొందరిని దేశం నుండి బహిష్కరించారు. తిలక్ కి 'బ్లాక్ వాటర్ శిక్ష' విధించబడింది. మరియు బర్మా జైలుకు పంపబడింది. దీంతో రాజకీయ కలాపాలు కొద్దిగా సన్నగిల్లాయి. జైల్లో ఉన్న సమయంలో, తిలక్ 'గీతా రహస్యం'ను రచించారు.

అతివాదులను దూరం చేసేందుకు బ్రిటిష్ వారు మితవాదులు మరియు ముస్లింలకు శాసన సభలో ఎక్కువ ప్రాతినిధ్యంను కల్పించి వారిని శాంతింప జేయాలని ప్రయత్నించారు. ఈ దిశగా వారు సా.శ. 1909లో మింటో–మోర్లే సంస్కరణలను తీసుకొచ్చారు. ఈ చట్టం ద్వారా వారు ముస్లిం లకు ప్రత్యేక ఎన్నికల నియోజక వర్గాన్ని అందించారు. ఈలోగా మొదటిప్రపంచ యుద్ధం సా.శ. 1914 జరిగింది. ఈ పరిణామంజాతీయోద్యమానికి కొత్త ఊపునిచ్చింది. సా.శ. 1916లో లోకమాన్య తిలక్ మరియు అనిబెసెంట్ ''హోం రూల్'' ఉద్యమాలను ప్రారంభించారు.

రౌలత్ చట్టం (సా.శ. 1919)

డిసెంబర్ సా.శ. 1917లో జస్టీస్ రేలత్ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేశారు. భారతదేశంలోవిప్లవాత్మక కార్య కలాపాలను నిలిపివేయడం దీని ఉద్దేశ్యం. అంతిమంగా, రౌతం చట్టం ఫెబ్రవరి సా.శ. 1919లో అమలు చేయబడింది. ఈ చట్టం ప్రకారం ఏవ్యక్తినైనా ప్రభుత్వంఅనుమానం ఆధారంగా అరెస్టు చెయ్యవచ్చు.

© KTRS NOT TO BE REPUBLISHED

ఎలాంటి హెచ్చరిక లేకుండానే ఎక్కడైనావెతకవచ్చు. అరక్షస్టయిన వ్యక్తికి న్యాయవాదిని సంప్రదించే హక్కు కూడా లేదు. భారతీయులు ఈ చర్చను తీవ్రంగా వ్యతిరేకించారు. అందరి గుండెల్లో కూడా నిరాహార దీక్ష చేశారు.

జలియన్ వాలాబాగ్ హత్యాకాండ (సా.శ. 1919)

రౌలత్ చట్టానికి వ్యతిరేకంగా గాంధీజీ చేపట్టిన సత్యాగ్రహం ఫలితంగా పంజాబ్‌లోని పలు ప్రాంతల్లో అనేక ఆందోళనలు ప్రారంభమయ్యాయి. 13 ఏప్రిల్ 1919 అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయం సమీపంలోని జలియన్ వాలా బాగ్ అనేక తోటలో ఒక సమావేశం ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశంలో నేతలు డాక్టర్ కిచ్లూ, డాక్టర్ సత్యపాల్ ల అరెస్టుకు నిరసనగా ఈ సమావేశం జరిగింది.

అమృత్‌సర్‌లోని భద్రతా అధికారి జనరల్ డయ్యర్ నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజలకు గుణపాఠం చెప్పాలని నిర్ణయించుకున్నాడు, మరియు పార్క్ నుండి ఏకైక నిష్క్రమణను మూసివేశాడు. ఆ తర్వాత అక్కడ గుమిగూడిన నిరాయుధ ప్రజలపై బుల్లెట్లు వర్షం కురుపించమని తన మనుషుల్లో ఆదేశించాడు. ఆశ్చర్యానికి గురైన జనం భయాందోళనలకు గురయ్యారు. ప్రభుత్వ నివేదికల ప్రకారం 379 మంది మాత్రమే మరణించారు. అయితే నిజంగా చనిపోయిన వ్యక్తుల సంఖ్య పూర్తిగా భిన్నంగా ఉంది. చాలా ఎక్కువ సంఖ్యలో ప్రజలు ఊచకోతకు గురయ్యారు. నేటికి, పార్క్ గోడలపై ఆ నాడు వేచిన బుల్లెట్ల గుర్తుల కనిపిస్తాయి. ఈ అమానుష చర్యను పిలువురు ఖండించారు.

NOT TO BE REPUBLISHED @KSBS



జలియన్ వాలా బాగ్ హత్యాకాండ యొక్క దారుణ దృశ్యం

జాతీయ విప్లవ వాదం:

అతివాదుల్లో కొందరు సాయుధ విప్లవంలో పాల్గొనాలని కోరుకున్నారు. వీరిని 'జాతీయ విప్లవ వాదులు' అని పిలచేవారు. వారు భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించాలని కోరుకున్నారు. తీవ్రమైన దేశభక్తి మరియు దేశం కోసం ఆత్మ త్యాగానికి సంసిద్ధత – జాతీయ విప్లవ వాదం యొక్క ప్రాథమిక సూత్రాలు.

వాసుదేవ బలవంత్ ఫడ్కే ఈ రహస్య సంస్థను ఏర్పాటు చేసిన మొదటి విప్లవకారుడు. బాపేకర్ సోదరులు,దామోదర్ మరియు బాలకృష్ణ, ఈ సంస్థకు మూల స్థంభాలు. వారిద్దరినీ అరెస్టు చేసి ఉరి తీసారు.

మన దేశంలోని ఇతర ప్రముఖ విప్లవకారులు వినాయక దామోదర్ సావర్కర్, ఖుదీరామ్ బోస్, చంద్రశేఖర్ ఆజాద్ మరియు భగత్‌సింగ్. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఉరి తీయబడిన మొదటి అమర వీరుడు ఖుదీరామ్ (సా.శ. 1908). అప్పట్లో అతని వయస్సు 19 ఏండ్లు. భారతదేశం అంతా, అంతచిన్న బాలుని త్యాగానికి కన్నీరు మున్నీరు అయినది.

వినాయక దామోదర్ సావర్కర్ ఒక విప్లవకారుడు. సా.శ. 1899లో 'మిత్రమేళా' అనే మొదటి రహస్య సంస్థను స్థాపించాడు. తరువాత ఆ సంస్థను 'అభినవ భారత్' అని పిలిచారు. బ్రిటిష్ ప్రభుత్వం ఆతనికి ఆజీవ జైలు శిక్షను విధించి, అండమాన్ జైలుకి పంపి అనేక విధాలుగా హింసించింది. ఆ తరువాత స్వతంత్ర భారత ప్రభుత్వం దీనికి గుర్తుగా సావర్కర్ పేరుతో మెమోరియల్‌ను అండమాన్ జైలులో స్థాపించింది.

చంద్రశేఖర ఆజాద్, హిందూస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్‌లో చేరి లాహోరు లోని బ్రిటిష్ అధికారి సాండర్స్ పై శాసన సభ సాయుధ దాడి, ఇతరులపై కాకోరి కుట్ర బాంబుదాడి వంటి అనేక కార్యక్రమంల్లో పాల్గొన్నారు.


ఖుదీరామ్ బోస్


చంద్రశేఖర్ ఆజాద్


భగత్ సింగ్


వినాయక దామోదర సావర్కర్

© KTBS NOT TO BE REPUBLISHED

కార్యాచరణం: 'కాకోరి' కుట్ర అంటే ఏమిటి అని మీ ఉపాధ్యాయుల సహాయంతో సమాచారాన్ని సేకరించండి.

ఆజాద్ బ్రిటిష్ సైనికుల నుండి తప్పించుకోవడానికి చిన్న పిస్టల్ సహాయంతో ఒంటరిగా పోరాడి ఒక్క బుల్లెట్ మాత్రమే మిగిలి ఉన్నప్పుడు, అతను తన చెంపపై పిస్టల్‌ను పెట్టుకుని కాల్చుకుని చనిపోయారు. ఈ విధంగా తనను బ్రిటిష్ వారిచే అరెస్టు చేయబడడానికి ఎన్నటికీ వదలకూడదన్న తన ఆశయాన్ని నెలబెట్టుకున్నాడు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్, భగవతి చరణ్ మరియు గయా ప్రసాద్ వంటి అనేక మంది నోబల్ అమర వీరులకు ఆజాద్ నాయకుడు.

భగత్‌సింగ్ ''హిందూస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్‌లో చేరి దాని ప్రధాన కార్యదర్శి అయ్యాడు. సా.శ. 1929లో డిల్లీలోని సెంట్రల్ లెజిస్టేటివ్ అసెంబ్లీ పై భగత్‌సింగ్, రాజ్‌గురు మరియు సుఖదేవ్‌లు బాంబులు విసినారు. ముగ్గురిని లహోర్ సెంట్రల్ జైలులో ఉరి తీసారు. 'ఇంక్విలాబ్ జిందాబాద్' (దీర్ఘకాల విప్లవం) అనే నినాదాన్ని ప్రకటించిన మొదటి భారతీయుడు భగత్‌సింగ్. ప్రజలలో రాజకీయ చైత్యన్నాన్ని తీసుకు రావడంలో విప్లవ కారులు విజయం సాధించారు. భారతీయ యువక వారిని చూసి స్ఫూర్తిని పొందారు.

విదేశాల్లో మంచి స్థాయిల్లో స్థిరపడిన భారతీయులు కూడా విప్లవ కార్యకలాపల్లో మునిగిపోయారు. సోహన్ సింగ్ బక్రం సా.శ. 1913లో శాన్ ఫ్రాన్సిస్కోలో గద్దర్ మూమెంట్ (గద్దర్ ఉద్యమం)ను ప్రారంభించారు.

మితవాదులచే స్థాపించబడిన కాంగ్రెస్ పార్టీ క్రమంగా ప్రజాదరణను పొందింది. అది వివిధ రాజకీయ పరిణామాలచే ప్రభావితమైంది. అతివాదం దానికి భావోద్వేగ తీవ్రతను ఇచ్చింది. బ్రిటిష్ వారు కాంగ్రేస్‌ను ద్వేషించి కాంగ్రెస్‌ను విచ్ఛినం చేయడానికి ప్రయత్నం చేశారు. వారు సంకుచిత మతపరమైన అవకతవకలను మరియు భారతదేశం ఆశ్రయించి జాతీయ పోరాట శక్తిని తగ్గించడానికి ప్రయత్నించారు. ఇది స్వాతంత్ర్య పోరాటానికి తాత్కాలికంగా ఆటంకం కలిగించింది. కానీ పూర్తిగా ఆపలేకపోయ్యింది. సా.శ. 1918 తర్వాత గాంధీజీ నాయకత్వంలో కాంగ్రెస్ కొత్త బాట పట్టింది.

© KSEEB NOT TO BE REPUBLISHED

గాంధీ యుగం (1919–1947)

మహాత్మా గాంధి:

మోహన్ దాస్ కరంచంద్ గాంధీ వలె ఆధునికి ప్రపంచానికి తెలిసిన భారతీయుడు బహుశా లేడు. అహింస, శాంతియుత ఆందోళనలు గాంధీజీ ఆయుధాలు. స్వాతంత్ర్య పోరాటాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాడు. సరళత, మంచితనం మరియు సత్యం తన విజయానికి బలమైన అంశాలు. స్త్రీలలో సహా అన్ని సామాజిక వర్గాలను స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనేలా ప్రేరేపించిన ప్రఖ్యాన సూత్రాలు ఇది.

గాంధీజీ బాల్య జీవితం: గాంధీగారు, కరంచంద్ గాంధీ మరియు పుతలీ బాయి అను దంపతులకు 1869లో పోరుబందర్ లో అక్టోబర్ 2వ లేదీన జన్మించారు. అతని తండ్రి పోరుబందర్ మరియు రాజ్‌కోట్ ప్రావిన్సులకు (రాజ్యాలకు) దివాన్ (ముఖ్యమంత్రి). తని తల్లి చాలా పవిత్రమైన భక్తి విశ్వాసాలు గలస్త్రీ. గాంధీజీ యొక్క నైతిక విలువలు ప్రధానంగా ఆయిన తల్లి ద్వారానే పెంపొందింపబడ్డాయి.

మహాత్మా గాంధీని మనం ప్రేమగా ''బాపు'' అని స్మరించుకొంటాం. భారతదేశ జాతీయ పోరాటంలో వారు ప్రధాన నాయకుడైనాడు. అంతేగాక శోషణ, అంటరాని తనం నిర్మూలన మరియు హిందూ–ముస్లిం సామారస్యానికి తనను పూర్తిగా అంకితం చేసుకున్నారు. వారి నేతృత్వంలోని రాజకీయ పోరాటం యొక్క ఆ కాలాన్ని ''గాంధీయుగం'' (సా.శ. 1919–1947) అని పిలువబడింది.

గాంధీజీగారి జీవనం మీద ప్రభావం చూపిన ప్రముఖ గ్రంథాలేవనగా భగవద్గీత, జాన్ రస్కిగారి 'చివరి వరకు' (unto this last), లియో బాల్‌స్టాయ్ గారి ''నీ అంత రంగమే'' దేవుని రాజ్యం' (The Kingdom of God within you) మరియు సత్యహరిశ్చంద్ర నాటకం.

దక్షిణ ఆఫ్రికాలో గాంధీజీ:

గాంధీజీ ప్రాథమిక విద్యాభ్యాసం పోరుబందరలో పూర్తియింది. అతను తన ఉన్నత విద్యకోసం ఇంగ్లండుకు వెళ్ళాడు. అతను బ్రిటన్‌లో 'లా' డిగ్రిని పొందాడు. అతను సా.శ. 1891లో భారత దేశానికి తిరిగి వచ్చాడు. తరువాత ముంబై మరియు రాజకోట్‌లలో తన అభ్యాసాన్ని ప్రారంభించాడు. ప్రారంభంలో అతని న్యాయవాద అభ్యాసం విజయవంతం కాలేదు. కొంతకాలం తర్వాత అతను దాదా అబ్దుల్లా అనే

NOT TO BE PUBLISHED @KTBS

కంపెని యొక్క ఆహ్వానం పై న్యాయ సలహాదారుగా దక్షిణాఫ్రికాకు వెళ్ళాడు. అక్కడ అతను సత్యాగ్రహం మరియు అహింసను ఉపయోగించి దక్షిణ ఆఫ్రికాలోని భారతీయులకు జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడాడు. దక్షిణాఫ్రికాలో అతని ప్రయోగాలు, అతని నైపుణ్యాలు, సున్నితత్వాన్ని మెరుగు పరచాయి. నేడు గాంధీజి గారి వ్యతిలేక పద్ధతి 'గాంధీగిరి'గా ప్రాచుర్యం పొందింది.

దక్షిణాఫ్రికాలోని భారతీయులు ద్వితీయశ్రేణి పౌరులుగా జీవించడం చూసి గాంధీజీ దిగ్భ్రాంచి చెందారు. వర్ణవివక్ష సిద్ధాంతాన్ని వ్యతిరేకించారు. సత్యాగ్రహం మరియు అహింసా మార్గాలను ఉపయోగించడం ద్వారా జాతి వివక్షతను మార్చడంలో అతను గణనీయమైన విజయాన్ని సాధించారు.

సత్యాగ్రహం అనే పదం రెండు సంస్కృత పదాలలో కూడి ఉంది. 'సత్యం' అంటే నిజం, 'ఆగ్రహ' అంటే ఒప్పించడం. ''సత్యాగ్రహం' యొక్క అర్థం సత్యం వైపు నిలబడటం అని అర్థం.

కార్యాచరణం: దక్షిణాఫ్రికాలో గాంధీజీ గారు చేపట్టిన సత్యాగ్రహం మరియు అహింసాత్మక ఆందోలనల గురించి మరింత సమాచారాన్ని సేకరించండి.

© DRTS NOT TO BE REPUBLISHED

సా.శ. 1915లో భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత సా.శ. 1916లో గాంధీజీ సబర్మతీ ఆశ్రమాన్ని స్థాపించారు. తన రాజకీయ గురువు గోపాలకృష్ణ గోఖలే సలహా మేరుకు అతను దేశం మొత్తాన్ని పర్యటించారు. భారతీయుల దయనీయమైన జీవితాన్ని అర్థం చేసుకున్నారు. ఇది మొదటి సామాజిక అనుభవం. ఈ విధంగా గాంధీజీ భారతదేశంలోని సామాజిక నిర్మాణం గురించి తెలుసుకోవడం ప్రారంభించారు.

ప్రారంభ రాజకీయ జీవితం:

భారత స్వాతత్ర్య పోరాట చరిత్రలో సా.శ. 1919వ సంవత్సరం మైలుగాయిగా పరిగణించబడుతుంది. గాంధీజీ రాజకీయ రంగ ప్రవేశం జరిగిన సంవత్సరం ఇది. శక్తిలో బ్రిటిష్ వారిని భారతదేశం నుండి తరిమి వేసేసత్యాన్ని గ్రహించాడు. సా.శ. 1919లో గాంధీజి రోవల్ట్స్ ఆక్ట్ మరియు జలియన్ వాలాబాగ్ మారణకాండకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనను నిర్వహించడం పరిగణనలోనికి తీసుకుంటే ఇది సరైన వైఖరి. అంతేకాకుండా ఖిలాఫల్ ఉద్యమానికి నాయకత్వం వహించాడు. ఆ సమయంలో హిందూ ముస్లింల మధ్య సామరస్యాన్ని తీసుకు రావడం అతని ప్రధాన లక్ష్యం.

ఖిలాఫత్ ఉద్యమం అంటే ఏమి?

తుర్కిష్ సామ్రాజ్యం ఖలీఫ్ పాలనలో ఉంది. ఖలీఫ్ తమ మత నాయకుడని ముస్లింలు నమ్ముతారు. మొదటి ప్రపంచ యుద్ధంలో టర్కి ఇంగ్లాండుతో పోరాడి ఓడిపోయింది. అరేబియా, జోర్డాన్, ఇరాక్ మరియు టర్కిష్ సామ్రాజ్యంలో భాగమైన ఇతర ప్రాంతాలు స్వతంత్రమయ్యాయి. సా.శ. 1919లో కమల్‌పాషా అనే నాయకుడు సింహాసనాన్ని బలవంతంగా తిరస్కరించారు. భారతీయ ముస్లింలు ఖలీఫ్‌కి మద్దతునిచ్చి బ్రిటిష్‌కు వ్యతిరేకంగా పోరాడారు. ఈ ఉద్యమాన్ని ఖిలాఫత్ ఉద్యమం అని పిలుస్తారు. బ్రిటిష్ ప్రభావం నుండిభారతీయ ముస్లింలను విముక్తి చేయడానికి ఇదొక సువర్ణ అవకాశమని గ్రహించి గాంధీజీ ఈ ఉద్యమ నాయకత్వాన్ని అంగీకరించారు. మహమ్మద్ అలీ మరియు షాకత్ అలీ అనే ఇద్దరు సోదరులు (అలీ బ్రదర్స్) ఈ ఉద్యమానికి నాయకులు.

సహాయ నిరాకరణోద్యమం (సా.శ. 1920–22)

గాంధీజీ నాయకత్వంలో 1920లో సహాయ నిరాకరణోద్యమం ప్రారంభమైనది. సహాయ నిరాకరణతో పాటు బ్రిటిష్ వారికి స్వరాజ్యం ఇచ్చేలా బలవంతం చేయాలని గాంధీజీప్రజలను కోరారు. ఈ ఆందోళన కారణంగా కోర్టు, విద్యా సంస్థలు, అసెంబ్లీ ఎన్నికలు మరియుబ్రిటిష్ వస్తువులు బహిష్కరించ బడ్డాయి. దీనికి తోడు ప్రభుత్వం కార్యక్రియాలను బహిష్కరించి, ప్రభుత్వం ఇచ్చిన అవార్డులను, బిరుదులను వాపస్ చేశారు. స్వాతంత్ర్యపోరాటాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్ళేందుకు గాంధీజీ సానుకూల కార్యాచరణ రూపొందించారు. ఆ కార్యాకలాపం అంటరానితనాన్ని తొలగించి, హిందూ ముస్లిం ఐక్యతను పెంపొందించాల్సిన అవసరాన్ని నొక్కిచెపుతుంది.

ఈ కాలంలో ప్రముఖ నాయకులు సి.ఆర్. దాస్, మోతిలాల్ నెహ్రూ, వల్లభాయ్ పటేల్, సుభాష్ చంద్ర బోస్ మరియు అనేక మంది స్వాతంత్ర్య ఉద్యమంలో చేరారు. అహింసామరియు శాంతియుత సత్యాగ్రహానికి ఆకర్షతులై సమాజంలోని అన్ని వర్గాలు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. ఈ ఉద్యమంలో విద్యార్థులు, మహిలలు, మరియు కార్మికులు ఉన్నారు. ఇది భారతీయులకు కొత్తన అనుభవం. రవీంద్రనాథ్ ఠాగూర్ మరియు గాంధీజీ వరునగా తమ 'నైట్‌హుడ్' మరియు 'కేసరి ఇ హిద్' చిరుదులను తిరస్కరించారు. ఈ తరుణంలో బ్రిటిష్ ప్రభుత్వం ఆందోళనలను అణచివేసేందుకు హింసాత్మక మార్గాలను ఉపయోగించడం ప్రారంభించింది. ఉత్తర

© KSBS NOT TO BE REPUBLISHED

ప్రదేశ్‌లోని చౌరి చౌరా ప్రాంతులో (సా.శ. 1922) ఒక బృందం కాల్పులు జరిపి 22 మంది పోలీసుల ను సజీవ దహనం చేశారు. గాంధీజీ ఈసంఘటనను పోలీసులను సజీవదహనం చేశారు. గాంధీజీ ఈ సంఘటనను తీవ్రంగాఖండించారు. మరియు ప్రజలు హింసాత్మక మార్గాలను అనుసరిస్తున్నందుకు చాలా అసంతృప్తి చెందారు. తను తన అనుసరిస్తున్నందుకు చాలా అసంతృప్తి చెందారు. తను తన సహాయ నిరాకరణోద్యమాన్ని ఉపసంహరించుకున్నాడు.

గాంధీజీగారి ప్రముఖ గ్రంథాలు మరియు పత్రికలు


'సత్యంతో నా ప్రయోగాలు, హింద్ స్వరాజ్, దక్షిణాఫ్రికాలో సత్యాగ్రహం, మొదలగునవి గాంధీజీగారి గ్రంథాలు. 'హరిజన' మరియు 'యంగ్ ఇండియా'లు వీరు సంపాదకులుగా పనిచేసిన వార్తాపత్రికలు.

సహాయ నిరాకరణోద్యమం స్వాతంత్ర్యం పొందడంలో విఫలమైనప్పటికీ, ఇది బ్రిటిష్ ప్రభుత్వానికి భారత ప్రజల యొక్క మొదటి గుణపాఠం. ఈ విధంగా జాతీయ భావాలు దేశంలోని ప్రతి మూల మూలకు వ్యాపించారు. గాంధీజీ సా.శ. 1924 మరియు సా.శ. 1929 మధ్య కాలంలో ఖాదీకి ప్రాచుర్యం కల్పించడంలో మరియు హరిజనుల జీవితాలను మెరుగు పరిచేందుకు కృషి చేయడంలో నిమగ్నమయ్యారు. సి.ఆర్. దాస్ మరియు మోతిలాల్ నెహ్రూ వంటి ఇతర నాయకుల నాయకత్వంలో జాతీయ పోరాటం కొనసాగింది.

© KLEIS NOT TO BE REPUBLISHED

మోతిలాల్ నెహ్రూ నివేదిక (సా.శ. 1927)

అన్ని వర్గాలను సంతృప్తిపరచే రాజ్యంగాన్ని రూపొందించాలని బ్రిటిష్ వారు భారతీయులను సవాలు చేశారు. భారత సర్వ సభ్య సమావేశంలో మోతీలాల్ నెహ్రూ అధ్యక్షతన ఒక కమిటిని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ బ్రిటిష్ వారిని ఆశ్చర్య పరచే రాజ్యాంగాన్ని రూపొందించింది. ఈ రాజ్యాంగం బ్రిటిష్ పాలనలో స్వతంత్ర భారతానికి ఒక స్థానాన్ని సూచించింది. ఇది స్వయం పాలనకు బ్రిటిష్ వారి పాలనా అధీనంలో అనుమతిస్తుంది మరియు చివరికి పూర్తి స్వేచ్ఛను పొందాలనే భారతీయ ప్రజల కోరికను కూడా వ్యక్తీంచేసింది.



మోతిలాల్ నెహ్రూ

సైమన్ కమిషన్ (సా.శ. 1928)

సహాయ నిరాకరణ ఉద్యమం నిలిపి వేయడంవల్ల రాజకీయ పోరాటం తాత్కాలికంగా తన తీవ్రతనుకోల్పోయింది. దేశంలోని వివిధ ప్రాంతల్లో సా.శ. 1919 సంస్కరణ ప్రభావాలను అధ్యయనం చేయడానికి మరియు నివేదికను సమర్పించడానికి బ్రిటిష్ ప్రభుత్వం భారతీయులు సైమన్ కమిషన్‌ను 'వెనక్కి వెళ్ళు' అని అరవడం ద్వారా బహిష్కరించారు. లాహోర్‌లో జరిగిన ప్రజా ప్రదర్శన హింసాత్మకంగా మారింది. లాఠీ చార్జిలో లాలా లజపతిరాయ్ గాయ పడ్డారు మరియు తరువాత మరణించారు. సా.శ. 1919 అతని త్యాగం భారత ప్రజల సహనం బద్దలు చేసింది.



సైమన్ కమిషన్ యొక్క బహిష్కరణ దృశ్యం

భారతదేశం నుండి బ్రిటిష్ వారికి పంపడం గురించి లాలా లజపతి రాయ్ చెప్పిన మాటలు – ''నా శరీరం పై లాఠీ దెబ్బలు, బ్రిటిష్ వారి శవ పేటికల్లోని మేకులు''.

సంపూర్ణ స్వరాజ్యం (సా.శ. 1929)

కాంగ్రెస్ లోని యువతకు ప్రాతినిధ్యం వహించే నాయకురైన జవహర్‌లాల్ నెహ్రూ మరియు సుభాష్ చంద్రబోస్‌లు – నెహ్రూ నివేదిక లో చర్చించిన 'బ్రిటిష్ వారి అధీనంలో స్వయం పాలన' అనే అంశాలను ఆ మోదించ లేదు. పర్యవసానంగా వారు సా.శ. 1929లో లాహోర్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో సంపూర్ణ స్వాతంత్ర్య ప్రకటనకు మద్దతు ఇచ్చారు. దీనవల్ల జనవరి 26, సా.శ. 1930ని పూర్ణ స్వరాజ్ దినంగా పరిగణించాలని లాహోర్ సమావేశంలో నిర్ణయించారు. దీని కారణంగా స్వతంత్ర భారత రాజ్యాంగం జనవరి 26, సా.శ. 1950న ఆమోదించ బడింది మరియు అనుసరించ బడింది.

© KVBS NOT TO BE REPUBLISHED

శాసనోల్లంఘన ఉద్యమం:



దండి యాత్ర యొక్క దృశ్యం

శాసనోల్లంఘన ఉద్యమం సా.శ. 1930, మార్చి 12న చారిత్ర దండి యాత్రలో ప్రారంభమైనది.ఈ ఉద్యమంలో గాంధిగారు సబర్మతి ఆశ్రమం నుండి 375 కి.మీ. దూరంలో గల డిల్లీకి 78 మద్దతుదార్లతో నడిచి ప్రయాణించారు. బ్రిటిషువారి పన్ను వ్యవస్థకు వ్యతిరేకంగా భారతీయులచే అప్పుడు ఉత్పత్తి చేయించడమే ఈ ఉద్యమం యొక్క ముఖ్యలక్ష్యం.

ఈ ఉద్యమం అతి త్వరగా దేశమంతా వ్యాపించింది. ఈ ఉద్యమంలో పాల్గొన్న భారతీయులందరూ ఆందోళనలల్లో పాల్గొని వివిధ వస్తువుల కొనుగోలును బహిష్కరించారు. స్వదేశీ ఖాదీ వస్త్రాలనే వాడడానికి ప్రోత్సహించారు. మాదక ద్రవ్యాలైన విస్కీ సారాయి, బ్రాందీ మొదలైన వాని తయారీని వ్యతిరేకించారు. చాలామంది అరణ్య సత్యాగ్రహాల్లో పాల్గొన్నారు. భారతీయ ఆందోళన కారులందరూ పన్ను వ్యవస్థను బహిష్కరించారు. భారతదేశమంతా ''అంకోలా ఉప్పు సత్యాగ్రహం'' ప్రముఖ పాత్ర వహించింది.

అదే సమయంలో ఉత్తర వాయవ్య భారతదేశంలో ''ఫ్రాంటియర్ గాంధీ''గా పేరు మోసిన ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్ ''ఖుదాయ్ ఖద్మత్గర్'' (దేవుడి సేవకులు) అనే సంస్థను స్థాపించారు. నాగాలాండ్‌లో 13 సంవత్సరాల యువరాణి ''క్వీన్ గాయ్‌డిల్యూ'' బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా తిరుగు బాటు చేసింది. అలా బ్రిటిష్ ప్రభుత్వం భారతీయులకు రాజకీయ రాయితీలను ఇవ్వడానికి ముందుకు రావలసి వచ్చింది.

© TSTBS NOT TO BE REPUBLISHED

రౌండ్ టేబల్ సమావేశాలు (సా.శ. 1930–32)

దండి యాత్ర తరువాత బ్రిటిష్ ప్రభుత్వం రౌండ్ టేబల్ సమావేశాలు లంటన్‌లో ఏర్పాటు చేసింది. రెండవ రౌండ్ టేబల్‌న సమావేశాలను కాంగ్రెస్ పార్టీ మరియు గాంధీజీగారు పాల్గొన్నారు. భారతీయ రాజకీయ సమస్యలను పరిష్కరించుటకు విఫలమైన కారణం వల్ల ఈ సమావేశాలు విఫలమయ్యారు.

సా.శ. 1935 లో బ్రిటిష్ ప్రభుత్వం, భారతదేశ పాలనలో భారతీయులను కూడా సమాన భాగస్వాములను చేస్తూ (గవర్నమెంట్ ఆఫ్ ఇండియన్ ఆక్ట్) భారత ప్రభుత్వ చట్టంను తీసుకొచ్చింది.

క్విట్ ఇండియా ఉద్యమం (సా.శ. 1942)

క్రిప్స్ మిషన్ విఫలమవ్వడంలో భారతీయులను కోపోద్రిక్తులను చేసింది. సా.శ. 1942, ఆగస్ట్8న గాంధీగారు కాంగ్రెస్ మహాసభను ముంబయ్ లో ఏర్పాటు చేశారు. అక్కడ క్విట్ ఇండియా (భారతదేశాన్నా వదిలిపో) అనే తీర్మానాన్ని స్పష్టం చేసారు. భారతీయ లందరికీ ''విజయమో వీర స్వర్గమో'' అనే నినాదాన్ని ఇచ్చారు. దీనిలో ప్రక్క రోజే గాంధీగారిని, తదితరులని బ్రిటిష్ ప్రభుత్వ అరెస్ట్ చేసింది.

గాంధీజీగారు కారగారంలో బందీ అయిన విషయం తెలిసి దేశమంతా ఆందోళనలు ప్రారంభమయ్యాయి. విద్యార్థులు కళాశాలనను, బహిష్కరించారు. పోలీస్ స్టేషన్ లపై, పోస్ట్ ఆఫీసుల పై, రైల్వే స్టేషన్ లపై దాడులు సంభవించాయి. విద్యార్థులు, కార్మికులు, రైతులు ఈ తిగురుబాటులను ప్రోత్సాహించారు.

TO BE REPUBLISHED @RTS





క్విట్ ఇండియా ఉద్యమంలో అసంఖ్యాకంగా పాల్గొన్న భారత ప్రజానీకం.

ఉత్తర ప్రదేశ్‌లోని బలియా, బెంగాల్‌లోని తామ్లుక్‌లో ముంబయ్‌లోని ససతారాలో, మరి భారతదేశ ఇతర ప్రాంతాల్లో తిరుగుబాటుదారుల సమాంతరంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసారు. ఆ సమయంలో కర్నాటకలోని శివమొగ్గ జిల్లాలోని, ఈ సూరు గ్రామం మొదటి సారి స్వతంత్ర గ్రామంగా ప్రకటించుకుంది.

క్విట్ ఇండియా ఉద్యమం కూడా, భారతదేశ రాజకీయ లక్ష్యాలను సాధించుటలో విఫలం అయ్యింది. కొని ''స్వాతంత్రత్య పోందడం'' అనే భారతీయుల సందేశం మాత్రం స్పష్టంగా నిర్ణయమైనది. ఇది ''గాంధీకి యుగంలో భారతీయ యొక్క ప్రధాన ఉద్యమం అయినది.

గాంధీజీ గారిపై ఐన్‌స్టీన్ పరిశీలనలు: ప్రపంచంలో కొత్త తరాలు వస్తుంటాయి. కానీ గాంధీజీగారి వంటి ఉన్నత వ్యక్తిత్వం గల ప్రజలు మళ్ళీ పుట్టడం చాలావరకు అసంభవం. ఇలాంటి వ్యక్తిత్వం గల మనిషి ఇలా నడిచాడు అని నమ్మడం కూడా సాధ్యం కాదు.


సమాజ వాదులు



జవహర్‌లాల్ నెహ్రూ



జయప్రకాశ్ నారాయణ



ఆచార్య నరేందర్ దేవ్

© KTBS NOT TO BE REPUBLISHED

సా.శ. 1930 దశకంలో సామాజికవాదం అనే ఆలోచన కాంగ్రెస్ యొక్క అంతరంగికంగా, బహిరంగంగా బయల్దేరింది. సా.శ. 1934లో కాంగ్రెస్ సంప్రదాయంలో ప్రత్యేక సమాజ వాదుల గుంపు ఉద్భవించింది. సమాజ వాదుల్లో చాలామంది ఈ భారత దేశపు యువకులు. అతి తక్కువ సమయం లో ఇది 'కాంగ్రెస్ సమాజవాద పార్టీ'గా ఏర్పడినది. జయప్రకాశ్ నారాయణ దీనికి జనరల్ సెక్రటరీగా ఉండినారు ఆచార్య నరేంద్ర దేవ్ గారు కూడా దీని యొక్క ప్రముఖ నాయకులు. దీని యొక్క ఇతర ప్రముఖ నాయకులు జవహర్ లాల్ నెహ్రూ

మరియు సుభాష్ చంద్ర బోస్. నెహ్రూగారు తాను సమాజవాది అని గుర్చించుకున్నా అతను గాంధీగారి సిద్ధాంతాలనే ఎక్కువ పాటించారు. సమాజ వాదుల, రైతులు, కార్మిక సంస్థలను నెలకొల్పి, అట్టడుగు వర్గాల వారికోసం పోరాడారు. జయ ప్రకాశ్ నారాయణ, రామ మోహన్ లోహియ, అరుణ ఆసిఫ్ అలి మరి ఇతర సమాజవాద నాయకులు క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జనాదారణ పొందిన నాయకులయ్యారు.

జయప్రకాశ్ నారాయణ (జె.పి.):

జయప్రకాశ్ నారాయణ గారు బీహార్ సా.శ. 1902 లో జన్మించారు. వీరు ఉన్నత చదువులు ఏడు సంవత్సరాలు వివిధ అమెరికా విశ్వవిద్యాలయం ల్లో అభ్యసించారు. అమెరికాలో చదివేటప్పుడు ఈయన సమాజవాదం గురించి తెలుసుకున్నారు. భారత దేశానికి తిరిగి వచ్చాక జవహార్‌లాల్ నెహ్రూగారి సలహాపై వీరు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈయన కాంగ్రెస్ సమాజవాద పార్టీని సా.శ. 1934లో స్థాపించారు. వీరు సా.శ. 1941వ సంవత్సరంలో అరెస్ట్ అయ్యి హరాకిబాగ్ జైలులో ఉంచబడ్డారు. తరువాత సంవత్సరం ఆయన ఆ జైలు నుండి తప్పించుకుని రహస్య స్థలంలో దాచుకుని అక్కడి నుండే క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నాడు. తదనంతరం మారువేషంలోనే భారత దేశం అంతా ప్రయాణించాడు. మళ్ళీ సా.శ. 1944లో అరెస్ట్ చేయబడి లాహోరు జైలులో బందీ అయ్యాడు. తరువాత కొద్ది రోజులకు విడుదల చేయబడ్డాడు.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భూదాన్ ఉద్యమంలో జయప్రకాశ్ నారాయణ తనను గురించి తానే ఆచార్య వినోభ భావేగారికి పరిచయం చేసుకుని, బయలు పరిచారు. సా.శ. 1970లో భారతదేశం రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా తీవ్రమైన అలిజడికి లోనయ్యింది. సా.శ. 1975లోని అత్యవసర పరిస్థితి భారతదేశపు రాజకీయ పటాన్నే మార్చివేసింది. అవినీతి ఒక తీవ్రమైన చర్చా విషయం అయినది. సా.శ. 1974లో చురుకుగా మారుతున్న రాజకీయాల్లో వీరు చేరి "Total Revolution టోటల్ రెవల్యూషన్" అనే అందోళను స్థాపించారు. ఈ ఉద్యమం ఫలితంగా జనతా పార్టీ సా.శ. 1977లో ఎన్నికైనది. తరువాత అంతర కలహాల కారణంగా జనతా పార్టీ చీలిపోయినప్పుడు. తరువాత వీరు సా.శ. 1979లో చనిపోయారు. ప్రేమతో ప్రజలు ఇతనిని 'లోకనాయక్' అని పిలిచేవారు.

NOT TO BE REPUBLISHED @KTBS

గిరిజనుల మరియు రైతుల ఉద్యమాలు:

గిరిజనులు ప్రముఖంగా రైతులు. వీరు వ్యవసాయ రంగంలో అనేక బాధలు పడి అనేక ఆందోళనలు జరుపుట వలన వీరి హోరాటాన్ని కూడా రైతుల పోరాటాల్లో భాగంగా బ్రిటిషు వారు పరిగణించారు. రైతులు బ్రిటిషు పాలనలో చాలా బాధలు పడ్డారు. వీరు ప్రభుత్వంతో, భూస్వాముల చేత, మధ్యవర్తుల చేత, స్థానిక వర్తకుల చేత మరియు అధికారుల చేత చాలా పూర్తిగా దోచుకోబడ్డారు. వారి దయనీయ పరిస్థితి వారిని భూస్వాములపై, ప్రభుత్వం పై తిరగబడేలా చేసింది.

బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా చాలా ధైర్యంతో పోరాడిన వారిలో భారతీయ రైతులు మొదటి వారు. వారి చాలా పోరాటాల్లో వచ్చి స్థానిక భూస్వాములుగా మారిన వారు, ధనవంతులైన గుత్తిక దారులు, క్రిష్టియన్ మిషనరీలు వీరి ప్రబల శత్రువులు. ఆది వాసులపోరాటంలో హింస, రక్తపాతం ప్రముఖ లక్షణం. తిరుగుబాటు చేసిన గిరిజనుల్లోని ముఖ్య గుంపులు – కోల, సంతల, ముండ, మరియు నాగ. వీరి యొక్క పోరాటాల ఫలితం, వారి గుంపు/సంఘం నుండి నాయకుడు ఉద్భవించడం.

19వ శతాబ్దంలో రైతులు వారి కోపాన్ని పోరాటాలు, తిరుగుబాటుల మూలంగా వ్యక్తపరచారు. 20వ శతాబ్దంలో రాజకీయ శక్తుల రక్షణాను పొంది వీరు స్వాతంత్ర్య ఉద్యమాల ద్వారా వారి బలాన్ని పెంచుకున్నారు.

చంవీరన్ ఆందోళన, ఖేడ (ఖైరా), బార్డోలి, బెంగాల్ యొక్క ఇండిగో రైతుల ఆందోళన, మాపిళ్ళై తిరుగుబాటు, రైతుల ఆందోళనల్లో ముఖ్యమైనవి. వీనిలో మూడింటి గురించి నేర్చుకుందాం.

© SCERT NOT TO BE REPUBLISHED

చంపారన్ , ఖేడా మరియు మాపిళ్ళై తిరుగుబాట్లు:

చంపారన్: బ్రిటిషుల వ్యతిరేకంగా చంపారన్ రైతుల అసంతృప్తి, పోరాటం ఒక దీర్ఘ చరిత్ర. బ్రిటిషర్లు బలవంతంగా ఇంటి మొక్కలను (పంట) నాటమని ఒత్తిడి, చేయడం ఈ పోరాటం యొక్క ముఖ్య కారణం. గాంధీజీ గారు సా.శ. 1917లో చంపారాన్ సత్యాగ్రహాన్ని మొదలుపెట్టారు. చివరకు ఈ ఉద్యమంతో సమస్య తృప్తికరంగా పరిష్కరించబడినది. తరువాత బాబు రాజేంద్ర ప్రసాద్ గారు ఈ ఉద్యమానికి నాయకుడు అయ్యాడు.

ఖేడా రైతుల పోరాటం: ఖేదా గుజరాత్‌లో ఒక ప్రముఖ జిల్లా సా.శ. 1918లో ఖేదాలోని రైతులు పంటల వైఫల్యం వల్ల చాలా తీవ్రంగా ఆర్థికంగా దెబ్బతిన్నారు, దీనివల్ల వారు బ్రిటిష్ ప్రభుత్వాన్ని పన్నులు చెల్లించి తీరవలెనని ఒత్తిడి చేసింది. ఫలితంగా ఖేదాలో పోరాటం మొదలైంది. గాంధీగారు ఈ పోరాటానికి మద్దతు ఇచ్చి, రైతులను పన్నులు కట్టవద్దని కోరారు. చివరికి బ్రిటిష్ ప్రభుత్వం తన నిలువును మార్చుకుని, కేవలం పన్నులు కట్టగలిగిన రైతులు మాత్రం పన్నులు కట్టేలా ఆదేశించడం వల్ల గాంధీజీ గారు సత్యాగ్రహాన్ని విరమించుకున్నారు. ఈ పోరాటం నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు నాయకుడిగా ఉద్భవించారు.

మాపిళ్ళై తిరుగుబాటు: రైతుల పోరాటాల్లో మలబార్ లో జరిగిన మాపిళ్ళై తిరుగుబాటు సా.శ. 1921 చాలా ప్రసిద్ధి చెందింది. మలబార్ ముస్లింలను మాపిళ్ళైస్ (మాప్లాస్) అని అంటారు. వీరు వ్యవసాయం లోనే కాక టీ, కాఫీ తోటల్లో కార్మికులుగా కూడా పనిచేసేవారు. చాలామంది రైతులు ఒప్పందపై వ్యవసాయం చేసేవారు. భూమి యొక్క ఒప్పందపు రేటు నిరంతరం పెంచుటవల్ల, ఈ తిరుగుబాటు సంభవించింది. పైగా ఖతీప్సత ఉద్యమం వీరికి ఉత్తేజాన్ని బలాన్ని ఇచింది. స్థానిక మాపిళ్ళై నాయుకులే ఈ తిరుగుబాటుకు కారణం. వీరు స్థానికి భూస్వాముల ఇండ్లను కాల్చి, హింసాచారంతో తిరుగుబాటు చేసి వారి వస్తువులను దోచుకున్నారు. ఈ హింసను నివారించడానికి బ్రిటిష్ ప్రభుత్వం దక్షిణ మలబార్‌లో సైనిక పాలనను విధించింది. అతి తక్కువ సమయంలోనే ఈ తిరుగుబాటు మతపరమైన, జాతి పరమైన సమస్యగా మారింది. కొద్ది రోజులు తరువాత ఇది దీని బలాన్ని పోగొట్టుకుంది.

మహిళా స్వాతంత్ర్య యోధురాళ్ళు

రాణి అబ్బక్క దేవి:

గాంధీకి పూర్వం స్వాతంత్ర్య పోరాటంలో కిత్తూరు రాణి చెన్నమ్మ, కెళది చిన్నమ్మగారి వరుసలో నిలబడెడి మరొక మహిళ ''రాణి అబ్బక్కదేవి''. ఆమె చౌట వంశానికి చెందినవారు. ఆమె చిన్నాన్నగారైన ''తిరుమల రాయలు'' అబ్బక్కదేవికి యుద్ధతంత్రాలలో శిక్షణనిచ్చిన తరువాత ఉళ్ళాలకురాణిగా అధికారంలోనికి తెచ్చారు. అబ్బక్క మంగళూరుకు చెందిన ''భంగ'' ప్రాంతపు లక్ష్మప్ప అరసు (రాజును వివాహమాడారు. అయితే, వారి వైవాహిక జీవనం చాలాకాలం నిలవలేదు.



రాణి అబ్బక్క దేవి

NOT TO BE REPUBLISHED © KTRS

అందువలన ఉళ్ళాలకు వెను తిరిగింది. పోర్చుగీసువారు అబ్బక్కకు కప్పం ఇవ్వమని ఒత్తిడి చేసినప్పుడు ఆమె తిరస్కరించింది. దాని పరిణామంగా సా.శ. 1555లో పోర్చుగీసువారు 'రాణి' మీద యుద్ధం ప్రకటించారు. ఆ యుద్ధంలో అబ్బక్క విజయం సాధించింది. తరువాత సా.శ. 1568లో పోర్చుగీసువారు ''ఆంటోనియోమోరహ'' అను వైస్రాయ్ నేతృత్వంలో ఉళ్ళాలలోనికి ప్రవేశించారు. రాణి అక్కడినుండి తప్పించుకొని 200మంది సైనికులతో పోర్చుగీసువారి సైన్యం మీద ఎదురుతిరిగింది. జనరల్ 'పెక్సెట్' ఈ యుద్ధంలో మరణించారు. పోర్చుగీసువారి సైనికులను కారాగారంలో బంధించారు. కొనసాగిన మరొక యుద్ధంలో పోర్చుగీసువారి అడ్మిరల్ 'మాస్కారెన్స్' ఉళ్ళాల సైనికుల చేతిలో మరణించాడు రాణి అబ్బక్క పోర్చుగీసువారిని మంగళూరు కోటను, వదిలి వెళ్ళిపోవాలని ఒత్తిడి చేసింది. అయితే, పోర్చుగీసువారు పదే-పదే ఉళ్ళాల సంపదకు ఆకర్షితులై యుద్ధం ప్రకటిస్తూనే ఉండేవారు. అప్పక్క సా.శ. 1570లో బీజాపూర్ సుల్తాన్ మరియు కల్లికోటకు చెందిన జామోలిన్‌తో మైత్రి ఒప్పందం చేసుకున్నారు. జామోరిన్ దొర(రాజు)గారి దండనాయకుడైన (సైన్యాధ్యక్షుడు) ''కుల్పిపూకర్ మార్కర్'' అబ్బక్కదేవి పరంగా యుద్ధంచేసి మంగళూరు కోటను వశపరచుకొని వాపసువచ్చేటప్పుడు పోర్చుగీసువారి చేతిలో చంపబడ్డాడు. అబ్బక్కదేవి భర్తమైన లక్ష్మరసుని సహాయంతో పోర్చుగీసువారు అబ్బక్కదేవిని యుద్ధంలో ఓడించి కారాగారంలో పెట్టారు. అబ్బక్క కారాగారంలోనే మరణించింది.

రాణి అబ్బక్క జ్ఞాపకార్థం మంగళూరుకు సమీపంలోని ఉళ్ళాలలో 'వీరరాణి అబ్బక్క ఉత్సవం' ఆచరిస్తున్నారు. సాహస సాధనం చేసిన మహిళలకు వీరరాణి అబ్బక్క ప్రశస్తి ఇస్తారు. అదేవిధంగా 15-01-23న రాణి అబ్బక్కగారి భావచిత్రం (ఫోటో)గల తపాలా కవర్‌ను భారతీయ తపాలా శాఖ విడుదల చేసింది.

బళ్ళారి సిద్ధమ్మ (సా.శ. 1903-1981)

బళ్ళారి సిద్ధమ్మ ఇప్పటి హావేరి జిల్లాలోని దుండసీ గ్రామంలో సంప్రదాయ కుటుంబంలో సా.శ. 1903లో జన్మించింది. ఆమె తండ్రి పేరు ''కొట్టెగె బసటప్ప'' అతడు వ్యతిపరంగా వ్యాపారస్తుడైనప్పటికీ స్వాతంత్ర్యోద్యమం

©KTBS NOT TO BE REPUBLISHED

గురించి ఉత్సాహం కలిగియుండేవారు. అతడు సిద్ధమ్మకు అప్పటి దినపత్రికలు మరియు వార్తాపత్రికలు తెప్పించి ఇవ్వడం వలన జాతీయవాద విషయాలు చదివి తెలుసుకునేవారు. స్వాతంత్ర్య యోధుడైన బళ్ళారి మురుగప్పను వివాహమాడటం కూడా ఆమె స్వాతంత్ర్యోద్యమంలో పూర్తిగా పాల్గొనడానిక కారణమయింది. సా.శ. 1930వ దశకాబ్దం జరుగుతుండేది. అప్పడు ఎస్. నిజలింగప్ప, టి. సిద్ధ యోధులు అగ్రస్తానంలో ఉండేవారు. బళ్ళారి సిద్ధమ్మ సా.శ. 1938లో జరిగిన శివపుర కాంగ్రెస్ సమావేశంలో ఒక నెల రోజులు కారాగృహ శిక్ష అనుభవించింది. ప్రసిద్ధచెందారు. సంస్థానపు పత్రికలు సిద్ధమ్మగారి స్వాతంత్ర్య పోరాటం గురించిన నిజాయతీని మెచ్చి ప్రశంసించాయి. కారాగృహంనుండి విడుదలైన తరువాత సిద్ధమ్మ పూర్తిస్థాయిలో స్వాతంత్ర్యోద్యమంలో కొనసాగింది. తరువాత సా.శ. 1939లో చిత్రదుర్గ అరణ్య సత్యాగ్రహంలో పాల్గొన్నారు. దావణగెరె తాలూకాకు చెందిన ఆనగోడు మరియు మాయకొండ అరణ్య ప్రదేశాలలో ఈ తచెట్లు నరికెడి ఉద్యమంలో పాల్గొని 29-9-1939నుండి 08-09-1940వరకు జైలుశిక్ష అనుభవించారు. తరువాత సా.శ. 1942 నాటి క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. భారతదేశానికి స్వాత్రంత్ర్యం వచ్చినప్పుటికీ మైసూరు సంస్థానం భారతదేశ కూటమిలో చేర్చెడి.

నిర్ణయం ప్రకటించకప్పోడం వలన సా.శ. 1947లో అరమనె (రాజభవనం) సత్యాగంగా లేదా చలో మైసూరు. సత్యాగ్రహం ప్రారంభమైంది. ఆ ఉద్యమంలో బళ్ళారి సిద్ధమ్మ పాల్గొన్నారు. ఆ ఉద్యమం తరువాత మైసూరు రాజ్యం భారతదేశ కూటమిలో కలుపబడింది. దానితోపాటు సా.శ. 1947 అక్టోబర్‌లో నూతన ప్రభుత్వం కె.సి. రెడ్డిగారి నేతృత్వంలో ఉనికిలోనికి వచ్చింది. స్వాతంత్ర్యానంతరం దావణగెరె తాలూకా శాసన సభ్యురాలిగా సేవచేశారు. గ్రామీణ పేద మహిళల ఆరోగ్యం కాపాడటానికి మాతృ మందిరం'ను స్థాపించివారికి నూతన వెలుగునిచ్చారు. వారి ఈ సేవా కార్యానికి రాష్ట్రప్రభుత్వం రాగి తా(మ)పత్రాన్నిచ్చి గౌరవించింది. ఆవిధంగా బళ్ళారి సిద్ధమ్మగారు మైసూరు యొక్క స్వాతంత్రోద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని మహిళల గౌరవాన్ని పెంచారు.

© KTBS NOT TO BE REPUBLISHED

కమలాదేవి చటోపాధ్యాయ (సా.శ. 1903–1988)



కమలాదేవి చటోపాధ్యాయం

కమలాదేవి చటోపాధ్యాయ సా.శ. 1903 ఏప్రిల్ 3న మంగళూరులోని ఒక సంపన్న కుటుంబంలో జన్మించారు. తండ్రిపేరు ధారేశ్వర అనంతరాయలు తల్లిపేరు గిరిజాబాయి బ్రిటిష్ వలసవాద వ్యవస్థలో ఉన్నతాధికారిగా పనిచేశారు. ఆమెకు తన 14వ ఏటనే వివాహమయింది. కొద్దికాలంలో విడాకులయింది. ఉద్యోగంలోనున్న తండ్రిగారికి మద్రాసుకు బదిలీ అయినప్పుడు మద్రాసులో విద్య కొనసాగించింది తరువాత ఆంగ్లేయుల ప్రసిద్ధ లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో డిగ్రీని పొంది భారతదేశానికి వాపసువచ్చి సంఘ సంస్కరణలలో నిమగ్నమయింది ఆ సందర్భంలో కవి, సాహితీ వేత్త, నటుడు అయిన హరీంద్రనాథ చటోపాధ్యాయతో పరిచయం ఏర్పడింది తరువాత అతనిని పునర్వివాహం చేసుకొని కమలాదేవి చటోపాధ్యాయ అయింది.

@KTBS NOT TO BE REPUBLISHED

కమలాదేవి దేశరాజకీయాల్లో గుర్తింపుపొందిన కర్నాటకకు చెందిన బహుముఖ ప్రతిభావంత మహిళ ఆమె గాంధీజీ మరియు సరోజనీ నాయుడు గార్లకు ప్రభావితురాలై సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొనడానికి ప్రేరేపించింది. సా.శ. 1929లో అలహాబాద్ నగరంలో జాతీయ జెండా పట్టుకొని ప్రకటనలు కూస్తూ మెరవణికి(మార్చ్) బయలుదేరి బ్రిటిష్ దౌర్జన్యాన్ని ఖండించారు. లాహోర్ కాంగ్రెస్ సమావేశం నిర్ణయం ప్రకారం గాంధీజీవారు 12మార్చ్ 1930న తమ 78 అనుచరులతో సబర్మతి ఆశ్రమంనుండి దండికి చేరి మే6 న ఉప్పు తయారుచేయడం ద్వారా ఆంగ్లేయుల ఉప్పు చట్టాలను వ్యతిరేకించారు. ఆ సమయంలో దేశ ప్రజలు ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొనడానికి పిలుపునిచ్చారు. కమలాదేవి గాంధీజీగారిని కలిసి మహిళలు ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొనడానికి అనుమతి పొందారు కమలాదేవి మరియు అవంతిబాయి గోఖలేగారు ప్రథమ జట్టు మహిళలుగా ఉప్పు చట్టనోల్లింఘ ఉద్యమంలో పాల్గొన్నారు.

''గాంధీ ఉప్పను కొనండి. దీనివెల ఆరు నెలల శిక్ష'' అని చిప్పూ ఉప్పను అమ్మ ప్రసిద్ధి (దస్తగిరి) చింది యరవాడ జైలులో శిక్ష అనువించింది. శిక్ష అనుభవించి జైలునుండి విడుదలైన తరువాత కూడా బాంబెలోని గబాకాపురంలో స్వదేశీ వస్తువులను అమ్మారు' జాతీయ స్థాయిలో క్రాంగ్రెస్ సేవాదళంలోని మహిళా జట్టు బాధ్యతను వహించుకొని దేశమంతటా ప్రయాణించి మహిళా స్వయం సేవకులను నిర్వహించారు. బాంబె మరియు బోరివిలిలలో మహిళా స్వయం సేవక శిక్షణా శిబిరాలు ప్రారంభించారు. సేవాదళంలోని ఈ నిర్వహణా కార్యాచరణాలవలన బ్రిటిష్ ప్రభుత్వ సేవాదళాన్ని రద్దుచేసి కమలాదేవిని బాధ్యురాలినిబేసి ఆర్థర్ రోడ్డులోగల జైల్లోపెట్టంది. జైల్లో మీరా చెహన్ గారితో పరిచయం ఏర్పడింది. తరువాత వేల్లూరు జైలుకు మార్చారు.

కాంగ్రెస్ పక్షంలో అనేక అంతర్గతకక్షలు ఉండేవి సిద్ధాంతపరంగా సమాజవాదానికి ప్రభావితుడైన నెహ్రూ, రామమనోహర్ లోహియా, ఆచార్య నరేంద్రదేవ మొదలగువారు కాంగ్రెస్ పక్షంలోనే 'కాంగ్రెస్ సోషియలిస్ట్ పక్షం' అను ఒక అంతర్గత వర్గాన్ని స్థాపించారు. కమలాదేవి చటోపాధ్యాయ సా.శ. 1934లో ఆ పక్షంలో సభ్యత్వం పొందారు. సమాజవాద సూత్రాల ప్రచారం కొరకు కర్నాటకకు వచ్చి సర్వజన ఉపన్యాసాలిచ్చి ప్రజలలో చైతన్యం కల్గించారు. దానివలన సమస్యలకులోనైనారు. కమలాదేవి స్వాతంత్ర్యయోధురాలేగాక సంఘ సంస్కర్త, స్త్రీవాది ఆలోచనాకారిణి, కవి మరియు చలనచిత్ర నటి కూడా అయ్యారు. ఆమె వివిధ రంగాలలో ఆమెకు వివిధ రంగాలలో చేసిన సేవకోసం సా.శ. 1955లో పద్మభూషణ్, సా.శ. 1966లో రామన్‌మెగసీ అంతర్జాతీయ ప్రశస్తి, భారత శాంతి దేశీ కొట్టం (దెసిటి కొత్తం) ప్రశస్తి, సెంట్రల్ అకాడెమి ప్రశస్తి మరియు సా.శ. 1987లో పద్మవి భూషణ్ ప్రశస్తి లభించాయి. ఇలాంటి బహుముఖ ప్రతిభావంతురాలైన కమలాదేవి చటోపాధ్యాయ కర్నాటక గర్వించదగ్గ మహిళ. ఆమె సా.శ. 1988లో మరణించింది.

యశోధరమ్మ దాసప్ప (సా.శ. 1905–1980)

యశోధరమ్మగారు 28-05-1905లో బెంగళూరులో జన్మించారు. ఆమె తల్లి రేవమ్మ తండ్రి రామయ్య. అతడు సంస్కరణా మనోభావపు వ్యక్తిత్వంగలవాడు.

@KIBS NOT TO BE REPUBLISHED

ఆమె బెంగళూరులో ప్రారంభ విద్య ముగిసిన తరువాత మద్రాసులోని క్వీన్ మేరి కళాశాలలో ప్రవేశం పొంది, ఇంటర్మీయేట్ విద్య ముగించారు. బెంగళూరుకు వాపస్సు వచ్చె తరువాత రావ్ సాహేబ్ చెన్నయ్యగారి మూడవ కుమారుడైన దాసప్పగారిని సా.శ. 1926లో చిచహమడి, వైవాహిక జీవతంలోనికి అడుగుపెట్టారు. దాసప్ప మరియు యశోధరమ్మ దాసప్ప గార్లు సంఘ సేవకులు. గాంధీగారి ప్రభావాలకులోపై జాతీయ కాంగ్రెస్‌లో కియాశీలక కార్యకర్తలయ్యారు. దంపతులిద్దరూ వార్ధ సేవాగ్రామంలో కొంతకాలం పనిచేసి, వాపస్సువచ్చారు. మైసూరు సంస్థానపు స్వాతంత్ర్యోద్యమంలో నిరంతరం పాల్గొని, స్వాతంత్ర్యా నంతరం కలిసినందుకు సాక్ష్యమయ్యారు.

మైసూరు న్యాయ (మెజిస్టేట్) సభకు జరిగిన ఎన్నికలలో తమ భర్త హెచ్.సి. దాసప్పగారు ప్రజా సంయుక్త పక్షం అభ్యర్థి అయినప్పటికీ కాంగ్రెస్ సభ్యురాలిగానే ఉండిపోయారు సంఘ సేవకిగా నిమగ్నమైన యశోధరమ్మగారు స్వాతంత్ర్యోద్యమంలో భాగమైన సా.శ. 1938 నాటి శివపుర జెండా సత్యాగ్రహంలో పాల్గొన్నారు. సా.శ. 1942 నాటి క్విట్ ఇండియా ఉద్యమంలో యశోధరమ్మ దాసప్పగారి ఇల్లు స్వాతంత్ర్య పోరాటానిక అనుబంధ (పూరకమైన) భూగర్భ (భూగత) కార్యాచరణాలకు కేంద్రంగా ఉండేది. ఉద్యమం గురించిన వ్యాసాలను రహస్యంగా ముద్రించి, 'జ్యోతి' పత్రికలో ప్రకటించారు.

మైసూరు సంస్థానంలో బాధ్యతాయుతప్రభుత్వ స్థాపనకొరకు సా.శ. 1947లో జరిగిన చలో మైసూరు ఉద్యమంలో యశోధరమ్మ దాసప్పగారు ప్రజును నిర్వహించడంలో (చేర్చడంలో) సహాయపడ్డారు. మైసూరు రాజభవనం ముందు నిరసనలు, సమ్మెలు జరిగాయి. ఈ ఉద్యమ తీవ్రతను అవగాహన చేసుకున్న మహారాజు అధికారాన్ని ప్రజలకు బదిలీచేశారు. స్వాతంత్ర్య సంస్థానంలో శాసన సభ్యురాలై, లో 3సభ సభ్యురరాలై ఎస్. నిజలింగప్పగారి మంత్రిమండళిలో సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిగా ఎనలేని చేవచేసిన ఈ బహుముఖ ప్రతిభావ్యక్తిత్వంగల యశోధరమ్మ దాసప్పగారు క్యాన్సర్ వ్యాధివలన సా.శ. 1980లో మరణించారు.

NOT TO BE REPUBLISHED ©KTBS

ఉమాబాయి కుందాపుర (సా.శ. 1892–1992)



ఉమాబాయి కుందాపుర

ఉమాబాయి కుందాపురగారు కర్నాటకకు చెందిన ఉడుపి జిల్లాలోని కుందాపురలో సా.శ. 1892లో జన్మించారు. ఆమె తల్లి తుంగాబాయి, తండ్రి గొలికెరె కృష్ణరాయలు. ఆమె తన 13వ ఏటనే స్వాతంత్ర్యోద్యంలో గుర్తింపు పొందిన సా.శ. 1921 తరువాత స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు ఖాధీ మార్గాలుగా కాంగ్రెస్ కార్యాచరణాలు బాధ్యతా కార్యాలు చేపట్టారు. దురదృష్టవశాత్తు సా.శ. 1923లో భర్తను పోగొట్టుకున్న తరువాత హుబ్బళ్ళిలో స్థిరపడింది.

ఆమె తిలక్, గాంధీ మరియు హర్డేకర్ గార్లు జాతీయతా ఆలోచనలకు ప్రభావితురాలై మరాఠి భాషలో 'స్వదేశీవ్రతం' అనునాటకం రాసి, స్వదేశీ సూత్రాల గొప్పదనాన్ని బాటారు. ముంబైలో సారస్వత సాహిత్య సమాజం మరియు భగినీ మండళి మరియు తిలక్ పాఠశాల బాధ్యతను వహించుకున్నారు. అవి స్త్రీలలో స్వదేశీ, ఖాదీప్రచారం, జాతీయ విద్య గురించి చైతన్యం కలిగించాయి. తిలక్ కాలంలో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. గాంధీజిగారి నేతృత్వంలోని పోరాటంలో కూడా పాల్గొన్నారు. సా.శ. 1923లో ఎన్.ఎస్. హర్డేకర్‌గారు స్థాపించిన సేవాదళం యొక్క మహిళా జట్టుకు నాయకత్వం వహించి, సా.శ. 1924న బెళగావి కాంగ్రెస్ సమావేశంలో ముఖ్యపాత్రవహించారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారు. దానివలన నాలుగునెలలు హిండలగ మరియు యరవాడ జైళ్ళలో బంధింపబడింది. సిద్ధాపుర మొదలగు చోట జరిగిన సత్యాగ్రహాలలో పాల్గొని శిక్ష అనుభవించింది. ఉమాబాయికుందా పురగారు అనేక నిరాశ్రీత మహిళలకు ఆశ్రయదాత అయ్యారు. అనారోగ్య కారణాల వలన సా.శ. 1942 నాటి క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నప్పటికీ, ఈ ఉద్యమంలో పాల్గొన్న భూగర్భ (భూగత) కార్యకర్తలకు ఆశ్రయం ఇవ్వడం ద్వారా ఉద్యమానికి మద్ధతునిచ్చారు. గాంధీజీగారి సలహాప్రకారం కస్తూరి బా బాధ్యత వహించుకొని. సంఘ సంస్కరణా పనులను కొన సాగించారు ఇలాంటి నిస్వార్థ వ్యక్తిత్వంగల భారత స్వాతంత్ర్యోద్యమానికి తమను ఒకదానిగా సమర్పించుకున్న ఉమాబాయి కుందాపురగారు సా.శ. 1992లో మరణించారు.

© KTBS NOT TO BE REPUBLISHED

స్వాతంత్ర్యం వైపుకు


మహాత్మాగాంధీ నేతృత్వంలోని ప్రజా ఉద్యమాలు సృష్టించిన ఒత్తిడి మరియు రెండవ ప్రపంచయుద్ధం వలన ఏర్పడిన సన్నివేశం వలన ఆంగ్లేయులు భారతదేశ సమస్యకు అయినంత త్వరగా పరిష్కారం కనుగొనాలని సంకల్పించుకున్నారు అదే సమయంలో ప్రపంచయుద్ధం పరిణామంగా ఆంగ్లేయుల ఆర్థిక మరియు సైనిక శక్తి దెబ్బతినండి (కుంటు పడింది)

రెండవ ప్రపంచ యుద్ధం చివరిలో (సా.శ. 1945)లో అధికారంలోనికి వచ్చిన లేబర్ పార్టీ భారత దేశంతో రాజకీయ ఒప్పందం చేస్కోవాలని తీర్మానించింది, ఈ చివరి దశలో భారతదేశపు భవిష్యత్తుకు సంబంధించిన అతి ముఖ్యమైన నిర్ణయాలను మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్, జవహర్ లాల్ నెహ్రూం, వల్లభాయ్ పటేలు గార్లు తీసుకున్నారు.

సా.శ. 1946లో భారతదేశపు అధికారాలను అప్పజెప్పడానికి బ్రిటిష్ ప్రభుత్వం, క్యాబినెట్ కమిషన్‌ను భారతదేశానికి పంపింది. కానీ జెన్నా మార్గదర్శకం లోని ముస్లిం లీగ్ ముస్లిములకు ప్రత్యేక దేశం కావాలని పట్టు పట్టింది. అలా భారతదేశం విడిపోవడం, చీలకలవ్వడం అనివార్యమైనది. సా.శ. 1947, జూన్ 3న, 34వ గవర్నర్ జనరల్ అండ్ వైస్‌రాయ్, లార్డ్ మౌంట్‌బాటన్ గారు భారతదేశం విభజించబడిన తరువాతనే భారతదేశానికి అధికారం ఇవ్వబడుతుందని ప్రకటించారు.



మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్



వల్లభాయ్ పటేల్


© KTRS DO NOT COPY OR REPUBLISH


లార్డ్ మౌంట్ బాటన్

సా.శ. 1947, ఆగస్ట్ 14న, పాకిస్తాన్ భారతదేశం నుండి విడిపోయినది. సా.శ. 1947, ఆగస్ట్ 15న భారతదేశం స్వతంత్ర్య దేశం అయినది. మెదట్లో బ్రిటిషర్లు భారతదేశానికి వ్యాపారం చేసుకోవాలనే ఆలోచనలతో వచ్చి, భారత దేశాన్ని రాజకీయంగా, ఆర్థికంగా బలహీన పరిచి 200 సంవత్సరాల పాటు పాలించి మన దేశాన్ని వదిలి వెళ్ళారు. భారతీయుల పోరాటాల ఫలితంగా చివరికి సామ్రాజ్య వాదులైన బ్రిటిషర్లుమన దేశాన్ని వదిలి వెళ్ళాల్సొచ్చింది, ఆగస్ట్ 15 భారతీయులకు చిరస్మరణీయమైన దినం ఎందుకంటే దీర్ఘ స్వాతంత్ర్య పోరాటానికి ఇది తుది పలికింది. ఈ రోజు (ఆగస్ట్ 15) కొన్ని మిలియనుల భారతీయుల మదుల్లో శాశ్వతంగా చెక్కబడింది.

మహమ్మద్ అలి జిన్నా (సా.శ. 1876–1948) మరియు ముస్లిం లీగ్:

భారతదేశ స్వాతంత్ర్యం రాక మునుపు మహమ్మద్ అలీ జిన్నా రాజకీయ అభివృద్ధికి నిర్ణయాత్మక పాత్ర వహించారు. ఆయన వృత్తి. మరియు ఉదారవాద జాతీయ నాయకుడు. మొదట్లో వీరు ముస్లిం లీగ్ పరంగా భావించలేదు. మరియు వీరు సైద్ధాంతికంగా దీనికి వ్యతిరేకపరులు. పైగా వీరు హిందు–ముస్లిం అనుసంధానానికి తనను ప్రతినిధిగా భావించేవారు. సా.శ. 1913లో వీరు ముస్లిం లీగ్‌లో సభ్యుడిగా చేరి క్రమంగా భారత ముస్లిం సంఘానికి నాయకుడయ్యారు.


మహమ్మద్ అలి జిన్నా

సా.శ. 1927లో జిన్నా పద్నాలుగు డిమాండులు గల చార్టర్‌ను ప్రవేశ పెట్టాడు. దీనినే 'డిల్లే డిక్లరేషన్' అని అంటారు. ఈ డిమాండులు మతతత్వానికి ఇంధనం వేసినట్లైనది. ఈ పద్నాలుగు డిమాండులు చివరికి సా.శ. 1928లో జిన్నా తయారు చేసిన చార్టర్‌లోనికి విలీన మయ్యాయి. ఈ పద్నాలుగు డిమాండులు ముస్లిం లీగ్ యొక్క మతతత్వ రాజకీయాలకు సైద్ధాంతిక మార్గదర్శకానైనవి. సా.శ. 1936 తరువాత జిన్నా రెండు దేశాల సిద్ధాంతానికి ప్రతిపాదకులయ్యారు. ముస్లిం లీగ్ యొక్క ఈ ప్రతిపాదన సా.శ. 1940 లో లాహోర్ కన్వెన్షన్‌లో ఆమోదించి స్వీకరించడమైనది. ఈ కన్వెన్షన్ వెనుక జరిగిన రాజకీయ అభివృద్ధులు, భారతదేశం చీలిపోవడానికి, పాకిస్తాన్ తయారుకావడానికి దారి తీసింది.

NOT TO BE REPUBLISHED @KSBS

చౌదరి రహమత్ ఆలి, అతని ముగ్గురు స్నేహితులు సా.శ. 1933లో రాసిన ఒక లెటర్ లో సింధ్ (సింధు) మరియు బలూసిస్తాన్ అను విశేష ప్రాంతాల పేరులోని మొదటి ఇంగ్లీష్ అక్షరాలు ఉపయోగించుకొని పాకిస్తాన్'గా పిలువబడింది. పాకిస్తాన్ పేరులోని చివరి మూడు అక్షరాలు బలూచిస్తాన్ ప్రాంతాన్ని సూచిస్తున్నది.

సుభాష్ చంద్రబోస్ మరియు భారత జాతీయ సైన్యం:



సుభాష్ చంద్రబోస్

భారత స్వాతంత్ర్య పోరాటంలో సుభాష్ చంద్రబోస్ అనే పేరు అతి ముఖ్యమైనది. వీరు కలకత్తా యూనివర్సిటియొక్క అతి తెలివైన విద్యార్థి. అతను లండన్‌లో జరిగిన ఐసిఎస్ పరీక్షల్లో 4వ ర్యాంకు పొందినవాడు. దేశబంధు చితరంజన్ దాస్ వారి వ్యక్తిత్వం తో ఆకర్షితుడై వీరు రాజకీయాల్లో చేరారు. వీరు ముఖ్యంగా స్వామి వివేకానంద వారి రచనలు, జీవిత చరిత్రలతో ఆకర్షితుడయ్యారు.

సుభాష్ చంద్ర బోస్ వారికి గాంధీజీ అంటే చాలా గౌరవం కానీ వారి రాజకీయ నిలువును సుభాష్ చంద్ర బోస్ వ్యతిరేకించేవారు. చివరికి గాంధీగారితో తీవ్రమైన భేద భావాలవల్ల, సుభాష్ చంద్రబోస్ కాంగ్రెస్ పార్టి యొక్క అధ్యక్ష పదవికి సా.శ. 1939 సంవత్సరంలో రాజానామా ఇచ్చారు. వెంటనే వారు 'ఫార్వర్డ్ బ్లాక్' అనే పార్టీని స్థాపించారు. రెండవ ప్రపంచ యుద్ధంలో (సా.శ. 1939–1945) బ్రిటిష్ సుభాష్ చంద్ర బోస్ యొక్క తిరుగుబాటు సిద్ధాంతాలను గమనించి అతను ప్రమాదకరమని భావించి, అతనిని గృహ నిర్బంధం చేసింది. అయితే సుభాష్ చంద్రబోస్ తెలివిగా తప్పించుకుని.

ఆపదలతో కూడిన మాస్కోకు పెషావర్, కాబుల్ (ఆఫ్ఘనిస్థాన్) ద్వారా ప్రయాణించాడు. అక్కడినుండి విమానం ద్వారా బెర్లిన్ చేరుకున్నాడు. అక్కడ ఆయన జెర్మన్ డిక్టేటర్ అయిన హిట్లర్ తో ఒప్పందం చేసుకున్నాడు. బ్రిటిషు వారిని భారతదేశం నుండి పారద్రోలడమే సుభాష్ చంద్రబోస్ యొక్క ప్రముఖ గురి. (ఆ సమయంలో బ్రిటిష్ జర్మన్‌తో యుద్ధంలో ఉన్నింది).

ఈ సమయంలో జపాన్ రెండవ ప్రపంచ యుద్ధంలోనికి ప్రవేశించి బ్రిటిష్‌కు ఎదురుగా పోరాడింది. బ్రిటిష్ వైపు 40,000 మంది భారతీయ సైనికులు, పోరాడి జపాన్ లో బందీగా పట్టబడ్డారు. వారు మోహన్ సింగ్ నాయకత్వాన భారత జాతీయ సైన్యం (Indian National Army INA) లేదా ఆజాద్ హింద్ ఫౌజ్‌ను

© KTES NOT TO BE REPUBLISHED

స్థాపించారు. సా.శ. 1943లో బోస్ సింగపూర్‌కి వచ్చి ఐఅకు నాయకత్వం వహించారు. సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని పిలిచేవారు. వెంటనే నేతాజీ భారత స్వాతంత్ర్య తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాడు. జెర్మనీ, జపాన్ మరియు ఇటలీ ఆ ప్రభుత్వానికి గుర్తింపు నెచ్చాయి. బర్మా నుండి ఇండియాకు సుమారు 150 మైళ్ళు ''చలో డిల్లీ'' అనే నినాదాలతో బోస్ నాయకత్వంతో ఐ.ఎన్.ఎ. ముందుకు నడిచింది. అక్కడ వారు భారతదేశపు త్రివర్ణపతాకాన్ని ఏగురవేశారు. (ఇప్పటి మణిపుర్) కానీ వెంటనే రెండవ ప్రపంచ యుద్ధంలో బర్మా రాజధాని రంగూన్ పట్టుబడడం వల్ల, ఐ.ఎన్.ఎ. సైనికులను సిరాయుధులను చేసి, నేరస్తులుగా బందీ చేశారు సా.శ. 1945లో ఐ.ఎన్.ఎ. సైనికులు పూర్తిగా లొంగి పోయాక నేతాజీగారు టోకియాకి స్థలంలో ప్రయాణం చేస్తుండగా వారు చనిపోయినట్లు ప్రకటనను ఇచ్చారు.

మొత్తానికి ఐ.ఎన్.ఎ. స్వాతంత్ర్యం సాధించుటలో విఫలమైనది. కానీ భారత స్వాతంత్ర్య చరిత్రలో ప్రముఖ పాత్రవహించింది. ఆయన సాహసం తో దేశప్రజలకు – చెప్పేవారు ''మీ రక్తాన్ని ఇవ్వండి. నేను స్వాతంత్ర్యాన్నిస్తాను'' అని. నేతాజీ యొక్క అద్భుకమైన నిర్వహణా సామర్థ్యానికి ఐఅనే ఒక ఉదాహరణ. భారత చరిత్రలో అతని ప్రయాణం కల్కత్తా నుండి మాస్కో మరియు జర్మనీ నుండి జపాన్ ఒక అద్భుతమైన సాహసకృత్యం. భారత దేశపు స్వాతంత్ర్యం సాధించడం బ్రిటిష్ శత్రువులలో సాధించాలనేది అతని లక్ష్యం ధైర్యమనే వారసత్వాన్ని, సాహస దృక్పథాన్ని, అసమానమైన దేశభక్తి సంప్రదాయాన్ని ఇక్కడ వదిలి వెళ్ళారు.

ఐ.ఎన్.ఎ. తన ఉద్దేశ్యాన్ని సాధించలేక పోయినా, భారత స్వాతంత్ర్య చరిత్రలో తన గుర్తింపును వదిలి వెళ్ళింది. సుభాష్ చంద్రబోస్ గారి పోరాటం అతనికి భారత చరిత్రలో శాశ్వత స్థానాన్నిచ్చింది.

అంబేడ్కర్ మరియు అతని సంస్కరణలు:


డా. బి.ఆర్. అంబేడ్కర్

డా।। బి.ఆర్. అంబేడ్కర్ (1891–1956) దళితుల మరియు అట్టడుగు వర్గాల వారి సంక్షేమం కోసం పోరాడిన గొప్ప నాయకుడు. అతను చాలా తెలివైనవాడు. అతని నిరంతర కృషి, అభ్యసన అతన్ని అతను మంచి గొప్ప వ్యక్తిత్వంకలవాడిగా తీర్చిదిద్దింది. వారు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ పిహెచ్‌డి డిగ్రీ పొందారు మరియు ఎల్ఎల్‌డి డిగ్రిని కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పొందారు. వీరు బార్–అట్–లా కూడా పొందారు. ఈ డిగ్రీలు వీరు ఎంత తెలివైన వారు అని తెలుపుతాయి.

© SCERT NOT TO BE REPUBLISHED


భారత రాజ్యాంగంలో సామాజికి మార్పులు తీసుకు రావడం అతని గురి, అతని నిష్కపటమైన కృషి, అతని ప్రత్యేక లక్షణం. తదనంతరం భారతరాజ్యాంగ డ్రాఫ్ట్ కమిటి అధ్యక్షులుగా వారి కర్తవ్యాన్ని వారు నెరవేర్చారు.

అంబేడ్కర్ భారతీయ జాతీయతలో కొంచెం విభిన్న పరికల్పనకు ప్రతినిధి అయ్యారు. రాజకీయ స్వాతంత్ర్యంకు ప్రాముఖ్యాన్నిచ్చేది – గాంధీజీ గారైతే సామాజిక స్వాతంత్ర్యం పొందడం అంబేద్కర్ గారికి చాలా ముఖ్యం. వీరు సామాజికంగా అణకదొక్క బడిన వారిని ప్రజాస్వామిక వ్యవస్థలో పైకి తేవాలని వాదించేవారు. అలా వారి మిలియన్ల కొద్ది గొంతు లేని భారతీయులకు ప్రతినిధిగా ఉన్నారు. వారే స్వయం గా దలితులై ఉండడంవల్ల వారు అన్ని రకాల అవమానాలు పడ్డారు. ఆయన అట్టడుగు వర్గాలు రాజకీయ ప్రతినిధులైతే అట్టడుగు వర్గాల వారికి విముక్తి కలుగుతుంది. అని బలంగా భావించారు.

కృత్యం: బి.ఆర్. అంబేడ్కర్ గారు రాసిన పుస్తకాలను పట్టిక చేసి, అతను తయారపు చేసిన 'హిందూ కోడ్ బెల్' గురించి విషయాలను సేకరించండి.

NOT TO BE REPUBLISHED © KSEEB

డా।। బి.ఆర్. అంబేడ్కర్, అట్టడుగు వర్గాల వారికి రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వాలని మూడు రౌండ్ టేబల్ సమావేశాలోనూ లండన్‌లో దలితులకు ప్రతినిధిగా పాల్గొన్నారు. సా.శ. 1932లో బ్రిటిష్ వారు ప్రకటించిన 'కమ్యూనల్ అవార్డ్' దలితులకు ప్రత్యేక ఎన్నికల సియోజక వర్గాలను ఆమోదించింది. గాంధీజీగారు దీనికి ఒప్పుకోక యురవాడ జైలులో నిరాహార దీక్ష చేసారు. చివరకు వీరి మధ్య గల అభిప్రాయ బేధాలు 'పూనెఒప్పందం (సా.శ. 1932)'తో నివారణ అయినది. అంబేడ్కర్ మన స్వాతంత్ర్య భారత దేశపు మొదటి న్యాయమంత్రి. వీరు సా.శ. 1956, డిసెంబర్ 6వ తేదీన మరణించారు. వీరు చనిపోయే కొద్ది నెలలకు ముందు బుద్దులుగా మారారు. మరణానంతరం సా.శ. 1990లో వీరికి భారతరత్న వార్డు ఇవ్వబడినది.



భారత దేశ విభజన – సా.శ. 1947

కాలక్రమం (సా.శ) :

భారత జాతీయ కాంగ్రెస్ స్థాపన	– 1885
మితవాదుల యుగం	– 1885 – 1905
అతివాదుల యుగం	– 1905 – 1919
బెంగాల్ విభజన	– 1905
ముస్లిం లీగ్ స్థాపన	– 1906
సూరత్ చీలిక	– 1907
జలయన్ వాలా బాగ్ దురంతం	– 1919
గాంధీజీ పుట్టినరోజు	– 1869, అక్టోబర్ 2
సహాయ నిరాకరణోద్యమం	– 1920–1922
చౌరీ–చౌరా దురంతం	– 1922
సంపూర్ణ స్వరాజ్యం ప్రకటన	– 1929
సంపూర్ణ స్వరాజ్యం రోజు	– 26, జనవరి, 1930
ఉప్పు సత్యాగ్రహం	– ఏప్రిల్ 1930
రెండవ ప్రపంచ యుద్ధం	– 1939–1945
క్విట్ ఇండియా ఉద్యమం	– 1942
పాలన అధికారాలను భారతదేశానికి ఇవ్వడం అనే ప్రకటన	– 1947 జూన్ 3
స్వతంత్ర్య పాకిస్తాన్ అవతరణ	– 1947 ఆగస్ట్ 14
స్వతంత్ర భారతదేశ అవతరణ	– 1947 ఆగస్ట్ 15

@KTBS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

I. క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.

1. సా.శ. 1938లో యశోధరమ్మ _____ లో పాల్గొన్నారు.
2. స్వదేశీ వ్రతం నాటక రచయిత _____
3. గాంధీజీగారి రాజకీయ గురువు _____
4. చౌరి చౌర ఘటన _____లో సంభవించింది.
5. ''సంపూర్ణ స్వరాజ్యం'' నిర్ణయం _____లో అంగీకరించబడింది.
6. స్వతంత్ర్య భారతదేశ మొదటి ప్రధానమంత్రి _____
7. భారత జాతీయ కాంగ్రెస్‌ను స్థాపించినవారు _____
8. హోంరూల్ ఉద్యమాన్ని ప్రారంభించినవారు _____
9. భారతీయ జాతీయ సైన్య (ఐ.ఎన్.ఎ) నాయకత్వం వహించినవారు _____
10. రాజ్యాంగ నిర్మాణ సభ అధ్యక్షుడు _____

II. కింది ప్రశ్నలకు ఒక పదం లేదా వాక్యంలో సమాధానాలివ్వండి.

11. 'స్వరాజ్యం నాజన్మ హక్కు' నేను పొంది తీరుతాను. దీనిని ఎవరు చెప్పారు?
12. స్వాతంత్ర్యోద్యమంలో గాంధీయుగం ఎప్పుడు ప్రారంభమైంది?
13. 'ఫార్వర్డ్ బ్లాక్'ను ఎవరు ప్రారంభించారు?
14. 'మీరు రక్తాన్నిచ్చినచో, నేను మీకు స్వాతంత్ర్యాన్నిస్తాను' అని ఎవరు ప్రతిపాదించారు?
15. 'రాజ్యాంగపుశుద్ధ సమితికి ఎవరు అధ్యక్షులైరి?
16. 'భారతదేశ ఉక్కు మనిషి'గా ఎవరు ప్రసిద్ధి చెందారు?

NOT TO BE REPUBLISHED @KTBS

III. కింది వాటికి రెండు-మూడు వాక్యాలలో జవాబులు రాయండి.

17. ఉళ్ళాల రక్షణలో పోర్చుగీసు వారికి వ్యతిరేకంగా రాణి అబ్బక్క దేవిగారి పోరాటాన్ని వివరించండి.

18. ''బహుముఖ ప్రతిభావంతురాలైన కమలాదేవి చటోపాధ్యాయని కర్నాటక యొక్క గర్వించదగ్గ మనిషి'' వివరించండి.

19. స్వాతంత్ర్య పోరాటానికి ఉమాదేవి కుందాపురగారు చేసిన సేవలను పట్టీ చేయండి.

20. భారత జాతీయ కాంగ్రెస్ యొక్క ఏవైనా రెండు ఉద్దేశ్యాలు రాయండి.

21. ''లాల్, బాల్, పాల్''గా ప్రజాదరణ పొందిన జాతీయ నాయకులు ఎవరు?

22. జలియన్‌వాలా బాగ్ హత్యాకాండ ఎప్పుడు జరిగింది? ఈ ఘటనకు కారణమైన బ్రిటిష్ పోలీస్ అధికారి ఎవరు?

23. దండి యాత్ర యొక్క ప్రాముఖ్యత ఏమిటి?

24. ''భారతదేశం వదిలి వెళ్ళిపోండి'' ఉద్యమం గురించి రాయండి.

25. ప్రముఖ ఆదివాసి (గిరిజనులు) మరియు రైతు ఉద్యమాలను పేర్కొనండి.

IV. క్రింది వానికి లఘు సమాధానాలివ్వండి.

26. భారత జాతీయత ఉదయించడానికి కారణమైన అంశలు.

27. రౌలత్ చట్టం

28. సుభాష్ చంద్రబోస్

29. డా.బి.ఆర్. అంబేడ్కర్

©KTBS NOT TO BE REPUBLISHED



కార్యాచరణలు:

- దాదాబాయ్ నౌరోజీ, బాలగంగాధర తిలక్ గార్ల జీవిత చరిత్రలను చదవండి.
- భారత స్వాతంత్ర్య తిరుగుబాట్ల యొక్క చిత్రాలను, సమాచారాలను సేకరించి ఒక ఆల్బం ను తయారుచేయండి.
- క్రింద ఇవ్వబడిన తిరుగుబాట్ల జీవిత చరిత్రలను చదవండి. వాని పై ఆర్టికల్ ను రాయండి. వానిని నోటీస్ బోర్డులో అంటించండి.
- వాసుదేవ్ బలవంత్ ఫడ్కే, ఖుదిరామ్ బోస్, చంద్రశేఖర్ ఆజాద్, భగత్ సింగ్, మేడమ్ కామ.
- దండి యాత్ర, క్విట్ ఇండియా ఉద్యమం గురించి అదనపు సమాచారాన్ని సేకరించండి.
- భారత దేశపు అధ్యక్షుడు, ఉపాధ్యక్షుల పేర్లను సేకరించండి.
- స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర వహించిన మహిళల జీవిత చరిత్రలు చదవండి.
- స్వాతంత్ర్యానంతరం కర్నాటక అభివృద్ధిలో మహిళల పాత్ర గురించి ప్రసంగం పోటీ ఏర్పరచండి.

@KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం-18	కర్నాటక ఏకీకరణ మరియు సరిహద్దు వివాదాలు

R1W9M6

పాఠం పరిచయం:

కర్నాటక నేలకు 2000 సంవత్సరాలకన్నా అధిక చరిత్ర కలదు. చారిత్రకంగా, కన్నడిగలు వివిధ రాజకీయ పాలనల్లో జీవించారు. విజయనగర సామ్రాజ్యం అంతరించాక కన్నడ భాష మాట్లాడే ప్రజలు ప్రాంతాలు వివిధ పరిపాలనలోకి (సుమారు 20 కన్నా ఎక్కువ పాలకులక్రింద) చెల్లా చెదురుగా పంచబడ్డాయి. ది ఏవనగా మరాఠా పేష్వాలు, చైప్టేన్‌లు, బ్రిటిష్, సుల్తాన్ నవాబుల వంటిపి. దీని వల్ల కన్నడిగులు తమ సొంత నేలలో పరాయాకరణ చేయబడ్డారు. బ్రిటిష్ వారు కేవలం పన్నులు సేకరించటుకు అనుకూలంగా ఉండడానికి, భారత భూమిని భాషాలు, సంప్రాదాయాల ప్రాతిపథ్యాన విభంజించారు. ఈ పాఠం లో కర్నాటక అనుసంధాన ఉద్యమం యొక్క వివిధ దశలను ప్రవేశపెట్టారు. మరియు సరిహద్దు వివాదాల యొక్క అనుసంధానం వివరించబడ్డది.

సామర్థ్యాలు:

1] కర్నాటక అనుసంధాన ఉద్యమం యొక్క భూమిక, మరియు వివిధ దశలను విద్యార్థులు అవగాహన చేసుకుంటారు.

2] కర్నాటక అనుసంధాన ఉద్యమం యొక్క నాయకుల సహకారాన్ని విద్యార్థులు అవగాహన పరచుకుంటారు.

3] సా.శ. 1956 తరువాత తలెత్తిన సరిహద్దు వివాదాల గురించి నేర్చుకుని వానికి పరిష్కారాలను సూచిస్తారు.

© KTBS NOT TO BE REPUBLISHED

అనుసంధాన ఉద్యమానికి చారిత్రక నేపథ్యం:

పురాతన గ్రంథం అయిన ''కవిరాజ మార్గం'' లో కన్నడ భూమి కావేరి నుండి గోదావరి వరకు విస్తరించి ఉన్నట్లు చెప్పబడినది. చాలా గొప్ప కన్నడ రాజవంశాలు ఈ భూమిని పాలించాయి. కానీ విజయనగర సామ్రాజ్యం అంతమయ్యాక కన్నడ మాట్లాడే

ప్రజన ప్రాంతాలు వివిధ పాలకులకు రాజకీయంగా పంచబడింది. రాజకీయంగా చాలా శక్తివంతమైన బలాలు ఆ సమయంలో కన్నడ భాషను మరియు కన్నడికులను ఎందుకూ పనికిరాని వారుగా చేసాయి. టిప్పు సుల్తాన్ మరణం తరువాత బ్రిటిష్‌కన్నడ ప్రాంతాలను, వివిధ భాషలకు సంబంధించిన రాజకీయ శక్తుల నియంత్రణలో ఉంచింది. ఈ విధంగా కన్నడికులు బలవంతగా మరాఠులు, నిజాముల క్రింది అనేక బాధలతో జీవించాల్సి వచ్చింది. ఇలాంటి పరిస్థితినుండి తప్పించుకోవడానికి, వారిదే అయిన రాష్ట్రాన్ని నిర్మించుకోవడానికి వారు ఉద్యమాన్ని ప్రారంభించారు.

ముంబయ్ కర్నాటక ప్రజల ఈ ఉద్యమానికి మొదటి పిలుపునిచ్చారు. సా.శ. 1890లో ఆర్.హెచ్. దేశ్‌పాండే గారు స్థాపించిన ''కర్నాటక విద్యా వర్ధక సంఘం'' అనుసంధానంఅన్న భావనను సంస్థాగతం చేసింది. మొదటి దేశల్లో అనుసంధానం కొరకు నాయకులైన వెంకలు రంగో కట్టి గారు గొప్ప సేవలు చేశారు.

కార్యాచరణం: ముంబయ్-కర్నాటక ప్రాంతంలో కన్నడ పాఠశాలల స్థాపన కొరక కష్టపడి పని చేసిన డిప్యూటీ చెన్నబసప్ప గారి గురించి సమాచారాలను సేకరించండి.

సా.శ. 1915లో స్థాపించబడిన 'కన్నడ సాహిత్య పరిషత్', సా.శ. 1916లో 'మొదలైన 'కర్నాటక సభ'లు ఈ అనుసంధాన ఉద్యమాన్ని మరింత ముందుకు నడపించారు.

సా.శ. 1924, బెళగావి లో జరిగిన కాంగ్రెస్ సభలో, హుయిల గోళ నారాయణ రావు గారు 'ఉదయవాగలి నమ్మ చెలువ కన్నడనాడు' అనే స్వాగత గీతంతో కావలసినంత ప్రేరణను ఇచ్చారు. సభకు అధ్యక్షులైన గాంధీజీగారు కన్నడ నాడు యొక్క అనుసంధానానికి వారి సంఘీభావాన్ని తెలిపారు. స్వాతంత్ర్యోద్యమంతో పాటుగా కన్నడిగుల అనుసంధాన ఉద్యమయాడా జతలో సాగింది.

కార్యాచరణం:
1) కన్నడికుల అనుసంధానం కొరకు కష్టపడ్డ రచయితల పేర్లను పట్టిక చేయండి.
2) బి.ఎం. శ్రీగారి గురించి ఎక్కువ సమాచారాన్ని సేకరించండి.

© KTBS NOT TO BE REPUBLISHED

కర్నాటక యొక్క 20 పాలనా కేంద్రాలు:

1) **మద్రాస్ కర్నాటక** : బళ్ళారి, దక్షిణ కన్నడ, నీలగిరి జిల్లాలు, ఇతర తాలుకాలు (బ్రిటిష్ పాలన)

2) **ముంబయి కర్నాటక** : ఉత్తన కన్నడ, ధారవాడ, విజయపుర, బెళగావి మరియు ఇతర తాలూకులు (బ్రిటిష్ పాలన)

3) **కూర్గ్ (కొడగు)** : ప్రధాన కమిషనర్ పరిపాలన (బ్రిటిష్ పాలన)

4) **కంటోన్మెంట్ కర్నాటక**: బెళగావి, బెంగళూరు (ఇవి మంత్రిత్వ స్థానాలు లేదా శిచిరాలు (బ్రిటిష్ పాలన)

5) **మైసూరు** : తుమకూరు, మండ్య, హాసన, శివమొగ్గ, మైసూరు, చిక్క మంగళూరు, చిత్రదుర్గ, కోలార, బెంగళూరు (మైసూరు ప్రావిన్స్).

6) **హైదరాబాద్ సంస్థానం:** కలబురగి, బీదర్, రాయచూరు, జిల్లాలు (హ్యదరాబాద్ సంస్థానం).

14 చిన్న చిన్న సంస్థానాలు (రాజ్యాలు) మొత్తం 20 పాలక కేంద్రాలు.

© KTRS NOT TO BE REPUBLISHED

ఏకీకరణ ఉద్యమంలో వార్తా పత్రికలు మరియు సాహిత్యాల పాత్ర:


రోజు వారి వార్తా పత్రికలు, వారానికోసారి విడుదలయ్యే పత్రికలు, సాహిత్య రచనలు అనుసంధాన ఉద్యమానికి ప్రేరణలిచ్చాయి. ముంబయి కర్నాటక, మైసూరు ప్రావిన్స్, తీరప్రాంతపు కర్నాటకాల్లో చాలా వార్తా పత్రికలు ప్రచురించ బడ్డాయి.

ప్రసిద్ధి చెందిన వార్తా పత్రికలు

ముంబయి కర్నాటక : విజయ, రాజహంస, కన్నడ కేసరి, కర్నాటక వైభవ.

మైసూరు సంస్థానం : 'సూర్యోదయ ప్రకాశిక, హితభోధిసి, వృత్తాంత చింతామణి, మైసూరు హెరాల్డ్.


కర్నాటక రాష్ట్రం కొరకు పోరాడిన అత్యంత ప్రముఖ వ్యక్తి ఆలూరు వెంకటరావుగారు. అప్పటి కర్నాటక ప్రస్తుత పరిస్థితిని చూసి ''ఎక్కడుంది కర్నాటక?... కర్నాటకాను బట్టను ముక్కలు చేసినట్లు, ముక్కలు చేసి, చిన్న చిన్న భాగాలుగా చేసి వివిధ రాజ్యాలకు పంచబడినది.'' అని ఎవరు ఈ గుడ్డయొక్కలను తిరిగి కుట్టి ఒక రాష్ట్రంగా చేస్తారు? ఈ రాష్ట్రంలో ఎవరికంత ధైర్యం ఉంది? అని మొర పెట్టుకున్నారు.




కర్నాటక కులపురోహితుడు
ఆలూరు వెంకటరావ్



హుయిల గోళ
నారాయణ రావ్



జాతీయ కవి
కువెంపు



జాతీయ కవి
గోవింద పై

కర్నాటక ప్రజలు కన్నడ భాష మరియు వారి నేల యొక్క కీర్తి ప్రతిష్టలు అవగాహన చేసుకోవడమే వెంకటరావు గారి యొక్క ముఖ్యలక్ష్యం. వీరు, వీరి సొంత ఖర్చుతో 'పోస్ట్ గ్లోర్ ఆఫ్ కర్నాటక' అను పుస్తకాన్ని ప్రచురించారు. ఇది స్ఫూర్తి ప్రేరణను ఇచ్చు సాహిత్య రచన. హైదరాబాదు కన్నడికులు ఆయనను సన్మానించి, అభినందించి వారికి 'కర్నాటక కుల పురోహితుడు' అనే బిరుదునిచ్చారు.

ముంబయి కన్నడికులను హెచ్చరించుటలో 'శాంతకపి' గారి సహకారం అపారం. వీరు కన్నడ సాహిత్య సమ్మేళనానికి కావలిసిన సిధులు సేకరించడానికి, ఇంటి ఇంటికీ తిరిగి 'చేడలు కన్నడ దాసయ్య బందిహ', 'నీడిరమ్మ తడమాదడలె' వంటి పాటలు పాడుతూ సిధులు సేకరించారు. కువెంపుగారి పద్యం 'జయహే కర్నాటక మాతె', 'నీ మెట్టువ నెల అదె కర్నాటక', లక్షన మంది కన్నడికుల హృదయం కదలించింది. హుయిల గోళ నారాయణ రావు గారి పద్యం 'ఉదయవాగలి నమ్మ చెలువ కన్నడ నాడు' అత్యంత జనాదరణ పొందింది.

కర్నాటక యొక్క మొట్ట మొదటి 'రాష్ట్రకవి' జాతీయ కవి, మంజేశ్వర గోవింద పై గారు తన చిట్టిచివరి శ్వాస వరకు కాసరగోడును కర్నాటకలో విలీనం చేయుట కొరకు పోరాడారు.

NOT TO BE REPUBLISHED @KTBS

భారత స్వాతంత్ర్య నంతర ఏకీకరణ ఉద్యమం:

యాభై సంవత్సరాల పోరాటం తరువాత అదీ భారతదేశపు స్వాతంత్ర్యం వచ్చాక, అనుసంధానం అనే స్వప్నం వాస్తవం అయ్యింది. అది కూడా మూడు దశల్లో జరిగింది.

మొదటి దశ (సా.శ. 1947–48)

సా.శ. 1947కు మానుపు మన దేశం రెండు రాష్ట్రాలుగా ఉన్నంది. మొదటిది – బ్రిటిష్ పాలనలో భారత రాజ్యాలు, రెండవది–562 రాచరికపు రాజ్యాలు. గణతంత్ర అసెంబ్లీ, భాషల ప్రాతిపతికంగా కాక భారత దేశాన్ని 4 బ్లాకులుగా విభంజించింది. అది ఎ, బి, సి, డి బ్లాకులు. దీని ప్రకారంగా కర్నాటక యొక్క 22 పాలక రాజ్యాలు 5 డివిజన్లుగా సంస్థీకరించి. బడ్డది. ఈ ఇదు డివిజన్లు – ముంబయి, మద్రాసు, మైసూరు, హైదరాబాదు మరియు కూర్గ్. కర్నాటక అనుసంధానంలో ఇది మొదటి దశ.

రెండవ దశ (సా.శ. 1953)

సా.శ. 1951–52 లో మొట్టిమొదటి లోక్ సభ సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఎన్నికల తరువాత అతివాద స్వభావం కల 'ఇంటిగ్రల్ కర్నాటక స్టేట్ క్రియేషన్ పరిషత్' ఉదయించింది (సా.శ. 1952). ఈ పార్టీ కన్నడ భాయి ప్రాంతాల అనుసంధానం కొరకు సత్యాగ్రహానికి రంగస్థలం అయింది. 5000 మందికి పైగా ఖైదు చేయడమైనది. అప్పడు ఉన్న ముఖ్యమంత్రి కెంగల్ హనుమంతయ్య ఈ అనుసంధాన్ని మద్దతు చేసారు. వీరు రాష్ట్రమంతటా ఈ ఏకీకరణ కొరకు పర్యటన చేపట్టారు.

> సా.శ. 1952లో ఆంధ్ర ప్రదేశ్ నాయకులు పొట్టి శ్రీరాములు, ఆంధ్ర ప్రాంతాల అనుసంధానం కొరకు డిమాండు చేశారు. దీని కొరకు 58 రోజులు సత్యాగ్రహం చేసి మరణించారు. ఆంధ్రలో పూర్తిగా అల్లర్లు చెలరేగాయి. శ్రీరాములు గారి మరణం తరువాత ప్రధాన మంత్రి నెహ్రూగారు, కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటుకు నిర్ణయించింది అని ప్రకటనను ఇచ్చారు. ఇందు మూలంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సా.శ. 1953 లో అవతరించింది.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అవతరించినపుడు, బళ్ళారి జిల్లా యొక్క 7 తాలూకాలు మైసూరు సంస్థానం (రాజ్యం)లోనికి విలీనం అయ్యాయి. ఇది అనుసంధానం యొక్క రెండవ దశ.

NOT TO BE REPUBLISHED © KTBS

చివరి దశ (సా.శ. 1956)


ఆంధ్రప్రదేశ్ అవతరించిన తరువాత భారత దేశాన్ని భాషా ప్రాతిపదికన గుర్తించాలనే డిమాండు మొదలైనది. కేంద్ర ప్రభుత్వం 'స్టేట్ రీ-ఆర్గనైసేషన్ కమిటి' (ఎస్.ఆర్.పి) అనేక కమిటిని నియమించింది. ఈ కమిటీని ఫజల్ కమిటీ అని కూడా అంటారు. హెచ్.ఎన్. కుంజ్రు మరియు కె.ఎం. ఫణిక్కర్ ఈ కమిటి యొక్క ఇతర సభ్యులు. ఈ కమిటి సా.శ. 1956లో తన నివేదికను ఇచ్చింది. దీని ప్రకారం పాలనకు అనుకూలం అవ్వడానికి భాషా ప్రాతిపదికన రాష్ట్రాలను గుర్తింపు చేయడమైనది. అన్ని పార్టీలు ఈ కమిటీ రిపోర్టును ఒప్పుకునిగౌరవించారు. కానీ కన్నడికులు కాసరగోడును కేరళ రాష్ట్రానికి విలీనం చేసినందుకు నిరసన వ్యక్తం చేశారు. బళ్ళారి కూడా కర్నాటకలో విలీనం కావాలసి నిరసన చేసారు. బళ్ళారిని మైసూరు నుండి విడదీయ కూడదని మైసూర్ అసెంబ్లీ భావించింది. మరియు దీనిని మైసూరు రాష్ట్రంగా పరిగణించాలని నిర్ణయించింది. (ఎందుకంటే ఫజల్ అలి నివేదినలో బళ్ళారి యొక్క చాలా భాగాలు ఆంధ్రపదేశ్ కు చెందేలా ఉంది.)

కేంద్ర ప్రభుత్వం మైసూర్ అసెంబ్లీ యొక్క నిర్ణయాన్ని (బళ్ళారి జిల్లాను మైసూరు నుండి విడదీయరాదని) ఒప్పుకుని అనుసంధాన కర్నాటక రాష్ట్రాన్ని నవంబరు 1 వ తారీఖు, సా.శ. 1956న, 'విశాల కర్నాటక రాష్ట్రం'గా అవతరింప చేసింది.

ఏకీకరణ చెందిన మైసూరం రాష్ట్రం కింది జిల్లాలతో కూడియుండేది:

1.	పాత ప్రాంతపు మైసూరు తొమ్మిది జిల్లాలు	మైసూరు, మండ్య, బెంగళూరు, కోలార్, హాసన, తుమకూరు, చిక్కమగళూరు, శివమొగ్గ, చిత్రదుర్గ.
2.	ముంబయి ప్రాంతంనుండి	బెళగావి, ధారవాడ, బీజాపూర్ మరియు ఉత్తర కన్నడ
3.	హైదరాబాద్ ప్రాంతం యొక్క మూడు జిల్లాలు	గుల్బర్గా, రాయచూరు, బీదర్
4.	ప్రాంతం మద్రాసునుండి	దక్షిణ కన్నడ జిల్లా కొళ్ళేగాల (తాలూకా), బళ్ళారి (బళ్ళారి 1953లో ఆంధ్రప్రదేశ్ అవతరించినప్పుడు కలపబడింది)
5.	రాజ్యం (రాష్ట్రం)	కొడగు

© KSBS NOT TO BE REPUBLISHED



© TBOOKS NOT TO BE REPUBLISHED

కర్నాటక ఏకీకరణ (సా.శ. 1956)

కార్యాచరణం: 31 జిల్లాల పేర్లను పట్టిక చేయండి

మైసూరు రాష్ట్రానికి మాజీ ముఖ్యమంత్రి గారైన కెంగల్ హనుమంతయ్య కన్నడిగుల యొక్క ఏకీకృత రాష్ట్రం కొరకు అవగాహన తీసుకు రావడానికి ఎంతగానో ప్రయత్నించారు. 1956 లో ఏర్పడిన మైసూర్ రాష్ట్రానికి ఎస్. నిజలింగప్పగారు మొదటి ముఖ్యమంత్రి. 1973, నవంబర్ 1వ తారీఖున అప్పటి ముఖ్యమంత్రి డి. దేవరాజ్ అరస్, గారు మైసూరు 'రాష్ట్రానికి' అ పేరు పెట్టారు.



కెంగల్ హనుమంతయ్య, ముఖ్యమంత్రి



మైసూరు రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి ఎస్. నిజలింగప్ప



డి. దేవరాజు అరస్ ముఖ్యమంత్రి

© KTBS NOT TO BE REPUBLISHED

సరిహద్దు వివాదాలు:

భాషా ప్రాతిపదికపై రాష్ట్రాలు ఏర్పడినప్పటి నుండి, కేంద్ర ప్రాంతాలలోనే కొన్ని ప్రాంతాలలోని కన్నడిగులు అన్యాయాన్ని ఎదుర్కొన్నారు. భాషా ప్రాతిపదికపైన వారు అధిక సంఖ్యలో ఉన్నా వారి ప్రాంతాన్ని వేరే భాషా రాష్ట్రంలోకి విలీనం చేశారు. కావున వారు ఆ ప్రాంతలో అల్పసంఖ్యాత వర్గంగా పరిగణించబడుతుంది. కావున ఇప్పటికి కర్నాటక ప్రభుత్వం, కన్నడిగులు ఈ ఉన్న ప్రాంతాలను కర్నాటక రాష్ట్రంలో కలుపుకోవడానికి ఆశతో పోరాడుతున్నారు. ముఖ్యంగా మహారాష్ట్ర, కేరళ, ఆంధ్ర ప్రదేశ్, తమిళునాడు రాష్ట్రాలతో నుండి తరచు సంఘర్షణలు జరుగుతున్నాయి. ఏమైతే నేమి, ఈ విషయంయాన్ని పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే అధికారం కలదు.

కార్యాచరణం: కన్నడ భాషా ప్రేమను ప్రేరణ చేసే పద్యాలను సంగ్రహించండి.

1. **కర్నాటక, మహారాష్ట్ర మధ్యగల వివాదాలు:** మహారాష్ట్రలో ఇప్పటికి చాలా ప్రాంతాలు అధిక సంఖ్యలో కన్నడిగులను (majority) కలిగి ఉన్నవి. దీనిలో అక్కలకోటె, దక్షిణ సోలాపూర్ , జట్ తాలూకు ముఖ్యమైనవి. కానీ బెళగావి (సిటి) నగరం కోసం ఎక్కువ పోరాటం జరుగుతుంది. మహారాష్ట్ర ప్రభుత్వం, బెళగావిని తమలో విలీనం చేసకోవడానికి చాలా ఒత్తిడి చేస్తుంటుంది.

   కర్నాటక ప్రభుత్వం, మరియు కన్నడ సంస్థలు క్రమంగా మహారాష్ట్ర యొక్క డిమాండ్‌లను వ్యతిరేకిస్తున్నది. బెళగావి మరియు కొన్ని ఇతర ప్రాంతాలు మహారాష్ట్రకు వెనక్కు ఇవ్వాలని మహారాష్ట్ర ఏకీకరణ సమితి తెలుపుతున్నది.

   కేంద్ర ప్రభుత్వం సా.శ. 1966లో 'ఒన్ మ్యాన్ కమిటీ'ని మెహర్ చంద్ మహాజన్ గారి అధ్యక్షతతో మహారాష్ట్ర, కర్నాటకల మధ్య గల సరిహద్దు వివాదాలను రూపుమాపుటకు నియమింప బడినది. మహాజన్ కమిటీ బెళగావి కర్నాటకలో ఒక భాగంగానే ఉండాలని సిఫార్సు చేసినది. ఈ కమిటి ఇచ్చిన సూచనలను సమర్థిస్తూ కర్నాటక ప్రభుత్వం బెళగావిలో సువర్ణ సౌధను నిర్మించి అందులో సంవత్సరానికొకసారి సమావేశాలను నిర్వహిస్తున్నది. బెళగావి కర్నాటకలో ఒక భాగంగా ఉన్నది.

2. **కర్నాటక, కేరళ మధ్యగల వివాదాలు:** ఇక్కడ అతి ముఖ్యమైన వివాదం కాసరగోడు ప్రాంతం, చారిత్రకంగా కాసరగోడు కర్నాటక రాజులు క్రింద ఉండిది. కేరళ రాజ్యపు రాజు శివప్ప నాటక మరి ఇతరులు ఈ ప్రాంతాన్ని ఏలుకున్నారు. బేకల్ కోటను ఇక్కేరి రాజులు నిర్మించినట్టు చారిత్రక పుటలు తెలుపుతున్నాయి. కావున కర్నాటక చారిత్రక సంస్కృతి కలిగిన కాసరగోడ సందిగ్ధంలో పడ్డది. ఈ సమస్యకు ముఖ్య కారణం సా.శ. 1955లో రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ కమిటి ఇచ్చిన సిఫారసు. ఇది కాసరగోడును కేరళలో కలపాలని తెలుపుతుంది. చాలా సంస్థలు, కర్నాటక కమిటి మరి ఇతర సంస్థలు ఈ నిర్ణయానికి ఎదురి తిరిగాయి. విద్యార్థులు, మహిళలు, ప్రభుత్వ ఉద్యోగులు, మరి ఇతరమైన అన్ని విభాగాల ప్రజలు కాసరగోడును కర్నాటకకు ఇవ్వవలసిందని ఉద్యమాలు చేశారు. కైయార, కియ్యిణ్ణరై మరియు అతని సహచరులు ఈ పోరాటాన్ని వారి మేధస్సు, ప్రజ్ఞా పాటవాలతో, ప్రయత్నాలతో సజీవంగా నిలబెడుతున్నారు.

NOT TO BE REPUBLISHED ©KTBS

అభ్యాసాలు

I. క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.

1. కర్నాటక విద్యావర్ధక సంఘానికి మొదటి అధ్యక్షులు _____.
2. కర్నాటక కులపురోహితుడు అని _____ ను పిలుస్తారు.
3. కన్నడ యొక్క మొదటి జాతీయ కవి _____.
4. కర్నాటక ఏకీకరణ యొక్క మొదటి ముఖ్యమంత్రి _____.

II. క్రింది వానికి ఒక్క పదం లేక వాక్యంలో సమాధానం ఇవ్వండి.

1. హైదరాబాదు సంస్థానంలోని కన్నడ జిల్లాల పేర్లు తెలుపండి?
2. కర్నాటక అనుసంధానం కావడాని దోహదపడ్డ రెండు సంస్థల పేర్లు రాయండి.

III. రెండు లేక మూడు వాక్యల్లో సమాధానమివ్వండి.

1. ఫజల్ అలి కమిషన్ యొక్క ఏ సిఫారసుకు కన్నడిగులు ఎదురు తిరుగారు?
2. కొరకు పోరాడిన మహనీయుల పేర్లు పట్టీ చేయండి?

IV. లఘు సమాధానాలు రాయండి.

1. ఆలూరు వెంకటరావ్
2. ఫజల్ అలి కమిషన్

V. చర్చించండి.

1. కర్నాటక, కేరళ, మహారాష్ట్ర మధ్యగల సరిహద్దు వివాదాలకు మీ పరిష్కార మార్గాలను తెలపండి? (మీ ఉపాధ్యాయుడి సహాయం తీసుకోండి).



కార్యాచరణలు:

- భారత దేశ పటంలో అనుసంధాన కర్నాటక యొక్క సరిహద్దులను గుర్తించండి.
- 'ఉదయవాగలి నమ్మ చెలువ కన్నడనాడు' మరియు గోవింద్ పై యొక్క 'కన్నడిగర తాయి' ఈ పాటలను బృందంతో రాగయుక్తంగా పాడండి.

@KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం-19	కర్నాటక యొక్క సామాజిక ఉద్యమాలు

M7Y8F7

పాఠం పరిచయం:

అధికారులు సమాజానిక, పరిసరాలకు హానికరమైన ప్రణాళికలను అమలు పరిచడానికి ముందుకు వచ్చినపుడు, వానిని వ్యతిరేకించి, ఎదురు తిరిగే హక్కు ప్రజలకు కలదు. కర్నాటకలో ఎప్పుడెప్పుడు ఇలాంటి సందర్భాలు ఏర్పడినా, జాగరూకత కలిగిన పౌరులు పోరాటాలు చేశాలు. అదే సమయంలో, బలహీన, అణచి వేయబడిన, వెనుక బడిన వారు, వారి యొక్క ఆర్థిక, సామాజిక, సాంప్రదాయిక అభివృద్ధి కొరకు పోరాటాలు చేశారు. ఈ పాఠంలో కర్నాటక పర్యావరణవేత్తలు, మహిళలు, రైతులు, దళితులు చేసిన పూర్వ కన్నడ సంస్థలను వివరించడమైనది. దీనికి తోడుగా పంచాయతీ రాజ్ వ్యవస్థ పరిపాలన వికేంద్రీకరణను కూడా వివరించడమైనది.

@KSEEB NOT TO BE REPUBLISHED

సామర్థ్యాలు:

1] పర్యావరణ ఉద్యమాలను ఉదాహరణల సహాయంతో అవగాహన చేసుకుంటారు.

2] మహిళా అభ్యుదయానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను మెచ్చుకుంటారు.

3] రైతులు వారియొక్క సొంత ఆస్తుల కొరకు చేసిన పోరాటాలను విద్యార్థులు తెలుసుకుంటారు.

4] దళిత ఉద్యమాల గురించి నేర్చుకుంటారు.

5] కన్నడ భాషా రక్షణా కొరక ముదలైన ఉద్యమాలను నేర్చుకుని, వానిపై శ్రద్ధను పెంచుకుంటారు.

పర్యావరణ ఉద్యమాలు:

మానవులు, ఇతర జీవులతో పాటు, ఈ భూమిపై మట్టి, గాలి, నీరు, వెలుతురు కొరకు ఆధారపడి ఉన్నాడు. ప్రకృతి యొక్క సమతులనం, సామరస్యం సమాజ

సిద్ధంగా జరుగుతుంటుంది. మానవుడు, నాగరీకుడయ్యే కొలది తన యొక్క అంతులేని అత్యాశ, దురాశతో పర్యావరణాన్ని హాని చేసేలా చేసింది. మానవుడు ప్రకృతిని ఒక అందమైన అద్భుతం కాక ఒక ముడి సరకులా భావిస్తున్నాడు.

పర్యావరణం భూమిలోగల జీవ మరియు నిర్జీవ అంశాలను పొంది ఉంటుంది.

పారిశ్రామికవిప్లవం మరియు వర్తక, వ్యాపార విప్లవాలు పర్యావరణాన్ని చాలా తీవ్రంగా ప్రభావితం చేశాయి. పెద్ద పారిశ్రామికవేత్తలు, సహజ సిద్ధమైన, సంపదలపై నియంత్రణను స్థాపించారు. పర్యవసానంగా కొత్త సమస్యలు పుట్టకొచ్చాయి. ఒక్క మాటలో చెప్పాలంటే మిలియనుల కొద్దీప్రజలు వారి సహజ సంపదలు కోల్పోవడం వల్ల తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారు. 20వ శతాబ్దం యొక్క రెండవ భాగంలో పర్యావరణం యొక్క ప్రాముఖ్యతను ప్రజలలో జాగృతి పరచుటకు 'పర్యావరణ జాగృతి ఉద్యమాలు' బయలుదేరాయి. సా.శ. 1970వ సంవత్సరంలో పర్యావరణ ఉద్యమం ప్రపంచ ప్రచారంగా మొదలై కర్నాటకను చేరింది.

మానవుని యొక్క అవసరాన్ని తీర్చు అన్ని అంశాలు ప్రకృతిలో కలవు, కాని అతని దురాశను కాదు –గాంధీజీ

@KTBS NOT TO BE REPUBLISHED

పశ్చిమ కనుమల్లో గనుల త్రవ్వకాలు మొదలైన తరువాత పర్యావరణ రక్షణా ఉద్యమాలు అనివార్యమైనది 'సహ్యాద్రి గనుల త్రవ్వక వ్యతిరేక ఫోరం', కుదిరే ముఖ్, మరియు చుట్టు పక్కల పాంత్రాల్లో జరుగుతున్న గనుల త్రవ్వక పనులను వ్యతిరేకించుటకు మొదలైనది. కేంద్ర ప్రభుత్వం ఇనుము–ధాతువు తయారీ విభాగాన్ని మొదలుపెట్టింది. దీనివల్ల భద్ర నది కలుషితమై తన తత్వాన్ని పోగొట్టుకుంది. పోరాట ఫలితంగా ప్రభుత్వం కొన్ని పర్యావరణ రక్షణాచర్యలను చేపట్టింది.

సాలుమరద తిమ్మక్క: అడవుల పెంపకం కోసం పోరాడుతున్న ఈమె 284 చెట్లకు తల్లి. ఆమె నిరక్షరాస్యురాలు అయినప్పటికీ వీరు ప్రతి ఒక్కరికి పర్యావరణ సంరక్షణా గురించి శిక్షణను ఇచ్చారు. సా.శ. 2019లో 4వ అతిపెద్ద పురస్కారమైన ''పద్మశ్రీ'' పురస్కారం వీరు పొందారు.



సహ్యాద్రి శ్రేణిలోని ప్రముఖ నదియైన తుంగ నది కలుషిత మౌతున్నట్టు ప్రజలు తెలుసుకున్నాక తుంగనది రక్షణా పోరాటం ప్రారంభమయ్యెను. సహ్యాద్రి పర్వత శ్రేణుల్లోని అడవుల్లో బాలా చెట్లు కనుమరుగై పోయాయి. అడవుల వినాశనాన్ని అరికట్టడానికి, తిరిగి చెట్లను పెంచుతు, అడవులను పెంచుటకు, రక్షించుటకు ''చిప్కో మరియు అప్పికో'' వంటి ఉద్యమాలు పలుచోట్ల ప్రారంభమయ్యాయి. చిప్కో ఉద్యమానికి సుందరలాల్ బహుగుణ గారు చేసిన ఆజీవంత సేవ ఎన్నటికీ మరువలేము.

కార్యాచరణం: అప్పికో ఉద్యమం యొక్క లక్ష్యాలు మరియు ఉద్దేశ్యాలను పట్టిక చేయండి.

అరణ్యశాఖ ముఖ్యమైన వృక్షాలైన నీలిగిరి, అకేశియ వంటి వృక్షాలను పెంచడం ప్రారంభించింది. ఈ ప్రణాళికను ''సామాజిక అటవీకరణం'' అంటారు ఇవి భూగర్భజల స్థాయిని తీవ్రంగా తగ్గిస్తాయిని పర్యావరణ ప్రేమికులు వ్యతిరేకించారు.

దావణగెరె జిల్లాలోని, హరిహర పాలీఫైబరుల యొక్క మాలిన్యాల విడుదల వల్ల తుంగభద్ర నది కలుషితమవ్వడం వల్ల ఈ కంపెనీల విరుద్ధంగా పోరాటాలు నాగాయి. తూర్పు కోన్తా ప్రాంతంలోని ''నారార్జున పవర్ ఆఫ్ కొజేంట్రిక్స్ 'భద్ర అప్పర్ కెనాల్ ప్రాజెక్ట్' విరుద్ధగా జరిగే ఉద్యమం. 'సేవ్ కబ్బన్ పార్క్' పోరాటం, కార్గిల్ సీడ్ కంపెనీ విరుద్ధంగా జరిగే పోరాటాలు పర్యావరణ సంరక్షణా కొరకు జరిగే కొన్ని పోరాటాలకు ఉదాహరణలు.

ఇటీవల జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో కర్నాటక గనుల త్రవ్వకాలకు విరుద్ధంగా జరిగిన ఉద్యమాలు, బళ్ళారి, తుమకూరు, చిత్రదుర్గ, చిక్కమగళూరు, ఉత్తర కెనరా, దావణగెరె, రామనగర మరి ఇతర జిల్లాల్లో జరిగిన గనుల త్రవ్వాకాలు, సహజ సంపదల దోపిడీల కారణంగా వీనికి విరుద్ధంగా జరిగిన పోరాటాలు ఇటీవల వార్తల్లో ప్రాముఖ్యతను పొందాయి అయ్యాయి. పర్యావరణ సమస్యలను సుప్రీం కోర్టు చాలా గంభీరంగా పరగణనకు తీసుకుని తగ్గట్టుగా (జడ్జ్‌మెంట్) తీర్పును ఇచ్చింది.

కర్నాటక లోకాయుక్త యొక్క గంభీర పరిశీలన మరియు ప్రజా ప్రయోజనాల కొరకుతన వివరణాత్మక పరిశోధన నిజంగా ఆదర్శప్రాయమైనది మరియు ప్రస్తావించదగినది. దీని యొక్కతీవ్రమైన ప్రయత్న ఫలితంగా నిదానంగా ప్రకృతి

© DSERT NOT TO BE REPUBLISHED

యొక్క దోపిడీ తగ్గుముఖం పట్టింది. నేటికీ చాలా పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి. రసాయనికి ఎరువుల వాడుకకు విరుద్ధంగాజరిగే పోరాటాలు తమ ప్రాంతలలో మహా విప్లవంలో బాటు కుంటున్నాయి. ఇది చాలా సంతృప్తి కరమైన దశ. కర్నాటకలో 'సేంద్రియ ఎరువుల నియోగం' ఏర్పడి సేంద్రియ వ్యవసాయంవల్ల ఎంతో మంది రైతులు లాభాలు పొందుతున్నారు. ఈ విషయంలో కర్నాటక రాష్ట్రం దేశ రాష్ట్రాలకన్నిటికన్న అగ్రస్థానంలో ఉంది.

మహిళా ఉద్యమాలు:

మహిళల యొక్క ఉద్యమం ప్రాంతలలో మహిళల యొక్క విద్యకు ప్రాముఖ్యాన్నిచ్చింది. కర్నాటకలో శ్రీరంగమ్మ, రుక్మిణమ్మ బి.ఏ. ఆనర్స్ డిగ్రీ పదవిని పొందిన మొట్టమొదటి మహిళలు. ఇందిరమ్మ బెంగళూరు యొక్క మొట్ట మొదటి మహిళా మేయర్. అయినప్పటికీ మహిళా అభ్యున్నతికి ఒక సుదూర స్వప్నమే. మహిళలకు ఆస్తి హక్కులేదు. వివిధ మతాల మహిళలు వివిధ రకాల దోపిడీలకు గురి అవుతున్నారు.

కార్యాచరణం: వివిధ రంగాల్లో వివిధ సాధనలు చేసిన మహిళల పేర్లను పట్టిక చేయండి.

@KTBS NOT TO BE REPUBLISHED

చాలామంది మహిళలు గృహ నిర్బంధాలను తెంచుకుని స్వాతంత్ర్య సమర పోరాటాల్లో పాల్గొని, దేశసేవలో ముందువరుసలో ఉన్నారు. కమలాదేవి చటోపాధ్యాయ, సరోజిని నాయుడు, అరుణ అసిఫ్ అలి, డా॥ ముత్తులక్ష్మి రెడ్డి మనమిక్కడ స్మరించుకోవచ్చు.



కమలాదేవి చటోపాధ్యాయ



అరుణా అసఫ్ అలి

సా.శ. 1975లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు చేసుకోవడం ప్రారంభమయ్యాయి. కర్నాటక ప్రభుత్వం విభిన్న మహిళా సంక్షేమ కార్యక్రమాలు మరియు ప్రణాళికలను అవలంబించిది క్రమంగా మహిళా సంస్థలు ఏర్పడ్డాయి. లెఫ్ట్ సంస్థలు మహిళా ఉద్యోగస్థులనుఏకీకరణం చేయడం మొదలు పెట్టాయి. మహిళా సంస్థలు పట్టణం, బాధించడం, గృహ సంబంధ గొడవలను వ్యతిరేకించాయి. అదే విధంగా మహిళా హక్కుల ప్రచారానికి,మరియు తదనుగుణంగా ప్రస్తుత చట్టాలలో మార్పులు తేవడానికి చాలా ఒత్తిడిని తీసుకు వస్తున్నాయి. ఈ సంస్థలు, శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ తీసుకురావాలని కష్టపడుతున్నాయి. సమర్థవంతమైన పట్టుతో పరిపాలనలో తమ స్థానాన్ని నిలుపుకోవాలని ఈ ప్రయత్నం.

ఈ పోరాటాలన్నింటి ఫలితంగా ప్రభుత్వం చాలా చర్యలు చేపట్టింది. కర్నాటక ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్‌ను మహిళలకు ప్రకటించి భారతదేశంలో మొదటి రాష్ట్రంగా నిలబడింది. ప్రభుత్వం ఉద్యోగాల ఎంపికలో 33% రిజర్వేషన్‌ను పొందడం ద్వారా కొద్దివరకు మహిళలకు న్యాయం చేకూరినట్లే. అడిపల్లల మరియు మహిళల సంక్షేమం కొరకు ప్రభుత్వం ఒక కమిషన్‌ను నియమించింది. ఈ కమిషన్ మహిళలను దోపిడీన నుండి న్యాయున్ని చేకూర్చడానికి ప్రయత్నిస్తుంది.


@KTBS NOT TO BE REPUBLISHED

రైతుల పోరాటాలు:

రైతులను భారతదేశపు వెన్నెముక అని అంటారు. కానీ ఆ వెన్నెముక బలంగా నిలబడడానికి కావలసిన అనుకూలాలు మాత్రం నమకూర్చలేదు. ఇప్పటికీ ప్రభుత్వ చేయూత లేకుండా రైతు జీవించలేకున్నాడు. పారిశ్రామిక వేత్తలు వారి ఉత్పత్తులకు వెల నిర్ణయంచేయగలడు. కానీ రైతు తన ఉత్పత్తులకు వెల నిర్ణయించలేక పోతున్నాడు. వారెప్పుడు వానదేవుని దయపై ఆదారపడి ఉంటున్నారు. ఎప్పుడైతే ప్రభుత్వం తన సహాయం చేయదో అప్పుడు రైతు పోరాటాన్ని చేస్తున్నాడు. ఈ పోరాటాల్లో చాలా మంది రైతుల వారి జీవితాలను బలిగా పెట్టి అమర వీరులు అవుతున్నాడు. ఒక మంచి, ఉన్నతమైన జీవితం వారికి ఒక కల లాంటిది.

రైతుల పోరాటాలు ముఖ్యంగా భూ స్వాములకు వ్యతిరేకంగా చేస్తాయి. సా.శ. 1951లో శివమొగ్గ జిల్లాలోని కొడగు అనే ప్రాంతంలో స్వాతంత్ర్యానంతరం మొట్టమొదట రైతుల పోరాటం జరిగింది. ఈ పోరాటాన్ని వారి ఉత్పత్తుల కొలిచే కొలపాత్ర పరమాణం మార్చాలని చేశారు. క్రమంగా రైతులు వారిపై దోపిడీలకు గురిచేసే లోనే పావతి, టిల్లర్లు, ఇతర సమస్యల కొరకు పోరాటాలు ప్రారంభించారు. సమాజవాది పార్టీ యొక్క శాంతవేరి గోపాలగౌడ ఈ పోరాటానికి నాయకుడు. ఈ ఉద్యమానికి మద్దతు ఇవ్వడానికి డా॥ రామ మనోహర్ లోహియా ఈ ప్రాంతాన్ని దర్శించాడు.

కార్యాచరణం: ''నా. డిసౌజ'' రాసిన 'కోలగ'న నవలను చదివి రైతుల పరిస్థితిను గురించి వ్యాసంరాయండి.



ఎం.డి.నంజుండ స్వామి

సా.శ. 1950లో ఉత్తర కన్నడ జిల్లాలో సమాజవాది రైతులు పోరాటాన్ని చేశారు. సా.శ. 1972లో కోలార్‌లో 'భూమి స్వాధీన ఉద్యమం' (Land acquisition movement) జరిగింది. సా.శ. 1980లో మలప్రభ రైతులు వారి పత్తిపంట నష్టపోయినపుడు ప్రతిఘటన చేశారు. పోలీసు కాల్పుల్లో కొంతమంది రైతులు తమ ప్రాణాలను పోగొట్టుకున్నారు. రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా సహాయ–నిరాకరణోద్యమాన్ని కొనసాగించారు. ఈ సంఘటలో నవగుంది, నరగుంద. సవదత్తిలో ఇరవై మందికి పైగా రైతులు తమ ప్రాణాలు పోగొట్టుకున్నారు.

ఈ సంఘటనల పర్యవసానంగా రైతులు వారి సొంత సంస్థలను స్థాపించడానికి ప్రారంభించారు. శివమొగ్గ జిల్లాలో కర్నాటక రాష్ట్ర రైతుల అసోసియేషన్ ప్రారంభమై ప్రాంతీయ సమస్యల పరిష్కారానికి దోపదపడుతున్నది. ఇది పాశ్చాత్య కంపెనీల ప్రవేశాన్ని వ్యతిరేకించిది. కారణం దీనివల్ల భారతీయ ప్రజలు దీర్ఘకాల ప్రతికూల ప్రభావాలకు గురైనారని భావించింది. కర్నాటక రాజ్య రైతులు అసోసియేషన్, కిసాన్ సభ దలిత సంఘర్ష సమితి, రైతుల మరియు కార్మికుల అసోసియేషన్, మరి ఇతర సంస్థలు రైతుల సమస్యల కొరకు వాని గొంతును విప్పాయి. రైతులు పోరాటాల్లో ఎం.డి. నంజుండి స్వామి, సుందరేష్, పుట్టణ్ణయ్య, కాడిడలు శ్యామన్న మరి ఇతరులు ప్రముఖలు.

కార్యాచరణ: బాగూరు నవిలె ఉద్యమం గురించి వివరాలను సేకరించండి.

© KTBS NOT TO BE REPUBLISHED

దళిత ఉద్యమం:

ప్రముఖ మనోవేత్త ఆర్.డి. లియాంగ్ తన సాహిత్యాల్లో అద్భుతమైన వాక్యాన్నిచ్చారు. ''వేరే వారి అనుభవాలను అర్థం చేసుకో గలం. కానీ అదే అన ుభవాలను అనుభవించలేం ''అని దళితులు, మరియు మహిళల విషయానికొస్తే ఇది అక్షరశః సత్యం వారిని అతి తక్కువలో తక్కువగా పరిగణించబడుతున ్నది. దళితులుగా పుట్టారన్న ఒక్కొక్క కారణంలో వారు సంఘం నుండి దూరంగా 'అంటరాని వారు' అని వెలి వేరు బడ్డారు. చరిత్రలో ఈ విచక్షతకు వ్యతిరేకంగా జరిగిన చాలా పోరాటాలను చూడవచ్చు. కాని బ్రిటిష్ వారి ప్రాంతీయ పాలనలో వీరీ ముఖ్య అంశంగా చాలా చర్చలు జరిగాయి. సా.శ. 1930లో గాంధీజీ మరియు అంబేడ్కర్ మధ్య జరిగిన చర్చలు దీనికి ముఖ్య ఉదాహరణలు. వారిరువురి లక్ష్యాలు ఒకటే అయినా, విధానాలు వేరుగా ఉన్నవి.

మైసూర్ మహారాజైన పదవ చామరాజ వడియర్ గారు స్వామి వివేకానంద గారిని కలిసాక, దళితలు సమస్యలను గంభీరంగా పరిగణించి వారికి ప్రత్యేక పాఠశాలలను ప్రారంభించారు.

సా.శ. 1936లో, ప్రముఖ దలిత నాయకుడైన ఎం.సి. రాజాగారి అధ్వర్యంలో మైసూరు రాజభవనం లోనికి దళితుల ప్రవేశం మొట్ట మొదటి సారిగా జరిగింది.

గతంలో దళితుల కోసం దళితేతర వర్గాలు పోరాడారు. కానీ ప్రస్తుతం దళితులే వారి హక్కుల కోసం తీవ్రంగా పోరాడుతున్నారు. డా।। బి.ఆర్. అంబేడ్కర్ గారి ఆదర్శాలో వీరి యొక్క ప్రేరణ. దళిత ఉద్యమాలకు అందే పదజాలం – విద్య, సంస్థలు మరియు పోరాటం. వీరు రాజకీయ సాధనే వారి సమస్యలకు పరిహారం అని తెలుసుకున్నారు.

దళితుల్లో డా।। బి.ఆర్. అంబేద్కర్ గారినే 'ఆత్మాభిమానానికి' చిహ్నంగా అందరూ గుర్చించారు. అందకే వీరిని దళిత సూర్య అని పిలుస్తారు. (దళిత సూర్య) కర్నాటకను కూడా ఈ అభివృద్ధి మాటలు చుట్టుముట్టాయి.

20వ శతాబ్దంలో బ్రాహ్మణేతర ఉద్యమాల దళితులను పరిగణించలేదు. దీన్ని వ్యతిరేకిస్తూ దళిత ఉద్యమాలు సా.శ.1970లో ఒక నిర్ణయాత్మక శక్తిగా పెరిగింది. హైదరాబాద్ కర్నాటక (కళ్యాణ కర్నాటక అని కూడా పిలుస్తారు)లో

© KTBS NOT TO BE REPUBLISHED

బి. శ్యామసుందర్ గారు 'భీమసేన సంస్థ'ను స్థాపించారు ''బసవలింగప్ప బూసా సంఘటన'' (సా.శ. 1973) దలిత ఉద్యమానికి ఒక కొత్త మలుపునిచ్చింది.

మైసూరు లోని ఒక సభలో, మంత్రి బసవలింగప్ప కన్నడ సాహిత్యం మేత సాహిత్యంగా అయినట్టు తన ఆభిప్రాయాన్ని వ్యక్తపరచారు. ఈ వ్యాఖ్యను వయ్తిరేకిస్తూ కర్నాటక రాష్ట్రం అంతా నిరసన వ్యక్తం చేసింది. చివరకి బసవలింగప్ప రాజీనామా ఇవ్వవలని వచ్చింది. ఈ సంఘటన దళితుల జాగృతి వృద్ధి చెందేలా దోహదపడింది.

తరువాత సా.శ. 1976లో దళితుల ''రచయితలు మరియు కళాకారుల సంఘం'' భద్రావతిలో ప్రారంభమైనది. కర్నాటక దళిత ఉద్యమాల యొక్క దృఢమైన అడుగులు ఈ సంఘలో గుర్తించదగినది. ఈ సంఘం యొక్క సంరక్షణాలో క్రమం గా 'కర్నాటక దళిత సంఘర్ష సమితి' రూపొందింది. ప్రొఫెసర్ బి. కృష్ణప్ప ఈ సమితికి రాష్ట్ర కన్వీనర్ అయ్యారు. ఈ విధంగా డి.ఎస్.ఎస్. (దళిత సంఘర్ష సమితి) సంస్థా స్వరూపాన్ని పొందింది.

క్రమంగా దళిత సంఘర్ష సమితి తన పరిధీని విస్తరించింది. ఉద్యోగస్థుల, మహిళల, మునిపాలిటీ కార్మికుల, విద్యార్థుల, రచయితల, మరియు కళాకారుల సంఘులుగా దీని శాఖలు విస్తరించాయి. సాంప్రదాయికంగా భూములు లేని దళితులు, భూమి కావాలని డిమాండు చేశారు. విద్యాభివృద్ధితో అధికార కేంద్రాలకు భద్రతతో కూడిన ప్రవేశాలను కల్పించడం దళిత ఉద్యమం యొక్క మరొక లక్ష్ యం. అయితే కాలానుగతంగా, దళిత సంఘర్ష సమితి సభ్యుల్లో భిన్నాభిప్రాయాలు ఏదురయ్యి కొత్త సంస్థ, కొత్త పేర్లతో దీనినుండి ఉద్భవించారు.

కార్యాచరణం: దేవనూరు మహాదేవ మరియు డా।। సిద్ధలింగయ్య గార్ల కార్యాల గురించి సమాచారాన్ని సేకరించండి.

రచయితలైన దేవనూరు మహాదేవ మరియు డా।। సిద్ధలింగయ్యగార్లు వారి రచనలతో దళితుల జీవితాలను బయటి ప్రపంచానికి బహిర్గతం చేశారు. దళిత సంఘులు ఏర్పడడానికి, ఇతర దళితుల రచనలు నిర్ణయాత్మక పాత్రను వహించారు. అయితే ఇంకా చాలా చేయాల్సి ఉన్నది.

NOT TO BE REPUBLISHED @KTBS

'కన్నడను రక్షించు' ఉద్యమం:


కర్నాటక అనుసంధాన ఉద్యమం, కన్నడికులలో ఐకమత్యం అనే విశ్వాసాన్ని మరియుభావనలను లేవనెత్తాయి. కన్నడ రచియతలు ఈ భావాన్ని కల్పించే కన్నడ భాషను వారి సాహిత్యంలో సృష్టి చేశారు. ఈ విషయంగా కన్నడ సంప్రదాయ మరియు పూర్వకన్నడ సంస్థలు చాలా దోహద పడ్డాయి. సా.శ. 1960లో బెంగళూరులో ఇతర భాషలు మాట్లాడే వారి సంఖ్య ఎక్కువైనపుడు ఎ.ఎన్. కృష్ణరావు (అ.న.కృ), చిదానందమూర్తి, ఎం.ఎన్. రామమూర్తి, వాటాల్ నాగరాజ్ మరి ఇతరులు, కర్నాటక యువరాజ సభ, కన్నడ జాగృత పరిషత్, కన్నడ శక్తి కేంద్రాలతో పాటుగా కన్నడ భాషయొక్క, కన్నడిగుల, కర్నాటక ఆధిపత్యాన్ని సంపాదించుటలో సఫలమైనారు. దీనితో పాటుగా చాలా ఇతర సంఘాలుకన్నడమట్టిని, నీటిని, భాషను భద్రపరచుటలో చాలా చైతన్యవంతంగా పనిచేస్తున్నాయి.

గోకాక్ ఉద్యమం:

ఒక విధంగా చెప్పాలంటే సా.శ. 1980 కన్నడ భాషయొక్క ఉనికి కొరకు చేసిన పోరాటాల సమయం సా.శ. 1982లో గోకాక్ నివేదికను అమలు పంచవలసినదిగా డిమాండు చేస్తూ నిర్ణయాత్మక చారిత్రక పోరాటం మొదలైనది. కన్నడ సముదాయ అంతా ఒక్కటై ఈ ఆందోళను చేపట్టారు. కర్నాటకలో భాషాపరంగా అల్పసంఖ్యాకులు కన్నడ భాషనునేర్చుకుండా కేవలం వారి మాతృభాషలోనే విద్యను అభ్యసించాలి. అనే మొండి వైఖరితో ఉండిరి. అప్పటి ముఖ్యమంత్రి ఆర్. గుండూరావ్ ఉడిపిని దర్శించగా ఉడిపి మఠాధిపతులుసంస్కృత భాషకు ప్రాముఖ్యత ఇవ్వాలని డిమాండు చేశారు. దీని ఫలితంగా ఏ భాషను 'భాషా మాధ్యమం'గా చేయాలనే సమస్య ఎదురైంది. కావున డా. వినాయక కృష్ణ గొకాక్ గారి అధ్యక్షతన విద్యలో వివిధ భాషల స్థానాన్ని నిర్ణయించుటకు ఒక కమిటిని ఏర్పాటు చేశారు. ఈ కమిటి కన్నడ భాషకే ప్రాముఖ్యతనివ్వాలని, విద్యలో కన్నడ భాషను నేర్పడం తప్పని సరి (నిర్బంధం) అని శ్లాఘించారు. ముందు వందలు, యాభై మార్కులలో 'త్రిభాషా సూత్రాన్ని' ఈ కమిటి శిఫార్సు చేసింది. ఈ త్రిభాషా సూత్రంలో కన్నడ భాష ప్రథమ భాషయై 150 మార్కలు దీనికి కేటాయించాలని శిఫార్సు చేసింది.

© KTBS NOT TO BE REPUBLISHED

అప్పటి ప్రభుత్వం గోకాక్ నివేదికను ఆమోదించలేదు. రాష్ట్రమంతా కన్నడ సినీ నటుడు డా।। రాజకుమార్ ఆధిపత్యాన చాలా తీవ్రమైనం ఆందోళన జరిగింది. ఈ ఆందోళనకుమద్దతునిస్తూ సాహిత్యకారులైన కువెంపు, పాటిల్ పుట్టప్ప మరి ఇతరులు వారి సాహిత్యాలను ప్రచురించారు.



డా. వినాయక కృష్ణ గోకాక్



డా।। రాజకుమార్

గోకాక్ ఆందోళన యొక్క ముఖ్య నినాదాలు – ''పేరు కర్నాటక'', ''మన ఊపిరే కన్నడ'', ''మన పోరాటం కన్నడ అభివృద్ధి చెందాలి'', ''గోకాక్ నివేదికను అమలుచేయాలి'' ''కర్నాటక కన్నడ యొక్క సుగంధంలో నిండిని'' మొదలైనవి.

© KTBS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

I. కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.

1. సుందరలాల్ బహుగుణ ప్రారంభించిన ఉద్యమం _____.
2. జాతీయ మహిళా దినోత్సవం _____లో ప్రారంభమైంది.
3. దళిత సూర్యుడుగా ప్రసిద్ధ కెక్కినవారు _____.
4. భాషా సమితి _____గారి నేతృత్వంలో నిర్మాణమైంది.

II. ఒక పదం లేదా ఒక వాక్యంలో సమాధానమివ్వండి.

1. 'తుంగ మూలాన్ని రక్షించండి' ఉద్యమం ఎందుకు ప్రారంభమైంది?
2. 'అప్పికో ఉద్యమం' అనగానేమి?

3. 'సామాజిక అటవీకరణం' అనగానేమి?

4. బి.ఎ. ఆనర్స్ డిగ్రీ పదవిని పొందిన కర్నాటకలోని మొట్టమొదటి మహిళ ఎవరు?

III. రెండు లేదా మూడు వాక్యాల్లో సమాధానమివ్వండి.

1. ఎందుకు మనము పురాతన చెరువులను కాపాడాలి?

2. ప్రముఖ పర్యావరణ ఉద్యమాల పేర్లను పేర్కొండి.

3. దళిత ఉద్యమం ఎందుక ప్రారంభమైంది?

4. దళత ఉద్యమం యొక్క బీజ మంత్రాలు ఏవి?

IV. చర్చించండి.

1. దళిత ఉద్యమాన యొక్క సాధనలు.



కార్యాచరణాలు:

- దళిత గృహాలను సందర్శించి వారి ఆర్థిక, సామాజిక, సాంప్రదాయక, సంస్కృతుల గురించి తెలుసుకోండి.
- గోకాక్ రిపోర్టు యొక్క శిఫార్సులను ఇంకా అధిక వివరాలను సేకరించండి.

© KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం–20	కర్నాటక – ఆర్థిక మరియు సామాజిక పరివర్తనలు

Z6N5I9

పాఠం పరిచయం:

ఈ పాఠంలో కర్నాటకలో స్వాతంత్ర్యానంతరపు కాలఘట్టంలో జరిగిన సామాజిక మరియు ఆర్థికాభివృద్ధి యొక్క మూల అంశాలను తెలుసుకునే ప్రయత్నం చేయబడింది

కొన్ని వర్గాలు అభివృద్ధి యొక్క సింహభాగం పొందితే మిగిలినవి. దీని పరిణామమే సామాజిక అసమతూలనం. దీనిని నిర్మూలించడానికి రాజ్యాంగ ఆశయాల చౌకట్టులో ప్రభుత్వం భూ సంస్కరణలు, వెనుకబడిన వర్గాల కమిషన్‌ల నియామకాలు మొదలగు కార్యక్రమాలు చేపట్టింది.

సామర్థ్యాలు:

1] స్వాతంత్ర్యానంతరం కర్నాటకలో జరిగిన సామాజిక మరియు ఆర్థిక క్షేత్రాల సాధనలు తెలుసుకోగలరు.

2] భూసంస్కరణాలను చట్టం యొక్కఉద్దేశం, పరిణామాలను అర్థం చేసుకోగలరు.

3] వెనుక బడిన వర్గాల కమిషన్‌లు చేసిన సేవలను మెచ్చుకోగలరు.

© KTBS NOT TO BE REPUBLISHED

భూసంస్కరణలు:

భూసాగులోగల సమస్యలను నిర్మూలించడానికి జారీచేసిన విధానాలను భూసంస్కరణలు అంటారు. భూమి మానవుని జీవిత అవిభాజ్య అంగం. అతడు తనబ్రతుకును రూపించుకొవడానికి భూమిపై ఆధారపడ్డాడు. అయితే భూమి సముదాయలన్నింటికి అన్నివర్గాలకు సమానంగా పంపకం జరగలేదు. ఈ భూసాగులోగల అసమానతలను నిర్మిలించు దృష్టితో భూసంస్కరణలు చేపట్టడమైంది.

గతంలో భూ యజమనుల పరమైన హక్కులు ఉన్నాయే మినహా కౌలుదారుల పరమైన హక్కులు తీవు. దీనివలన సంపదల క్రోఢీకరణ మరియు పంపకాలలో

గణనీయమైన అసమతులనం ఏర్పడింది. భూ సంస్కరణల ద్వారా సమ సమాజాన్ని రూపించి ప్రమతాన్ని సా.శ. 1970వ దశాబ్ధంలో చూడవచ్చు. రైతులు, దళితుల ఉద్యమాన పరిణామంగా భూపంపకాల ప్రశ్నలు ఉద్భవించాయి. భూహీన కింద వర్గాలకు భూమిని ఇవ్వాలని అనేక పోరాటాలు జరిగాయి. దీని పరిణామంగా భూ సంస్కరణలు ప్రముఖ అంశాలయ్యాయి.

1. **జమీన్దారి పద్ధతి నిర్మూలనం:** భూమిపైన భూయజమాన వర్గపట్టును పరిమితం చేయడం ఈ విధానం ఉద్దేశం భూ సంస్కరణలలో ఇది ముఖ్యమైనది. సా.శ. 1955లో భారతదేశ మాజి ఉపరాష్ట్రపతి బి.డి. జత్తిగారి నేతృత్వంలో ఒక సమితి నిర్మించడమైంది. ఈ సమితి భూసంస్కరణలు చేపట్టు నేపథ్యంలో కొన్ని శిఫారస్సులు చేసింది. ఈ సమితి ప్రతి కుటుంబానికి గరిష్ట ప్రమాణలలో, అనగా 116 ఎకరాలు మెట్టభూమి. 27 ఎకరాలు మాగాణి భూమి ఉండవచ్చని శిఫారసు చేసింది. ఈ శిఫారసులు ఉన్నత వర్గాల పరంగా ఉండేవి. సా.శ. 1957లో అమల్లోకివచ్చిన ఈ శిఫారసులు గల వ్యవస్థను నిర్ణయాత్మకంగా మార్చడానికి సాధ్యంకాలేదు. సా.శ. 1974లో భూసంస్కరణల చట్టాలు ఈ పద్ధతిని నిర్మూలించడంలో నిర్ణయాత్మకమయ్యాయి.

ఒక ఎకరాకు 100 సెంట్లు లేదా 40 కుంటలు

2. **గుత్తి పద్ధతిలో సంస్కరణలు:** భారతదేశ కౌలుదారులు అనేక సమస్యలు ఎదుర్కొనేవారు. అవి–ఎక్కువ ప్రమాణంలోకౌలు, భూసాగులో అభద్రత మరియు సాగు బడికాని భూహీన కార్మికులు. ఈ సమస్యను నిర్మూలించడానికి సా.శ. 1947లో ముఖ్యమంత్రి డి. దేవరాజ అరస్ దున్నేవాడికే భూసాగు అను విప్లవాత్మక చట్టాన్ని కర్నాటకలో అమలు చేసారు. భూస్వాముల నుండి (కౌలు) గుత్తకు చేస్తున్న అనేక మంది భూహీనులు భూయజమానులయ్యారు.

సా.శ. 1974నాటి భూసంస్కరణా (సరవణ) చట్టంలోని ప్రముఖ అంశాలు:

1. అన్ని రకాల కౌలను రద్దు చేసింది.
2. రైతుకి తాను దున్నుతున్న భూమిపైన తన హక్కును స్థాపించడానికి అవకాశం కల్పించడమైంది.
3. గుత్తిలోని భూమి అంతా ప్రభుత్వస్వాధీనంలో కలిసింది భూమి పైన హక్కును పొందాలని కోరుకునేవారు మరియు పరిహారం పొందవలసినవారు ట్రిబ్యునల్స్ న్యాయమండళి ద్వారా అర్జీ వేసుకోవాల్సి వచ్చింది.

© KSBSE NOT TO BE REPUBLISHED

4. ట్రిబ్యునల్స్ నిర్ణయం అంతిమ దాని నిర్ణయాన్ని ఉన్నత న్యాయాలయంలో మాత్రమే ప్రశ్నించవలసి ఉండేవి.

3. **గరిష్టసాగుబడి పరిమితి:** సా.శ. 1957 తరువాత జరిగిన ప్రముఖ ప్రయత్నాలు సా.శ. 1970వ దశాబ్దంలో జరిగాయి. ఒక కుటుంబం పొంది ఉండగల భూమి గరిష్ట పరిమితిని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్టపరిచింది.

సా.శ. 1974లో భూగరిష్టపరిమితిని కింది విధంగా నిర్దిష్టపరచబడింది. నీటి సౌకర్యం లేని శుష్కభూమి అయితే దాని పరిమిత ఒక కుటుంబునికి '54' ఎకరాలుండాలి. నీటి సౌకర్యం ఉంది, రెండు లేదా అంతకంటే ఎక్కువపంటలు పండిస్తున్నచో ప్రతికుటుంబానికి 10 నుండి 19 ఎకరాలుపండవచ్చు ఒకే పంటగల నీటి పారుదల భూమితఆయితే ఒక కుటుంబానికి గరిష్టంగా '27' ఎకరాలు నిర్ధిష్టపరచడమైంది. సా.శ. 1977లో ''ఇనాం'' పద్ధతి చట్టం అనుల్లోకి వచ్చింది.

ఇనాం పద్ధతి చట్టం గురించి ఎక్కువ వివరాలు సేకరించండి.

4. **ఆర్థిక సాగుబడుల నిర్మాణం:** ఏ దిగుబడిలో వ్యవసాయ దారులు వ్యవసాయ ఖర్చులు తీసివేసి తనకు, తన కుటుంబం ప్రశాంతంగా ఉండటానికి కావలసిన ఆదాయం పొందగలరో అలాంటి జీవనాధార సాగుబడిని ''ఆర్థిక సాగుబడి'' అంటారు. సాగుబడుల క్రోడీకరణం మరియు గరిష్ట ప్రమాణ పరిమితి వలన చాలామంది రైతుల జీవన స్థాయి సంస్కరించబడింది.

5. **సహకార వ్యవసాయాభివృద్ధి:** రైతుల స్వయం ప్రేరణతో సహకార సంఘులను స్థాపించుకొని తమ సాగు బడులన్నింటిని సహవాస పర్యవేక్షణను ఒప్పించి ఒకటిగా కలసి సాగుబడి చేస్తారు. ఉత్పాదనలు చేతికొచ్చాక భూమితి శాశ్వత అభివృద్ధికి అవసరమైన పెట్టుబడిని తీసి ఉంచి మిగిలిన భాగాన్ని పంచుకొంటారు. దీనిని ''సహకార వ్యవసాయ పద్ధతి'' అంటారు.

భూసంస్కరణల వలన భూహీనులకు భూసాగు హక్కుటిన్న ప్రమాణంలో లభించింది. సాగుబడిదారుల హక్కులను కాపాడటమైంది. సహకార వ్యవసాయ పద్ధతి వలన రైతులు కొంత వరకు లాభాలు పొందడానికి సాధ్యమైంది. అయితే సహకార వ్యవసాయ పద్ధతిని కూడా నిరీక్షించిన ప్రమాణంలో ప్రజలకు ఒప్పుకోదగిన వ్యవసాయ పద్ధతి కాలేక పొయింది.

@KTBS NOT TO BE REPUBLISHED

వెనక బడిన వర్గాల కమిషన్‌లు:


భారతీయ సామాజిక వ్యవస్థ అసమానతలతో కూడియుంది శ్రేణికృత కులవ్యవస్థ వలన అనేక కులాలు వెనక బడే ఉన్నాయి. ఆంగ్లేయుల భారత దేశానికి వచ్చిన తరువాత కొత్త సామాజిక చలనశీలత ప్రారంభమైంది.

ఆంగ్లేయుల పరిపాలనాలో ఎటువంటి కులవర్గాల తారతమ్యం లేకుండా అందరూ ఆంగ్ల భాషను నేర్చుకోనడానికి అర్హులైరి. ఆంగ్లభాష నేర్చుకొన్న వారికి బ్రిటిష్ ప్రభుత్వంలో కొత్త అవకాశాలు లభించాయి. బ్రాహ్మణేతరులు విద్యాభ్యాస క్షేత్రానికి వచ్చిన తరువాత వారిలో క్రొత్త హెచ్చరిక ప్రారంభమైంది బహుసంఖ్యాకులైనప్పటికీ తమ వర్గాలకు ప్రభుత్వం ఉద్యోగాలలో సరైన ప్రాతినిధంయ ఉండేది కాదు. దీని పరిణామంగా మైసూరు సంస్థానంలో బ్రాహ్మణేతరులు. సావుకారు చెన్నయ్య, యం. బసవయ్య మొదలగువారి నేతృత్వంలో బ్రహ్మణేతర ఉద్యమాన్ని పుట్టించారు.

© KTBS NOT TO BE REPUBLISHED

నాల్వడి కృష్ణరాజు ఒడెయర్ కాలంలో భారత దేశంలోనే మొట్టమొదటిగా వెనుకబడిన వర్గాల కమిషన్‌ను న్యాయమూర్తి లెస్లె సి. మిల్లర్ అధ్యక్షతన సా.శ. 1918లోనియమించబడింది. ఒక కులంలో ఐదు శాతం లేదా అంతకంటే ఎక్కువ మంది ఇంగ్లీష్ వారున్నచో అలాంటి వారిని కొనసాగినవారుగా ఈ సమితి అభిప్రాయపడింది. సా.శ. 1921లో మైసూరు రాష్ట్రంలో ప్రథమ రిజర్వేషన్ కేటాయింపు ఆజ్ఞ అమల్లోకి వచ్చాయి.

ముఖ్యమంత్రి డి. దేవరాజ్ అరసుగారు సా.శ. 1975లో ఎల్.జి. హావనూరు నేతృత్వంలో మొదటి వెనుక బడిన వర్గాల కమిషన్‌ను నియమించారు. సా.శ. 1975వ సంవత్సర ఎస్.ఎస్.సి. పరీక్షలో ఉత్తర్ణులైన వివిధ కులాల విద్యార్థుల శాతాన్ని కులాల వెనుకు బాటు తనాన్ని గుర్తించాడానికి కొలమానంగా తీసుకోబడింది. హావనూరు నివేదిక ఆధారంగా సా.శ. 1977లో ప్రభుత్వం ఆజ్ఞను



ఎల్.జి. హావనూరు

అమల్లోకి తేవడమైయింది. ఇది ఒక విప్లవాత్మక ఆజ్ఞ అయింది. వెనుక బడిన వర్గాలు ఆర్థికంగా, రాజకీయంగా సబలులు కావడానికి ఈ ఆజ్ఞ చాలావరకు కారణమైంది. ఈ నివేదికలోగలలో పాలను సరిచేయవచ్చు అను నమ్మకాన్ని కర్నాటక ప్రభుత్వం న్యాయాలయానికి ఇచ్చింది దీనిపరిణామంగా సా.శ. 1983లో టి. వేంకటస్వామి కమిషన్ నియమించ బడింది. ఈ రాజకీయ ఒత్తిడి కారణాల వలన వెంకటస్వామి నివేదికనుప్రభుత్వం ఒప్పుకోలేదు. ముఖ్యమంత్రి రామకృష్ణ హెగ్డే పరిపాలనా అవధిలో న్యాయమూర్తి ఒ. చిన్నప్పరెడ్డి నేతృత్వంలో ఒక సమితి నిర్మా మయింది ఈ నివేదిక శిఫారసులు కూడా రాజకీయ ఒత్తిళ్ళవలన అమల్లోకి రాలేదు.

ఇప్పటివరకు అమలైన వెనుకబడిన వర్గాలన్నింటికి సంబంధించిన రిజర్వేషన్ ఆజ్ఞన రాజీ సూత్రం అజ్ఞానమ్యాయే తప్ప ఏదికూడా వైజ్ఞానికి నివేదికల శిఫారసులపైన తయారు చేసిన ఆజ్ఞలు కాలేదు.

పంచాయతి రాజ్ వ్యవస్థ:



నజీర్‌సాబ్

పంచాయతి రాజ్ వ్యవస్థ పరిపాలనా వికేంద్రీకరణ వ్యవస్థ ఏమిటినేది సరళభాషాలో చెప్పాలంటే స్థానికులకు పరిపాలనలో పాల్గొను నిర్ణయాలను తీసుకొను అధికారాలివ్వడమే ఈ వ్యవస్థయొక్క ప్రధాన ఆశయం. భారత దేశానికి స్థానిక స్వయం పరిపాలన వ్యవస్థయొక్క ఉన్నానూ స్వాతంత్ర్యా నంతరం దానికి రాజ్యంగపరమైన రూపం ఇచ్చు కార్యం అమల్లోకి వచ్చింది. కేంద్రప్రభుత్వం సా.శ. 1955లో బలవం తరామ్ మెహతా అధ్యక్షతన ఒక సమితి నిర్మించింది. ఈ సమితి మూడు దశల స్థానిక పరిపాలనా వ్యవస్థను శిఫారసు చేసింది.

ఈ అభివృద్ధి నేపథ్యంలో అస్థి రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసత్తాత్మక వికేంద్రీకరణ ఆశయానికనుగుణంగా సా.శ. 1959లో మైసూరు గ్రామ పంచాయతీలు స్థానిక మండళ్ళ నియమాలను అమలు చేసింది. తద్వారా కర్నాటకలో ప్రజాసత్తాత్మక సంస్థలకు శాశ్వత ఆశ్రయం కల్పించింది. కొత్త చట్టం ప్రకారం పరిపాలనా వ్యవస్థయొక్క మూడ దశలు కిందివిధంగా ఉంటాయి.

NOT TO BE REPUBLISHED @KTBS

- గ్రామ పంచాయతి
- తాలూకా పంచాయతి
- జిల్లా పంచాయతి

కర్నాటకలో సా.శ. 1983లో పరిపాలకు వచ్చిన జనతా ప్రభుత్వం పంచాయతిరాజ్ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. దీని బాధ్యత అప్పటి పంచాయతి రాజ్ శాఖా మంత్రి శ్రీ అబ్దుల్ నజీర్‌సాబ్ దళిత వెనుకబడిన మరియు మహిళా వర్గాలకు స్వయం పరిపాలనలో పాల్గొనుఎక్కువ అవకాశాలు పంచాయతి రాజ్ వ్యవస్థ సమకూర్చింది. ఈ కొత్త వ్యవస్థను క్రమేణ కర్నాటకలోని సామాజిక మరియురాజకీయ భూపటాన్నే మార్చేసింది.

కొత్తపదం:

కౌలు: భూయజమాని మరియు కౌలుదారుని మధ్య జరుగు ఒప్పందం ఫలితంగా కౌలుదారుడు మొత్తం ఉత్పత్తిలో పొందు భాగం.

@KTBS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

I. ఖాళీలను సరైన పదాలతో పూరించండి.

1. బి.డి. జత్తిగారు భారత దేశ _____ అయ్యారు.
2. సా.శ. 1974లో కర్నాటక రాష్ట్రముఖ్యమంత్రి _____.
3. సా.శ. 1975లో నియమించబడిన మొదటి వెనకబడిన వర్గాల కమిషన్ అధ్యక్షులు _____.
4. కార్నాటకలో పంచాయతి రాజ్ వ్యవస్థ యొక్క బాధ్యులు _____.

II. రెండు లేదా మూడు వాక్యాలలో సమాధానాలివ్వండి.

5. భూ సంస్కరణలు అనగానేమి?
6. కర్నాటకలో అమలైన ముఖ్యమైన భూసంస్కరణలు ఏవి?
7. ఆర్థిక సాగుబడి అనగా నేమి?

8. ఒక కుటుంబంపొంది ఉండగల భూమి గరిష్ట పరిమితి కర్నాటక ప్రభుత్వం ఎందుకు నిర్దిష్ట పరిచింది?

9. సహకార వ్యవసాయ పద్ధతి అనగానేమి?

10. ఎల్.జి. హావనూరు కమిషన్ వెనుక బాటుతనాన్ని ఎలా గుర్తించింది?

11. పంచాయతి రాజ్ వ్యవస్థ ఎందుకు మహత్తరమైంది?



కార్యాచరణలు:

- పాఠశాలలో గ్రామ పంచాయితి మాదరి సభను ఏర్పరచండి (ఉపాధ్యాయుల సహాయం పొందండి)
- మీ పంచాయతి నిర్మాణం మరియు కార్యవ్యాప్తి గురించి వివరాలు సేకరించండి.

@KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం-21	వివిధ రంగాలలో పురోగతి

F2F7E4

పాఠం పరిచయం:

సామాజికమరియుఆర్థికఅభివృద్ధిప్రక్రియలోకమ్యూనికేషన్యొక్కపాత్రచాలా పెద్దది. వ్యవసాయం, పరిశ్రమలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు బయో టెక్నాలజీలో వచ్చిన విప్లవాలు కర్నాటక పురోగతిలో నిర్ణయాత్మక పాత్ర పోషించాయి. ప్రస్తుత పాఠంలో వీటిన్నింటి గురించి సంక్షిప్త పరిచయం ఇవ్వబడింది.

సామర్థ్యాలు:

1] రాష్ట్ర సామాజిక, ఆర్థికాభివృద్ధిలో మాస్ మీడియా పాత్రను విద్యార్థులు అర్థం చేసుకుంటారు.

2] ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, బయో టెక్నాలజీలో వచ్చిన విప్లవాల ఫలితంగా రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో జరిగిన మార్పులు గురించి సామాచారాన్ని సేకరిస్తారు.

3] వ్యవసాయం, పరిశ్రమలు మరియు ప్రాథమిక సౌకర్యాలలో పురోగతిని ప్రశంసిస్తారు.

NOT TO BE REPUBLISHED @KSCERT

మాస్ కమ్యూనికేషన్ (సమూహ మాధ్యమాలు):

ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి లేదా ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి వార్తలు లేదా సమాచారాన్ని పంపే ప్రక్రియను 'కమ్యూనికేషన్ సిస్టమ్' అని అంటారు. మన పూర్వీకులు వివిధ కాలల్లో కమ్యూనికేషన్ యొక్క విభిన్న రూపాలను ఉపయోగించారు. ఉదాహరణకు – పాత రోజుల్లో పావురాలు, ఒంటెలు మరియు ఇతర కమ్యూనికేషన్ మాధ్యమంగా ఉపయోగించబడ్డాయి.

ఆధునిక కాలంలో కమ్యూనికేషన్ వ్యవస్థలో విప్లవాత్మక మార్పుల చోటు చేసుకున్నాయి. ఈ విప్లవం భారతదేశంలో పాశ్చాత్యదేశాలు వారసత్వం. పోస్ట్ అండ్ టెలిగ్రాఫ్ వ్యవస్థ 20వ శతాబ్దం చివరి వరకు కమ్యూనికేషన్ మాధ్యమంగా అత్యంత విస్తృతంగా ఉపయోగించబడింది. నేడు రేడియో, టెలివిజన్, మొబైల్ మరియు ఇంటర్నెట్ వంటి కమ్యూనికేషన్ మాధ్యమాలు సమాజంలోని చాలా వర్గాలకు చేరుకున్నాయి.

కమ్యూనికేషన్ మీడియాను మూడు శీర్షికల కింద వర్గీకరించారు. అవి

- ముద్రణా మీడియా
- ఎలక్ట్రానిక్ మీడియా
- ఎంటర్‌టైన్ మెంట్ మీడియా

1. **ముద్రణా మాధ్యమం (మీడియా):** నేను అసంఖ్యాత వార్తాపత్రికలు ఆంగ్లం మరియు ఇతర ప్రాంతీయ భాషలలో ప్రచురించ బడుతున్నాయి. వార్తాపత్రికలు ఆ రోజు చరిత్ర యొక్క రికార్డుగా పరిగణించబడతాయి. వార్తాపత్రికలు పట్టణాలు లేదా గ్రామాలతో సంబంధం లేకుండా అన్ని ప్రదేశాలకు చేరుకుంటాయి. అందువల్ల చాలా శక్తివంతమైన మాధ్యమంగా ఏర్పడుతాయి.

కార్యాచరణ: కన్నడ/ఇంగ్లీష్ వార్తాపత్రికలు మరియు వారపత్రికల పట్టీ తయారు చేయండి.

కన్నడలో ప్రచురితమైన మొదటి వార్తాపత్రిక 'మంగళూరు సమాచార్' రోజువారి, వార, పక్ష, నెలవారీ, ద్వైవార్షిక మరియు వార్షిక వంటి వివిధ రకాల వార్తాపత్రికలు ఉన్నాయి.

2. **ఎలక్ట్రానిక్ మీడియా:** ఎలక్ట్రానిక్ విప్లవం 20వ శతాబ్దం చివరి భాగంలో ప్రారంభమైంది. టెలివిజన్ ప్రజలకు ప్రధాన ఆకర్షణగా మారింది. ఈ మాధ్యమం, అవసరమైన వార్తలను ఇవ్వడంలో పాటు,అవసరమైన వినోదాన్ని అందిస్తుంది.

   ఎలక్ట్రానిక్ రంగంలో తీవ్రమైన పోటీ రైతులు, కార్మికులు, పెట్టు బడిదారుల, వివిధ రకాల వినియోగదారులు, విద్యార్థులు మరియు ఇతర తరగతుల ప్రజలకు సమాచారాన్ని అందించడానికి వివిధ ప్రైవేట్ సంస్థలు ముందుకు వచ్చాయి.

   ఎక్కడ ఏ సంఘటన జరిగినా, టెలివిజన్ ప్రతి సన్నివేశాన్ని క్షణాల్లో కళ్ళముందు ఉంచుతుంది. ఇది భూకంపాలు, వరదలు, ప్రమాదాలు మొదలైన విపత్తులకు సంబంధించిన వార్తలను ప్రసారం చేస్తుంది. అంతేకాకుండా, వాతావరణ అలజడులు గురించి సరైన సమయంలో వార్తలు ఇవ్వడంలో అది ఎంతో సహాయం చేసింది, అది చెడు పర్యవసానాలనుతగ్గించేందుకు మనకు సహాయం చేస్తుంది. టెలివిజన్ తో పాటు ఇతర ప్రభావంతమైన ఎలక్ట్రానిక్ మాధ్యమాలు రేడియో, మొబైల్ మరియు ఇంటర్నెట్. ఇది చాలా మంది ప్రజల జీవితాలలో అంతర్భాగంగా మారాయి. పట్టణ ప్రాంతాలలో ఇంటర్నెట్ ఎక్కువగా ఉపయోగించబడుతుంది. మోబైల్ అనేది ఒక శక్తివంతమైన మాధ్యమం, ఇది

© KTBS NOT TO BE REPUBLISHED

అక్షరాస్యులు మరియు నిరక్షరాస్యులు ఇద్దరికీ చేరుకుంది. అదే విధంగా రేడియో నేటికీ ఒక ముఖ్యమైన మాధ్యమంగా ఉంది. ఇది ఆడియో మాధ్యమం. ఇది సమాచారం మరియు వినోదంరెండింటిని ఇస్తుంది.

ఇంటర్నెట్ మొత్తం ప్రపంచాన్ని చాలా దగ్గరగా తీసుకువచ్చింది ప్రపంచంలోని ఒకమూల నుండి మారొక మూలకు క్షణాల్లో వార్తలను అందుబాటులో ఉన్న పేస్‌బుక్, ట్విట్టర్ మరియు ఇతరుల ద్వారా మన సమాజాన్ని మార్చడంలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన పాత్ర పోషిస్తోంది. ఇది నిరంతర ప్రక్రియ.

3. **ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా (వినోద మాధ్యమ):** వినోద రంగంలో సినిమాలు ప్రధాన మాధ్యమాలు సినిమాలకు చాలా దగ్గరి సంబంధం ఉంది నాటకాలు మీడియా.

ఒక చిత్రం ఒక దృశ్యం మాధ్యమం మరియు అన్ని వర్గాల ప్రజలకు ఆకర్షించే చాలా బలవంతపు శక్తి. మనం అన్ని వర్గాల ప్రజలకు ఆకర్షించే చాలా బలవంతపు శక్తి. మనం ప్రధానంగా కమర్షియల్ సినిమాలు చూస్తుంటాం, వాటితో పాటు ఆర్ట్ సినిమా అనికూడా పిలువబడే సమాంతర సినిమా ఉంది, ఇది ఒక నిర్దిష్ట విషయాన్ని ఒక కొత్త కోణం నుండి చూస్తుంది, మరియు ఇది సమాజంలోని మూఢ నమ్మకాలను తొలగించడానికి లక్ష్యంగా పెట్టుకుంది.

నేడు దేశాభివృద్ధిలో కమ్యూనికేషన్ మాధ్యమాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. అది దేశ ఐక్యత, సమగ్రత మరియు సార్వభౌమత్వాన్ని కాపాడటానికి సహాయం పడతాయి. అదనంగా, వాణిజ్యం వంటి రంగాల పెరుగుదలలో కమ్యునికేషన్ మిడియా ఒక ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించింది. పెద్ద కంపినీలు తమ గుత్తాధిపత్యం కోసం ఇతరులతో జతకట్టారు.

© SCERT NOT TO BE REPUBLISHED

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీల విప్లవం:

ప్రస్తుత యుగాన్ని 'సమాచార యుగం' అంటారు. సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో సమాచారాన్ని సృష్టించడం మరియు వ్యాప్తి చేయడాన్ని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అని అంటారు. కంప్యూటర్ సాఫ్ట్ వేర్ మరియు టెలిగ్రాఫిక్ కమ్యూనికేషన్ సా.శ. 1990లలో ఒక ప్రధాన విప్లవాన్ని సృష్టించింది. సమాచారాన్ని



ఐ.టి.పార్క్-బెంగళూరు

ఒక ఉత్పత్తిగా పరిగణించడం ప్రారంభించారు. సాఫ్ట్‌వేర్ ఉత్తత్తిలో బెంగళూరు, ఇన్ఫోసిస్, పరిగణించడం ప్రారంభించారు. సాఫ్ట్‌వేర్ ఉత్పత్తిలో బెంగళూరు, ఇన్ఫోసిస్, విప్రో వంటి దిగ్గజ కంపెనీలు సహకారం అమోఘం. బెంగళూరును సైబర్ సిటీ లేదా సిలికాన్‌లోయ అని పిలుస్తారు.

కర్ణాటక ప్రభుత్వం సా.శ. 1997లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజికి సంబంధించి కొత్త ప్రణాళికను రూపొందించింది. ఈ చట్టం పరిశ్రమ, వ్యవసాయం, వాణిజ్యం, విద్య, ఆరోగ్యం, అభివృద్ధి వంటి రంగాలకు ఒక కొత్త రూపాన్ని ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుంది. కన్నడ భాష పరిపాలన మరియు ఇతరుల ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సహాయంతో ఈ విప్లవం చాలా ఉపాధి అవకాశాలను సృష్టించింది. ఈ విషయంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రముఖ పాత్ర పోషించింది.

మరో ముఖ్యమైన అభివృద్ధి భారత ప్రభుత్వం మరియు కర్నాటక ప్రభుత్వం సంయుక్తంగా 2000 సంవత్సరంలో సైబర్‌పార్క్ ప్రాజెక్టును ప్రారంభించాయి. ఏడు కేంద్రాల్లో యువడోట్ కామ్ లను విజయవంతంగా అమలు చేశారు. కన్నడ భాష అభివృద్ధికి సాఫ్ట్ వేర్‌ను ప్రారంభించడానికి నిర్దిష్ట చిహ్నాలలో కూడిన కీబోర్డును కనుగొన్నారు.

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సహాయంలో వివిధ వర్గాల ప్రజల సామాజిక సాధికారత ఊహించబడింది. నేడు, ప్రపంచవ్యాప్తంగా సమాచార సాంకేతిక పరిజ్ఞానం యొక్క అనివార్యమైన ఉపయోగాన్ని మనం చూస్తున్నాము.

కార్యాచరణం: కర్ణాటకలోని ముఖ్యమైన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆర్గనైజేషన్‌ల జాబితాను పట్టీ చేయండి.

బయో టెక్నాలజీ విప్లవం:

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు బయో టెక్నాలజీ రంగాలలో 20వ శతాబ్దం చివరిలో జరిగిన మార్పులు చాలా విప్లవాత్మకమైనవి. జీవ శాస్త్రాలు మరియు ఇతర స్వభావమైన శాస్త్రాలు యొక్క అనువర్తిత రూపాన్ని బయోటెక్నాలజీ అని పిలుస్తారు. సరళంగా చెప్పాలంటే, ఉపయోగకరమైన ఉత్పత్తులను పొందడానికి జీవుల లక్షణాలను ఉపయోగించే ప్రక్రియను బయోటెక్నాలజీ అని అంటారు.

@KTBS NOT TO BE REPUBLISHED



బయోకాన్ కంపెని

ఇటీవల దశాబ్దాలలో, కర్ణాటక బయోటెక్నాలజీకి ప్రధాన కేంద్రంగా మారింది. పురాతన కాలం నుండి బయోటెక్నాలజీ అనువర్తిత రూపంలో వాడుకలో ఉంది. ఏదేమైనా ఇది 20వ శతాబ్దంలో మాత్రమే సైన్స్ యొక్క ప్రత్యేక శాఖగా అభివృద్ధిచెందింది. బయోకాన్ కంపనీని వివిధ శాఖలుగా మార్చారు, ఈ శాఖలు: ప్లాంట్ టెక్నాలజీ, డి.ఎన్.ఎ. ఫింగర్ ప్రింట్ టెక్నాలజీ, టిష్యూ కల్చర్, క్లోనింగ్ మొదలైనవి. సా.శ. 1997లో విల్మట్ అనే శాస్త్రవేత ప్రపంచులోనే మొట్టమొదటి క్లోన్డ్ గొర్రెలను (డాలీ) సృష్టించాడు. తరువాత మరెన్నో క్లోన్ చేయబడ్డాయి.

నేడు ఇంధన కొరత ఒక తీవ్రమైన సమస్యగా ఉంది, దాని ధరలను ప్రజలు భరించలేరు. అందువలన ప్రత్యామ్నాయ జీవాన్ని ఉత్పత్తి చేయడానికి పరిశోధనా ప్రయత్నాలు జరుగుతున్నాయి.

వ్యవసాయంలో బయోటెక్నాలజీని చేర్చడానికి చాలా చాలా వేగంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. కర్ణాటకలోని బెంగళూరు, ధారవాడలోని వ్యవసాయ విశ్వవిద్యాలయాలలో బయోటెక్నాలజీ పార్కుల స్థాపించ బడ్డాయి. అదేవిధంగా తీరప్రాంతల్లోని సముద్ర వనరులనుసద్వినియోగం చేసుకోవడానికి కారవార వద్ద కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ధారవాడ్‌లో అగ్రికల్చరల్ బయోటెక్నాలజికల్ ఆర్గనైజేషన్ స్థాపించబడింది. బయోకాన్ వంటి భారీ కంపెనీలు ప్రైవేట్ రంగంలో క్రియాశీలకంగా ఉన్నాయి. ఈ పరిణామాలు మన ఆర్థిక, సామాజిక మరియు రాజకీయ వ్యవస్థలపై దీర్ఘకాలిక ప్రభావాలను కలిగి ఉంటాయి.

కార్యాచరణ: ఇంధన సంక్షోభం గురించి సమాచారాన్ని సేకరించండి.

కర్ణాటకలో వ్యవసాయ అభివృద్ధి:

భూమి యొక్క సహజ వనరులైన నేల, నీరు, ఖనిజాలు, అడవులు, పరమాణు మరియు శక్తి వనరులు వంటిసహజ వనరులను కలిగి ఉంటుంది. వీటిని సముచితంగా ఉపయోగించినప్పుడు ఎదుగుదలను సాధించడం సాధ్యపడుతుంది.

© KTBS NOT TO BE REPUBLISHED

భారతదేశంలోని చాలా కుటుంబాలు తమ జీవనోపాదికోసం వ్యవసాయంపై ఆధారపడి ఉన్నాయి. వ్యవసాయం మనకు ప్రాణాధారమైన ఆహార ధాన్యాలను అందిస్తుంది. ఇది పరిశ్రమలకు ముడి పదార్థాలను కూడా సరఫరా చేస్తుంది. ఇది ఉపాధిని సృష్టిస్తుంది.

పారిశ్రామిక ఉత్పత్తులకు ఒక మార్కెట్‌ను సృష్టిస్తుంది మరియు వ్యక్తిగత ఆదాయం మరియు జాతీయ ఆదాయంలో పెరుగుదలకు బాధ్యత వహిస్తుంది. వ్యవసాయం విదేశీ మారక ద్రవ్యానికి దోహదపడటం ద్వారా వాణిజ్య అభివృద్ధికి దోహదపడుతుంది. ఈ విధంగా అన్ని కోణాల నుండి చూస్తే భారత ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముక అని మనం చెప్పవచ్చు.

కర్ణాటక మొత్తం వైశాల్యం సుమారుగా 1,91,791 చ.కి.మీ. భౌగోళిక పరంగా కర్ణాటక భారతదేశంలో 8వ అతిపెద్ద రాష్ట్రంగా ఉంది.

భూమిని వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారు. కర్ణాటకలో సుమారు 19,060,620 (19 మిలియన్) హెక్టార్ల భూమి ఉంది. ఇందలో కేవలం 11 మిలియన్ హెక్టార్ల భూమి మాత్రమే సాగుకు అనువుగా ఉంది. మొత్తం భూమిలో 50% దున్నదగిన భూమి ఉంది. వ్యవసాయేతర భూమి 13.23% మరియు అటవీ ప్రాంతం 16.1% ఉంది.

కార్యాచరణ: కర్ణాటకలో 10% భూమి బంజరు భూమి. ఈ భూమిని సద్వినియోగం చేసుకునే మార్గాల గురించి చర్చించండి.

వ్యవసాయ అభివృద్ధి రంగంలో తీసుకున్న చర్యలు:

1. **నీటి పారుదల వ్యవస్థ:** కర్ణాటకలో వ్యవసాయ అభివృద్ధిని చేయడానికి వీలుగా ప్రభుత్వం అనేక నీటిపారుదల ప్రాజెక్టులను చేపట్టింది. తుంగభద్ర ప్రాజెక్టు, ఎగువ కృష్ణా బ్యారేజ్ ప్రాజెక్టు, భద్ర, ఘటప్రభ, మలప్రభ, హేమావతి, హారంగి, వాణివిలాస్, కరంజా, వారాహి, బెన్నెతొరె, హిప్పగిరి మరియు ఇతర ప్రాజెక్టులు ముఖ్యమైనవి. ఏదేమైనా, అందుబాటులో ఉన్న నీటిని శాస్త్రీయంగా ఉపయోగించుకోవడానికి మరెన్నో సంస్కరణలు అవసరం.

2023నాటి ఆర్థిక సర్వేప్రకారం వ్యవసాయ ఉత్పత్తిలో కర్ణాటక ఐదవ స్థానంలో ఉంది.

©KTBS NOT TO BE REPUBLISHED

2. **మట్టి సంరక్షణకు ప్రాధాన్యమివ్వడం:** గాలి, వర్షం మరియు వరదల వంటి సహజ ప్రక్రియల వల్లనేల యొక్క ఎగువ సారవంతమైన పొర కొట్టుకుపోవడాన్ని 'నేల కోత' అంటారు. అడవులు నాశనమైనప్పుడు లేదా సాగులో తప్పుడు పద్ధతులను అనుసరించినప్పుడు కూడా నేల కోత జరుగుతుంది. దీనిని నివారించడానికి కర్ణాటక ప్రభుత్వం రైతులకు అనేక మార్గదర్శకాలను ఇచ్చింది. రేడియో, టెలివిజన్‌లలో 'కృషిరంగ' అనే కార్యక్రమం రైతులకు మంచి వ్యవసాయ పద్ధతులపై అనేక చిట్కాలను అందిస్తుంది.

3. **సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం:** వ్యవసాయంలో ఆధునిక సాగు పద్ధతులు వలన ఉత్పత్తి పెరిగినప్పటికీ, రసాయనిక ఎరువులు మరియు పురుగుమందులు యొక్క విస్తృత–వ్యాప్తి ఉపయోగం నేలపై అనేక హానికరమైన ప్రభావాలకు దారితీసింది. ఇటీవల ఉద్యమాలు ఈ వాస్తవం గురించి ప్రభుత్వాన్ని ఒప్పించడానికి ప్రయత్నించాయి. అందువల్ల, సేంద్రియ ఎరువు వాడకాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

NOT TO BE REPUBLISHED





సేంద్రీయ వ్యవసాయ పద్ధతి యొక్క పోలం

సా.శ. 2011లో వ్యవసాయంపై ఆదారంపడిన ప్రజల సంఖ్య 49%

కార్యాచరణం: సంప్రదాయ స్థానిక సాగు పద్ధతులను ఆధునిక శాస్త్రీయ సాగు పద్ధతులతో పోల్చండి. ప్రతిదాని యొక్క ప్రయోజనాల జాబితాను రూపొందించండి. కర్ణాటకలో అభ్యుదయ రైతుగా పరిగణించబడుతును శ్రీ ప్రఫుల్ల చంద్రుని గురించిన సమాచారాన్ని సేకరించండి.

పారిశ్రామికాభివృద్ధి:

రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో పరిశ్రమల పాత్ర చాలా ముఖ్యమైనది. పరిశ్రమలు మూడు సమూహాలుగా వర్గీకరించబడ్డాయి. చిన్నతరహా పరిశ్రమలు, మధ్య తరహా మరియు పెద్ద-స్థాయి పరిశ్రమలు. వివిధ కర్మాగారాలు మరియు పరిశ్రమలను స్థాపించడంమరియు కమ్యునికేషన్, రవాణా సౌకర్యాలను అభివృద్ధి చేసే ప్రక్రియను 'పారిశ్రామికీకరణ' అంటారు. ఇది నితంర ప్రక్రియ. కొత్త పరిశ్రమలు మరియు కర్మాగారాలు ఏర్పాటు చేయబడినప్పుడు వారికి ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలి (ఉదా: ఎలక్ట్రిక్ ట్రాన్స్ ఫార్మర్ల స్థాపన, రవాణా, కమ్యునికేషన్ మొదలైనవి) ఈ దిశగా కర్ణాటక మంచి పురోగతిని సాధించింది. అయితే, విద్యుత్ డిమాండ్ను తీర్చడంలో ఇది వెనుకబడి ఉంది.

ఇటీవల కాలంలో కర్ణాటకలో అనేక వైవిధ్యభరితమైన పరిశ్రమలు స్థాపించబడ్డాయి.

కర్ణాటకలోని ప్రధాన పరిశ్రమలు:

- ఇనుము మరియు ఉక్కు పరిశ్రమ
- అల్యూమినియం పరిశ్రమ
- ప్రత్తి వస్త్ర పరిశ్రమ
- పట్టు పరిశ్రమ
- చక్కెర పరిశ్రమ
- కాగితం పరిశ్రమ
- ఎలక్ట్రానిక్ పరిశ్రమ
- సిమెంట్ పరిశ్రమ మొదలైనవి

ఈ పరిశ్రమలు ఉద్యోగావకాశాలను సృష్టించడమే కాకుండా విదేశీ మారకద్రవ్యాన్ని కూడా సంపాదిస్తాయి. పరిశ్రమలు మరియు వ్యవసాయం ఎదుగుదలలో సామరస్యం, సమతుల్యతను సాధించాల్సిన అవసరం ఉంది.

కుటీర మరియు చిన్న తరహా పరిశ్రమల ప్రాముఖ్యత:

ఈ పరిశ్రమలు కర్ణాటక ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్నాయి. మహాత్మాగాంధీజి ప్రకారం ''కుటీర పరిశ్రమలు ఒక దేశాన్ని ప్రగతి పథంలో నడిపించే దిపాలు.'' కర్ణాటక ప్రభుత్వం కుటీర, చిన్న తరహా పరిశ్రమలకు వివిధ మార్గాల్లో ప్రోత్సాహం, సహాయాన్ని అందిస్తుంది. ఈ దిశగా పలు అభివృద్ధి బోర్డులను ఏర్పాటు చేసింది. ఉదా: కోకోనట్ కోయిర్ డెవలప్మెంట్ బోర్డ్, జీడిపప్పు డెవలప్మెంట్ బోర్డు మొదలైనవి.

కార్యాచరణం: కుటీర పరిశ్రమల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించండి.

@KTBS NOT TO BE REPUBLISHED

పారిశ్రామిక విధానం:

ప్రభుత్వం, ప్రైవేటు రంగాలలో పరిశ్రమల స్థాపన, మూలధన పెట్టుబడి, పరిశ్రమలకు విదేశీ సహాయం అందించడం, పారిశ్రామిక పన్ను, కార్మికుల ఉపాధి వంటి అన్ని అంశాలు పారిస్రామిక విధానం పరిధిలోకి వస్తాయి. సా.శ. 1948 నాటి కేంద్ర ప్రభుత్వ విధానాల నేపథ్యంలో కర్ణాటక పారిశ్రామిక విధానాలను రూపొందించారు. ఇక్కడ అందుబాటులో ఉన్న వనరుల ఆధారంగా రాష్ట్ర పారిశ్రామిక విధానాన్ని రూపొందించారు. కేంద్ర ప్రభుత్వం సా.శ. 1956, 1977 మరియు 1980లలో ముఖ్యమైన పారిశ్రామిక విధానాలను అవ ఎలు చేసింది.

కార్యాచరణ: మీ ఊరికి దగ్గరలో ఉన్న ఒక పారిశ్రామిక కేంద్రాన్ని సందర్శించి, అక్కడి కృత్యాలను పరిశీలించి దాని గురించి ఒక చిన్న నోట్ తయారు చేయండి.

2020–25లో కర్ణాటక ప్రభుత్వం తన సొంత పారిశ్రమిక విధానాన్ని రూపొందించింది. ప్రాథమిక సౌకర్యాల అభివృద్ధిలో పరిశ్రమల సృజనాత్మక భాగస్వామ్యంపై ఇదె మరింత నొక్కి చెబుతుంది.

సాంకేతిక పార్కు, విమానాశ్రయం వంటి ప్రాథమిక సౌకర్యాల కల్పనకు ప్రణాళికలు రూపొందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. 2001లో ఒక కొత్త పారిశ్రామిక విధానాన్ని అమల్లోకి తెచ్చింది. దీని ద్వారా మార్కెట్లు అభివృద్ధి, సాంకేతిక పరిశ్రమలు, ఉద్యానవనాలు, పశుపోషణ, ఖనిజ మరియు మానవ వనరుల అభివృద్ధి, సాంకేతిక పరిశ్రమలు, ఉద్యానవనాలు, పశుపోషణ, ఖనిజ మరియు మానవ వనరుల అభివృద్ధి మొదలైన వాటికి ప్రోత్సాహం ఇవ్వవచ్చు.

సహజ వనరులను నాశనం చేయకుండా, పర్యావరణ కాలుష్యాన్ని కలిగించకుండా, సహజ వనరులను వృథా చేయకుండా, వీట అన్నిటినీ సద్వినియోగం చేసుకోకుండా పెరిగే పరిశ్రమలు, సహజ అభివృద్ధికి తోడ్పడతాయి. వాటి అన్నింటిని విస్మరించి జరిగే పారిశ్రామిక అభివృద్ధి దాని ఎదుగుదలకు హాని కలిగిస్తుంది. పరిశ్రమల అభివృద్ధులు మానవుల జీవితాలకు ప్రమాదం కాకుండా అనుబంధంగా (పూరకం) ఉండునట్లు చూసుకోవడం మన ప్రభుత్వాలు మరియు మన కర్తవ్యం కూడా అయింది.

© KTBS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

I. కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.

1. బెంగళూరును _____ లోయ అని పిలుస్తారు.
2. ప్రపంచంలో మొట్టమొదటి జీవసంబంధ తద్రూపి సృష్టియైన జంతువు _____.
3. కర్నాటక ప్రభుత్వం _____లో పారిశ్రామిక విధానాన్ని ప్రవేసపెట్టింది.
4. కుటీర పరిస్రమలను దేశంలో ప్రగతి పథం వైపు తీసుకెళ్తున్న దీపములు అని చెప్పినవారు _____

II. కింది వాటికి రెండు లేదా మూడు వాక్యాల్లో సమాధానం ఇవ్వండి.

1. కమ్యూనికేషన్ సిస్టమ్ అంటే ఏమిటి?
2. కమ్యునికేషన్ యొక్క మూడు ముఖ్యమైన మాధ్యమాలు ఏవి?
3. 'ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ' అంటే ఏమిటి?
4. 'బయోటెక్నాలజీ' అంటే ఏమిటి?
5. బయోటెక్నాలజీ పార్కులు ఉన్న కర్ణాటక జిల్లాలు ఏవి?
6. సేంద్రీయ వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను వివరించండి.
7. 'మట్టి కోత' అంటే ఏమిటి?



కార్యాచరణం:

- 2020-25 కర్ణాటక పారిశ్రామిక విధానం గురించి మరింత సమాచారం సేకరించండి.

© KTBS NOT TO BE REPUBLISHED

పౌరనీతి శాస్త్రం

అధ్యాయం-22	న్యాయ వ్యవస్థ

G6S3J5

పాఠం పరిచయం:

ఈ పాఠం చట్టం మరియు న్యాయ వ్యవస్థ గురించినది. పాఠంలో సుప్రీం కోర్టు న్యాయాలయ న్యాయమూర్తులు మరియు ఉన్నత న్యాయాలయ న్యాయమూర్తులు అర్హతలు మరియు విధులు; మరియు సబార్డినేట్ కోర్టులు మరియు లోక అదాలత్‌ల విధులను వివరించారు.

సామర్థ్యాలు:

1] రాష్ట్ర పరిపాలనలో చట్టం మరియు న్యాయ వ్యవస్థ పోషించిన పాత్రను అభినందించడం.

2] శాసనసభ మరియు కార్యనిర్వాహక వర్గం యొక్క నియంత్రణకులోబడి ఉండుకుండా న్యాయవ్యవస్థ నిష్పక్షపాతంగా పనిచేస్తుందని అర్థం చేసుకోవడం.

3] భారత న్యాయవ్యవస్థ పట్ల ప్రశంసలు కురిపించడం.

4] లోక అదాలత్‌ల గురించి మరింత సమాచారం సేకరించడం.

© SCERT NOT TO BE REPUBLISHED

న్యాయవ్యవస్థ అనేది చట్టాలకు అనుగుణంగా తీర్పు ఇచ్చే ప్రత్యేక వ్యవస్థ. రాష్ట్రపరిపాలనలో చట్టం మరియు న్యాయవ్యవస్థ రెండూ ముఖ్యమైన పాత్రను పోషిస్తాయి.

- ప్రజలు కలిసి నివసించే చోట కొట్లాటడం సహజం. ఇద్దరే మధ్య వివాదం పరిష్కారం కాకపోతే, మూడవ వ్యక్తి అది విని నిర్ణయం తీసుకోవచ్చు.
- న్యాయనిర్ణయం కోసం చట్టాలు రూపొందించబడ్డాయి. ఒక వ్యక్తి యొక్క బాహ్య ప్రవర్తనను నియంత్రించే నియమాలు చట్టలుగా మారాయి. చట్టాలు నేరాలు మరియు నేరస్తులను నియంత్రిస్తాయి. వారు సమాజంలో శాంతి, క్రమశిక్షణ మరియు క్రమాన్ని నిర్వహిస్తారు, ఇది పౌరుల హక్కులను కూడా రక్షిస్తుంది.

న్యాయస్థానాల విధులు: న్యాయస్థానాలు శాసనసభ చేసిన చట్టాలకు వివరణ చెబుతాయి. అవి వ్యక్తుల మధ్య మరియు వ్యక్తులు ప్రభుత్వాలు మధ్య వివాదాలపై తీర్పు ఇస్తారు. పౌరుల జీవితం, ఆస్తి, గౌరవ మరియు హక్కులను పరిరక్షించడం న్యాయస్థానాలకు అత్యంత ముఖ్యమైన కర్తవ్యం న్యాయస్థానాలు శాసనసభ లేదా కార్యనిర్వాహక వర్గం నియంత్రణలో ఉండవు, అవి పక్షపాతం లేకుండా స్వతంత్రంగా పనిచేస్తాయి.

సుప్రీం కోర్టు (సర్వోన్నత న్యాయాలయం)

దేశ ఐక్యతను పరిరక్షించాలనే ఉద్దేశ్యంతో మన రాజ్యంగం దేశం మొత్తానికి వర్తించే న్యాయ వ్యవస్థను అవలంబించింది. దేశంలోని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు, ఇందులో ప్రధాన న్యాయమూర్తి మరియు 34 మంది ఇతర న్యాయమూర్తులు ఉంటారు. వీళ్ళని రాష్ట్రపతి నియమిస్తారు. సుప్రీంకోర్టు న్యూఢిల్లీలో ఉంది.



©KTBS NOT TO BE REPUBLISHED

సుప్రీంకోర్టు - ఢిల్లీ

సుప్రీంకోర్టు న్యాయమూర్తుల అర్హతలు:

- కనీసం ఐదు సంవత్సరాల పాటు ఏదైనా హైకోర్టుకు న్యాయమూర్తిగా ఉంటాలి, లేదా.
- కనీసం ఐదు సంవత్సరాల పాటు ఏదైనా హైకోర్టుకు న్యాయవాదిగా పని చేసి ఉండాలి, లేదా
- రాష్ట్రపతి అభిప్రాయం ప్రకారం ఒక ప్రముఖ న్యాయనిపుణుడు అయి వుండాలి.
- న్యామూర్తుల పదవీ విరమణ వయస్సు 65 సంవత్సరాలు.

సుప్రీం కోర్టు విధులు:

- కేంద్రం, రాష్ట్రం మరియు రాష్ట్రాల మధ్య వివాదాలను పరిష్కరించడం.
- పౌరుల ప్రాథమిక హక్కులను పరిరక్షించడానికి వివిధ రకాల ఆర్డర్లను జారీ చేయడం.
- రాజ్యాంగం యొక్క వ్యాఖ్యానం
- రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహాలు, అభిప్రాయాలు కోరినప్పుడు ఇస్తారు
- అవసరమైన నిబంధనలు రూపొందించడం.

హైకోర్టులు (ఉన్నత న్యాయాలయాలు)

రాష్ట్ర స్థాయిలో హైకోర్టు అత్యున్నత న్యాయస్థానం. కర్ణాటక రాష్ట్ర హైకోర్టు బెంగళూరు నగరంలో ఉంది. పైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి మరియు ఇతర న్యాయమూర్తులు ఉంటారు. దేశంలో మొత్తం 25 హైకోర్టులు ఉన్నాయి.

© SCERT KTBS NOT TO BE REPUBLISHED



కర్ణాటక రాష్ట్ర హైకోర్ట్, బెంగళూరు

హైకోర్టు న్యాయమూర్తుల అర్హతలు:

1. తప్పనిసరిగా భారత దేశ పౌరుడు అయి ఉండాలి.
2. భారత న్యాయవ్యవస్థలో కనీసం పది సంవత్సరాలు పనిచేసి ఉండాలి; లేదా పదేళ్ళ పాటు హైకోర్టులో న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.

రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మరియు గవర్నరుతో సంప్రదింపులు జరిపి ఒక రాష్ట్రప్రధాన న్యాయయమూర్తిని నియమిస్తాడు. హైకోర్టు న్యాయమూర్తి పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాలు, ఇంగ్లీష్ లేదా స్థానిక భాషలను హైకోర్టులో ఉపయోగించవచ్చు.

హైకోర్టు విధులు:

- పౌరుల ప్రాథమిక హక్కులను పరిరక్షించడానికి వివిధ రిట్ ఆర్డర్లను జారీ చేయడం.
- సబార్డినేట్ కోర్టుల యొక్క పనితీరును పర్యవేక్షించడం.

వివిధ స్థాయిల్లో కోర్టులు

సుప్రీం కోర్టు ..... జాతీయ స్థాయిలో
హైకోర్టులు ..... రాష్ట్ర స్థాయిలో
సబార్డినేట్ కోర్టులు ..... జిల్లా కోర్టు, మేజిస్ట్రేట్ కోర్టు, జూనియర్ మేజిస్ట్రేట్ కోర్టు, లోక్ అదాలత్‌లు

© KTBS NOT TO BE REPUBLISHED

ఆధీన (సబార్డినేట్) కోర్టులు

సుప్రీంకోర్టు మరియు హైకోర్టులతో పాటు, భారతదేశ న్యాయ వ్యవస్థలో అనేక సభార్డినేట్ కోర్టులు ఉన్నాయి. సుప్రీంకోర్టు కింద హైకోర్టులు ఉన్నాయి. అదేవిధంగా హైకోర్టు పరిధిలో జిల్లా, తాలూకా మరియు నగర న్యాయస్థానాలు ఉన్నాయి.

సబార్డినేట్ కోర్టులలో రెండు రకాలు ఉన్నాయి – పౌర సివిల్ న్యాయాలయాలు (సివిల్) మరియు అపరాధ న్యాయాలయాలు (క్రిమినల్). సివిల్ కోర్టులో డబ్బు, ఆస్తి, వ్యాపారం మరియు ఒప్పందాలకు సంబంధించిన వివాదాలపై తీర్పు ఇస్తుంది. క్రిమినల్ కోర్టులో హత్య, దొంగతనం, దోపిడీ మొదలైన కేసులను వింటుంది మరియు తీర్పు ఇస్తుంది.

కొన్ని సందర్భాల్లో సబార్డినేట్ కోర్టులు ఇచ్చిన తీర్పులకు వ్యతిరేకంగా హైకోర్టులో (అప్పీల్) నివేదన దాఖలు చేయవచ్చు. హైకోర్టు తీర్పు కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టుకు నివేదన (అపీల్) చేసే అవకాశం కూడా ఉంటుంది.

లోక్ అదాలత్ (జనతా కోర్టు): వివాదాలను త్వరితగతిన మరియు (త్వరగా) సులభంగా తక్కువ ఖర్చుతో పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రత్యేక యంత్రాంగాలను ఏర్పాటు చేసింది. అటువంటి వ్యవస్థలలో ఒకటి లోక్ అదాలత్ (పీపుల్స్ కోర్టు).

లోక్ అదాలత్‌లను తరచుగా సౌకర్యవంతమైన ప్రదేశాల్లో రాష్ట్ర హోదా జిల్లా స్థాయి అధికారులు ఏర్పాటు చేస్తారు. ఇరుపక్షాల పరస్పర అంగీకారంతో రాజీ కుదుర్చడం వంటి కేసులను తీసుకుంటుంది, తన తీర్పు కోర్టు తీర్పుకు సమానమైనదిగా అమలు చేస్తుంది. లోక అదాలత్ తీర్పు అంతిమమైనది మరియు ఇరు వర్గాల వారు దానికి కట్టుబడి ఉండాలి. అందువలన తదుపరి ఖర్చులు, నష్టాలు మరియు ఆలస్యాలు నివారించబడతాయి. ఈ తీర్పుకు వ్యతిరేకంగా ఏ న్యాయస్థానానికి నివేదన చేయలేము. ఒకవేల ప్రాణాలకు ముప్పు పొంది ఉంటే లేక రాజీకి బలవంతం చేస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చు, కేసు నమోదు చేయవచ్చు.

ఇప్పటివరకు లోక్ అదాలత్‌లు అనేక కేసులను పరిష్కరించాయి. లోక్ అదాలత్‌లను సరిగ్గా ఉపయోగించుకుంటే చాలా ఉపయోగకరమైన న్యాయస్థానాలు కావచ్చు.

@KTBS NOT TO BE REPUBLISHED

కొత్త పదాలు: వివాదం – తగాదాలు, తగాదా, రిజిస్టర్డ్ – రికార్డ్ చేయబడ్డాయి.

మీకు తెలిసుండనీ

- రాష్ట్రపతి పదవీకాలంలో ఆయనను అరెస్టు చేయలేరు;
- వారిని నేరపూరితంగా నిందించలేము;
- వారి అధికారాలను ఉపయోగించడంలో నిర్వహించే ఏ చర్యనూ ఏ న్యాయస్థానములో నైనా సవాలు చేయలేదు.

ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు: ఒక ప్రభుత్వ శాఖ లేదా ఒక పబ్లిక్ అథారిటీ చట్టాన్ని ఉల్లంఘించినట్లయితే లేదా అణచివేత, అన్యాయం మరియు దోపిడీ చర్యలకు పాల్పడితే, దాని ద్వారా బాధించబడే ఎవరైనా నేరుగా కోర్టుకు ఫిర్యాజు చేయవచ్చు, కోర్టు ఫిర్యాదును వింటుంది, సమూహాలలో చర్చించి ప్రత్యుత్తరం ఇస్తుంది.

అభ్యాసాలు

I. కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.

1. దేశంలోని అత్యున్నత న్యాయాలయం (కోర్టు) _____.
2. సుప్రీంకోర్టు న్యాయమూర్తి యొక్క నివృత్త వయస్సు _____.
3. దేశంలో మొత్తం _____ హైకోర్టులు (ఉన్నత న్యాయస్థానాలు) ఉన్నాయి.
4. సుప్రీంకోర్టు న్యాయమూర్తిని _____ నియమిస్తారు.

II. గ్రూపుల్లో చర్చించండి మరియు సమాధానం ఇవ్వండి

5. న్యాయవ్యవస్థ యొక్క ప్రధాన విధులు ఏవి?
6. జాతీయ స్థాయిలో అత్యున్నత న్యాయస్థానం ఏది?
7. హైకోర్టు న్యాయమూర్తి కావడానికి అవసరమైన అర్హతలు ఏమిటి?
8. సుప్రీంకోర్టు విధులు ఏమిటి?
9. న్యాయనిర్ణయంలో ఆలస్యాన్ని ఎలా నిరోధించాలి?
10. న్యాయస్థానాలకు ఎక్కువ అధికారాలు ఇవ్వాలా? వద్దా?



కార్యాచరణలు:

- మీ పాఠశాలలో ''చట్టపరమైన అవగాహన సహాయం'' (లీగల్ లిటరసీ అసిస్టెన్స్) కార్యక్రమాన్ని నిర్వహించండి.
- స్థానిక న్యాయవాదులను పాఠశాలకు పిలిపించి, చట్టం గురించి వివరంగా తెలుసుకోండి.
- పాఠశాలలో కోర్టు యొక్క అనుకరణ (మాక్) సన్నివేశాన్ని ప్రదర్శించండి.
- సమీప న్యాయస్థానాన్ని సందర్శించి వాదనలు వినండి.
- నేను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిని అయితే ఈ విషయంపై విద్యార్థులు ఒకటి లేదా రెండు నిమిషాలు ఉపన్యాసం ప్రసంగిస్తారు.

© KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం-23	రక్షణా దళాలు

I9K6E8

మీకు తెలిసినట్టుగా స్వాతంత్ర్య పొందక మునుకు భారతదేశం పై చాలా దండయాత్రలు జరిగాయి. కానీ స్వాతంత్ర్యం సాధించిన తరువాత పరిస్థితులు మారిపోయాయి దీనికి కారణం మీకు తెలుసుకున్నారా?

పాఠం పరిచయం:

ఈ అధ్యాయం రక్షణా దళాల, కార్యాలు, విభాగాలు శిక్షణా కేంద్రాలు వాసిలో ఉన్న. దీనిలో పాటుగా ప్రస్తుత పాఠం పార్లిమెంటు మరియు సహాయక సైనిక రక్షణా దళాల్ని గురించి పరిచయం చేస్తుంది.

సామర్థ్యాలు:

1] మన రక్షణా దళాల యొక్క ప్రాముఖ్యతను అవగాహన పొందడం.

2] సైనిక, దళం, నౌకాదళం మరియు వాయు సైన్య దళాల పనితీరను, విధులను అవహగన చేసుకోవడం.

3] మన రక్షణా దళాల సామర్థ్యాలను మెచ్చుకోవడం అభినందించడం.

4] పార్లమెంటు యొక్క రక్షణా దళాల ప్రాముఖ్యతను అవగాహన చేసుకుని వాని గురించి గర్వపడడం.

5] సహాయక రక్షణా దళాల యొక్క స్వచ్చంద స్ఫూర్తిని అవగాహనం చేసుకుని వానిపై గౌరవాన్ని పెంపొందించుకోవడం.

© SCERT TELANGANA NOT TO BE REPUBLISHED



ఈ దృశ్యంలో నీవు ఏమి చూస్తున్నారు?

అన్య దేశాల యొక్క సైన్యపు దాడులనుండి, దండ యాత్రల నుండి తనను తాను రక్షించుకోవడం దేశం యొక్క ప్రప్రథమ కర్తవ్యం. ఈ విధిని రక్షణా దళాలను ఇవ్వడమైనది. కావున రక్షణా దాళాళ ప్రాముఖ్యతను ఊహించవచ్చు.

కట్టుదిట్టమైన క్రమశిక్షణ, సమర్థిత, పరాక్రమం గల రక్షణా దళాలను భారతదేశం పొంది ఉండడం, మనం అందరూ గర్వంచదగ్గ విషయం. స్వాతంత్ర్యానంతరం, ఎప్పుఎడిప్పుడు జాతీయ సమగ్రతకు, ఐకమత్యానికి భంగం ఏర్పడిందో అప్పుడం తా మన దేశం చాలా సమర్థవంతంగా సవాళ్ళను ఎదుర్కో గలిగింది. (ఉదాహరణకు చైనీయులు, పాకిస్తానుల దాడులు). కార్గిల్ యుద్ధంలో రక్షణా దళాలు మాతృభూమి రక్షణా కొరకు ఉత్సాహంగా ఏమైనా త్యాగంచేయగలవు అని నిరూపించాయి.

- భారతదేశం యొక్క సరిహద్దు పొడవు 15,200 కి.మీ. భారతదేశపు తీరప్రాంతం యొక్క పొడవు 7516.60 కి.మీ.
- భారత దేశపు రక్షణా ఖర్చుల కొరకు బడ్జెట్‌లో 25–30 శాతం నిధులను ప్రభుత్వం కేటాయిస్తుంది.

రక్షణా దళాల విధులు:

- దేశపు సరహద్దులను రక్షించడం
- జాతీయ సమగ్రతను సంరక్షించడం.
- అక్రమ రవాణా మరియు చట్టవిరుద్ధమైన చర్యలను సరిహద్దు ప్రాంతల్లో నిరోధించడం.

రక్షణా దళాలకు అధికృత ఆదేశాలను భారతదేశపు రాష్ట్రపతిగారు మాత్రమే ఇస్తారు. రక్షణా దళాల్లో ముడు శాఖలు కలవు. అవి సైనిక దళం, నౌకాదళం మరియు వాయుసేన దళం. ఇవి భారతదేశపు స్వాతంత్ర్య దినొత్సవం మరియు గణతంత్ర దినోత్సవాల్లో పాల్గొని వాని యొక్క సామర్థ్యాలను ప్రదర్శిస్తాయి.

రక్షణా దళాల శిక్షణ కేంద్రాలు:

నేషనల్ డిఫెన్స్ కాలేజు, న్యూడిల్లి
ఉద్యమమండలం లోగలనేషనల్ డిఫెన్స్ పర్సనల్ ట్రైనింగ్ సెంటర్
డెహ్రాడూన్ లో గల ఇండియన్ డిఫెన్స్ అకాడమి.
ఖడక్ వస్లా, పూనే లోగల నేషనల్ డిఫెన్స్ అకాడమి.

@KTBS NOT TO BE REPUBLISHED

భారత దేశపు భూ సైన్యం: ప్రపంచంలో రెండవ అతి పెద్ద సైన్యం భారతదేశపు సైన్యం. ఇది ఇన్ఫాంట్రీ, క్యావత్ర, ఆర్టిల్లరీ, క్యామెల్ కార్ప్స్ మరియు యుద్ధ ట్యాంకులను కలిగి ఉండును.



భూ సైన్య దళపు చిహ్నం

సేనాదళపు సేనా బలం 12,37,117 మంది సైనికులు. అదనంగా 9.60,000 మంది సాయుధ రిజర్వు సిబ్బంది.

భూ సైనిక దళం ముఖస్తున్ని **సైన్యాధ్యక్షుడు (జనరల్)** అంటారు. సేనా దళపు ప్రధాన కార్యాలయం న్యూడిల్లీలో జనరల్ యొక్క బాధ్యతలు – సేనాదళపు నియంత్రణ శిక్షణ, కార్యాచరణ మరియు పరిపాలన.

దేశ సరిహద్దులను రక్షించడమే కాక సేనాదళం భారత దేశం ప్రకృతి వికోపాలైన భూకంపాలు, వరదలు, కరువు, కొండ చర్యలు విరిగినపుడు, తుఫాను, సుడిగాలులు, సంభవించినపుడు వెంటనే వచ్చి దేశ ప్రజలను రక్షిస్తుంది. అవసరమైనపుడు గూఢాచారి. కార్యాలను కూడా దేశ రక్షణా కోసం నిర్వహిస్తుంది.

NOT TO BE REPUBLISHED © ITBS

భారతదేశపు నౌకాదళం



నౌకాదళపు చిహ్నం

భారతదేశ నౌకాదళం భారత దేశపు తీరప్రాంతాలను, ద్వీపాలను సంరక్షిస్తుంది. నౌకదళపు నౌకదళాధిపతి ర్యాంకును **'అడ్మిరల్'** అని అంటారు (ర్యాంకు అనగా హోదా) నౌకా దళపు ప్రధానకార్యాలయం ఢిల్లీలో కలదు.

భారత నౌకాదళం క్షిపణులను, జలాంతర్గాములను కలిగి ఉన్న నౌకలను పొంది ఉంటుంది. **ఐ.ఎన్.ఎస్ విభూతి** మరియు **ఐ.ఎన్.ఎస్ గోదావరిలు** కొన్ని ముఖ్యమైన నౌకల. నౌకాదళం **ఐ.ఎన్.ఎస్ విరాట్** మరియు **ఐ.ఎన్.ఎస్ విక్రమాదిత్య** అనేక విమాన వాహక నౌకాలను కూడ కలిగి ఉన్నది. కర్నాటకలో గల కర్ణాటకలో సీ బర్డ్ అనే నావికా స్థావరం ఉన్నది.



ఐ.ఎన్.ఎస్ విరాట్



వాయుసేనా చిహ్నం



యుద్ధ విమానం

@KTBS NOT TO BE REPUBLISHED

ప్రపంచంలో భారతదేశపు వాయుసేనాదళం 4వ స్థానంలో ఉన్నది వాయుసేనాధ్యక్షుని 'ఎయిర్ చీఫ్ మార్షల్' అంటారు. భారత వాయుసేనా దళం ప్రధాన కార్యాలయం ఢిల్లీలో కలదు. వాయు సేనా దళం యొక్క కార్యాలను సమర్థవంతంగా నిర్వహించుటకు వాయుసేనను 5 కమాండులుగా విభజించడమైన ది. బెంగళూరు మరియు హైదరాబాద్‌లు. వాయు సేనా శిక్షణ కేంద్రాలు తమిళనాడు లోని దిండిగల్‌లో క్షిపణి ప్రయోగాలపై శిక్షణనిచ్చే కేంద్రాలున్నాయి వాయుసేన సాంకేతిక జ్ఞానపు అనేక యుద్ధ విమానాలు కలిగి శస్త్ర సన్నద్ధమైంది.



మిగ్ యుద్ధ విమానం

భారత వాయుసేనాదళం యొక్క ఆయుధ శాలలో జాగ్వార్, మరియు రఫేల్ వంటి నవీన యుద్ధ విమానాలు, 1,00,000 మంది వాయుసేనా సైనికులు మరియు 1330 యుద్ధ విమానాలు కలవు. మన వాయు సేనా దళం అత్యంత శక్తివంత మైనందువలన మనందరం గర్వించదగ్గ విషయం.

@KTBS TO BE REPUBLISHED

పూరక (అనుబంధ) రక్షణా దళాలు:

ప్రత్యేక అవసరాల కొరకు రక్షణా దళాలతో పాటు పారా మిలిటరీ రక్షణా దళాలు ఉన్నాయి.



సరిహద్దు రక్షణా దళం

- **సరిహద్దు రక్షణా దళాలు (Border Security Force - BSF) :** సరిహద్దు ప్రాంతాలనురక్షించడమే దీని ప్రధాన కర్తవ్యం. కార్గిల్ యుద్ధంలో 'బిఎస్ఎఫ్' భారత సేనా దళంలో చేతులు కలిపి యుద్ధంలో పాల్గొన్నది. బిఎస్ఎఫ్ యొక్క నివాదం ''మరణం వరకు కర్తవ్యం నిర్వహించడం.''
- **సరిహద్దు రోడ్ల వ్యవస్థ (Border Roads Organisation - BRO) :** ఇది సరిహద్దుల్లో గల రోడ్లలో జరిగిన అవరోధాలను తొలగిస్తూ, సైనిక దళాల గమనానికి, రవాణాకు, వారి సంచారానికి సహాయం పడుతుంది. ఈ వ్యవస్థ రోడ్లను, బ్రిడ్జులను, భూగర్భ డ్రయనేజులను నిర్మాణాలను చేపట్టుతుంది.
- **తీర ప్రాంతపు రక్షణా వ్యవస్థ (Coast Guards - CG) :** ఈ పారా మిలిటరీ వ్యవస్థ ప్రధాన కార్యాలయం న్యూ డిల్లీలో కలదు. దేశపు తీర ప్రాంతాలను రక్షించడం దీని ప్రధాన కర్తవ్యం.ప్రకృతి వికోపాలైన సునామి, హరికేనులు, తుఫానులు సంభవించినపుడు ఇది రక్షణా కార్యాలను నిర్వహిస్తుంది. దీని ముఖ్య ఉద్దేశ్యం అక్రమ రవాణా మరియు చట్ట విరుద్ధమైన ప్రవేశాలను, సరిహద్దుల గుండా ప్రవేశించుటను నిరోధించడం.

©KTBS NOT TO BE REPUBLISHED



తీర ప్రాంతపు రక్షణా వ్యవస్థ

తీర ప్రాంతపు రక్షణా వ్యవస్థ సుమారు 1402 నవీన నౌకలు, సుమారు 381 విమానాలు మరియు 60 హెలికాప్టర్లు ఉంది 12,585 మంది గార్డులను కల్గి ఉంది.

- **కేంద్రీయ పారిశ్రామిక రక్షణా దళం (Central Industrial Security Force - CISF) :** ఇది ప్రపంచంలోనే అతి పెద్ద దళం. దీని బలం 1,45,000 మందిని పొంది ఉండడం ఇది 300 లకు పైగా ప్రభుత్వపైవేటు పరిశ్రమలవిభాగాలను, మరియు ప్రయోగాశాలలను రక్షిస్తుంది, దీనితో పాటుగా విమానాశ్రయాలను, ఓడరేవులను, రైల్వే స్టేషనులను, భద్రపరచబడిన చారిత్రకవస్తువులను, అణుకేంద్రాలను రక్షిస్తుంది.

సహాయక సైనిక రక్షక దళాలు:

భారతీయ సైన్యం, తన, కార్యాచరణాలను పాఠశాలలో కళాశాలలకు కూడా దేశవ్యాప్తంగా విస్తరించి, విద్యార్థుల్లో జాతీయ సేవా దృక్పథాన్ని, దేశభక్తిని పెంపొందిస్తున్నది. ఇది విద్యాసంస్థల్లో ఎన్.సి.సి. విభాగాలను నడుపుతున్నది.

- **నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (National Cadet Corps - NCC) :** సమాజ జీవనాన్ని ప్రాముఖ్యాన్ని, నాయకత్వాన్ని మరి ఇతర నాణ్యతలను, యోగ్యతలను భోధిస్తుంది. ఎన్.సి.సి. శిక్షణను పొందిన విద్యార్థులకు సైనిక దళ నియామకాల్లో ప్రాముఖ్యత ఇవ్వబడుతుంది. వీరికి ఉన్నత విద్యలు చదవాడానికి కూడా రిజర్వేషన్ల సహాయంతో వీలు అవుతుంది. పాఠశాలాలు, కళాశాలల్లో చదివే విద్యార్థి, విద్యార్థినులు ఎన్.సి.సి.లో చేరడానికి అర్హులు. దీని ముఖ్య ఉద్దేశ్యం, విద్యార్థుల్లో దేశ రక్షణా వ్యవస్థ వైపు బాధ్యతాయుతమైన దృక్పథాన్ని పెంపొందించడం. దీని యొక్క నినాదం ''క్రమశిక్షణ మరియు ఐకమత్యం''.



ఎన్.సి.సి. క్యాడెట్‌లు

© KVPS NOT TO BE REPUBLISHED

- **భారతీయ రెడ్ క్రాస్ సొసైటీ (Indian Red Cross Society):** ఇది 1100 జిల్లాల్లో తన కార్యాలను నిర్వహిస్తుంది. దీని యొక్క అధ్యక్షుడు భారతదేశ అధ్యక్షుడు, దీని యొక్క నినాదం – ''మానవత్వాన్ని ఏర్పరచు''.



రెడ్ క్రాస్ చిహ్నం

- **పౌర పోలీస్ దళాలు (Civil Defence):** పోలీస్ దళాలు రాష్ట్రం మరియు కేంద్రం స్థాయిలో ఉంటాయి. రాష్ట్ర పోలీస్ దళం యొక్క వ్యాప్తి రాష్ట్రానికి పరిమితమై యుటుంది. కేంద్ర ప్రభుత్వం తన్నదే అయిన పోలీస్ దళాలు స్థాపించింది.

జాతీయ రక్షణాదళం: జాతీయ రక్షణా దళం విఐపిలకు రక్షణా కల్పిస్తుంది. దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యం దేశాంతర్గత రక్షణా మరియు టర్రరిస్టు చర్యలను రూపుమాపడం. జాతీయ రక్షణా దళం యొక్క పనిని ఆంటి బాంబు స్క్వాడ్ సహాయం చేస్తుంది.

- **హోమ్ గార్డ్స్ (Home Guards):** అంతర్గత రక్షణాలో పోలీసు దళాలకు చేయాతనిచ్చి సహాయం చేయడమే హోం గార్డుల యొక్క పని. ప్రకృతి వికోపాల సమయంలోనూ, అత్యవసర పరిస్థితుల్లోనూ ఇది తన రక్షణాను, సహాయాన్ని విస్తరిస్తుంది.

@KTBS NOT TO BE REPUBLISHED

మీకిది తెలిసుండనీ

➢ **భారత సైన్యం లోని ర్యాంకులు:** జనరల్, లెఫ్టినెంట్ జనరల్, మేజర్ జనరల్, బ్రిగేడీర్, మరియు లెఫ్టినెంట్. ఇలానే నౌకాదళం, భారత వాయుసేనాదళాల్లో కూడా ర్యాంకులు ఉన్నాయి. మూడు రక్షణా దళాల ప్రదానాది సిబ్బంది ప్రధానాకారి అని అంటారు.

అభ్యాసాలు

I. కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.

1. రక్షణా దశాల సర్వోన్నత అధికారం _____ ఇవ్వబడినది.
2. భూసేన యొక్క ప్రధానాధికారిని _____ అంటారు.
3. భూసేన ప్రధాన కార్యాలయం _____ ఉంది.
4. ఎన్‌సిసి యొక్క ధ్యేయ (నినాదం) వాక్యం _____.

II. గుంపులలో చర్చించి జవాలు రాయండి.

1. రక్షణా దళాల యొక్క శాఖలను తెలపండి?
2. భారత భూ సేనాదళం యొక్క ముఖ్య విధులేమి?
3. సరిహద్దు రక్షణా దళం (BSF) యొక్క విధులేమి?
4. రెడ్ క్రాస్ సొసైటి యొక్క నినాదం ఏమి?
5. మీరు భారత రక్షణా దళంలో చేరాలని ఉందా? కారణాలు ఇవ్వండి?

III. చర్చించండి.

1. 6 రక్షణాదళాల బాధ్యతలను తెల్పండి.
2. మనం రక్షణా దళంలో ఎందుకు సేవ చేయాలి?

@KTBS NOT TO BE REPUBLISHED



కార్యాచరణాలు:

- మీ గ్రామాలోని సైనికుడిని కలిసి మీ పాఠశాలకు ఆహ్వానించండి.
- రక్షణాదళాల వివిధ కేంద్రాల చిహ్నాలను సేకరించండి.
- మీకు సమీపంలోగల కళాశాలిలోగల ఎన్.సి.సి. విభాగాన్ని సందర్శించండి.

అధ్యాయం–24	భారతదేశం మరియు పొరుగు దేశాలు

Y5C8A3

పాఠం పరిచయం:

విదేశాంగ విధానం ఏ దేశపురోగతిలోనైనా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఈ సందర్భంగా, భారతదేశం తన విదేశాంగ విధానంలో భాగంగా పొరుగు దేశాలతో ఎలాంటి సంబంధ బాంధవ్యాలు పెంపొందించుకుందో ఈ పాఠాన్ని బట్టి మనం అర్థం చేసుకోవచ్చు..

సామర్థ్యాలు:

1] భారతదేశం తన పొరుగు దేశాలతో కలిగియున్న దౌత్యసంబంధాలను తెలుసుకోవడం.

2] పొరుగు దేశాలతో భారత్‌కు ఉన్న శాంతియుత సంబంధాలను తెలుసుకోవడం.

3] భారతదేశం తన పొరుగు దేశాలతో కలిగి ఉన్న ఆర్థిక, విద్యా మరియు సాంస్కృతిక సంబంధాల సహకారం తెలుసుకోవడం.

4] పొరుగు దేశాలతో సరిహద్దు సమస్యలు, యుద్ధాలు, తీవ్రవాద కార్యకలాపాలు, జాతిపరమైన సమస్యలు, జలవివాదం మొదలైన సమస్యల అవగాహన చేసుకోవడం.


5] పొరుగు దేశాల పట్ల ప్రేమ స్ఫూర్తిని పెంపొందించుకోవడం.

@KTBS NOT TO BE REPUBLISHED

దక్షిణాసియా ఆర్థిక వ్యవహారాలు ప్రాథమికంగా భారతదేశం కేంద్రంగా ఉంటుంది. భారతదేశం దాని భారీ పరిమాణం, భౌగోళిక అమరిక, ఆర్థిక మరియు సైనిక శక్తి కారణంగా ఇది దక్షిణాసియా వ్యవహారాలలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

భారతదేశానికి ఉత్తరాన చైనా, నేపాల్, మరియు భూటాన్ దేశాలు ఉన్నాయి. తూర్పున బంగ్లాదేశ్ మరియు మయన్మార్, వాయవ్యంలో పాకిస్తాన్ మరియు దక్షిణాన శ్రీలంక ఉన్నాయి. ఇవి మన దేశంలోని ఇరుగు పొరుగు దేశాలు. భూపటంలో వాటిని పరిశీలించండి.

శాంతి, స్నేహం, సామరస్యం మరియు సహకారం యొక్క అపారమైన వారసత్వం భారతదేశానికి ఉంది. భారతదేశానికి తన పొరుగు దేశాలలో విభేదాలు ఉన్నప్పటికీ, మన దేశం చర్చల ద్వారా శాంతియుత పరిష్కారాలని కనుగొనాలని కోరుకుంటుంది. అందులన భారతదేశం తన పొరుగు దేశాలు 'భారం'గా మారాలని కోరుకోవడం లేదు. పొరుగు దేశాలతో భారతదేశం యొక్క సంబంధాన్ని మనం ఇప్పుడు అర్థం చేసుకుందాం.



భారతదేశం మరియు పొరుగు దేశాలు

భారతదేశం మరియు పాకిస్తాన్:

భారతదేశానికి ఒక భూభాగమైన పాకిస్తాన్ సా.శ. 1947లో భారతదేశం స్వాతంత్ర్యం పొందిన సమయంలో ప్రత్యేక దేశంగా ఆవిర్భవించింది. ఈ రెండు దేశాలు సంఘర్షణలకు మూలకారణంగా ఆవిర్భవించాయి. కాబట్టి, ఈ రెండింటి మధ్య విభేదాలు తలెత్తాయి. కాబట్టి ఈ రెండు దేశాల మధ్య సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయి. అవి ప్రధానంగా

- కాశ్మీర్ వివాదం
- సైనిక దాడి
- ఉగ్రవాదం
- జల వివాదం
- మైనారిటీల రక్షణా
- వాణిజ్యం మరియు వ్యాపారం మొదలగునవి

కాశ్మీర్ సమస్య స్వాతంత్ర్యానంతర కాలం నుండి భారతదేశం – పాక్ సంబంధాలను దెబ్బతీస్తోంది. భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఇప్పటికి నాలుగు యుద్ధాలు జరిగాయి (1947, 1965, 1971 మరియు 1999)లో, పాకిస్తాన్ సాయుధచర్య ద్వారా కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించి, కాశ్మీర్‌లోని కొన్ని భాగాలను ఆక్రమించింది. ఆ భాగాన్ని 'పాక్ ఆక్రమిత కశ్మీర్' (Pak Occupied Kashmir-Pok) అని పిలుస్తారు. కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని భారత్ మొదటి నుంచి తెలియజేస్తూనే ఉంది. ఈ విషయంలో అమెరికా ద్విముఖ విధానాన్ని అనురించింది, వివిధ కారణాల వల్ల పాకిస్తాన్‌కు ఆయుధాలను సరఫరా చేస్తోంది.

NOT TO BE REPUBLISHED @KTBS

సా.శ. 1962 భారత్–చైనా యుద్ధం తరువాత పాకిస్తాన్ చైనాతో సన్నిహిత సైనిక సంబంధాలను కొనసాగించింది. జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలోని సుమారు 2,700 చదరపు మైళ్ళ భారత భూభాగాన్ని పాకిస్థాన్ చైనాకు ఇచ్చింది.

